ప్రజాశక్తి

శుక్రవారం 15 ఆగస్టు 2025 పేజీలు 8



కర్నూలు



నంద్యాల

స్వాతంత్ర్యోద్యమ ఖిల్లా కందనవోలు

- పోరాటంలో జిల్లా వాసుల కీలక పాత్ర

- 1801లోనే తిరుగుబాటు - నేడు 79వ స్వాతంత్ర్య దినోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

రాయలసీమ ముఖ ద్వారంగా పేరొందిన కందనవోలు.. తొలి స్వాతంత్ర్యోద్యమ ఖిల్లాగా చరిత్రకెక్కింది. స్వాతంత్ర్యోద్యమానికి నాందిగా భావిస్తున్న సిపాయిల తిరుగుబాటుకు ముందే కర్నూలు జిల్లాలో తెల్లదొరలపై ఉద్యమానికి బీజం పడింది. 1801లోనే తిరుగుబాటు ప్రారంభమైంది. తెల్లదొరల దాస్య శృంఖలాల నుంచి మాతృభూమిని విడిపించేందుకు సమర యోధులు అవిశ్రాంత పోరాటం చేశారు. జైలు శిక్షలకు వెరవక ఉద్యమమే ఊపిరిగా సాగారు. వందేమాతరం అంటూ ఉప్పెనై కదిలి బ్రిటీష్ పాలకులను గజగజ వణికించారు. తుపాకీ తూటాలను సైతం లెక్క చేయక స్వాతంత్ర్యమే లక్ష్యంగా కదం తొక్కారు. ఈ పోరాటంలో కందనవోలు ప్రజలు చురుకైన పాత్ర పోషించారు. వారిలో కొద్దిమంది గాథలు ఇప్పటికీ ప్రజల నోళ్లలో నానుతున్నాయి. వారి స్వాతంత్ర్య స్ఫూర్తి నలు దిశలా వ్యాపించింది..



ఉయ్యాలవాడ నరసింహారెడ్డి




గులాంరసూల్ ఖాన్

మహాత్ముడు నడయాడిన నేల : స్వాతంత్ర్యోద్యమ కాలంలో జాతిపిత గాంధీ ప్రసంగం ఆదోని ప్రజల్లో స్ఫూర్తిని నింపింది. 1926లో అప్పటి బ్రిటీష్ ప్రభుత్వం ఉప్పుపై పన్ను విధించింది. ఇందుకు నిరసనగా గాంధీజీ పాదయాత్ర చేపట్టి దేశ ప్రజలందరినీ ఒక్క తాటిపైకి తెచ్చేందుకు యత్నించారు. ఇందులో భాగంగానే ఆయన 1930 సెప్టెంబర్ 30న కర్ణాటకలోని సండూరులో జరిగిన బహిరంగ సభలో పాల్గొని అనంతరం రైలులో ఆదోనికి చేరుకున్నారు. స్థానిక మున్సిపల్ మైదానంలో జరిగిన బహిరంగ సభలో జాతిపిత ఉద్వేగంగా హిందీలో ప్రసంగించారు. ఆదోని పట్టణానికి చెందిన చున్నీలాల్ జయచంద్ సోనో ఆయన (మిగతా 3లో..)

ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తాం

- ఎమ్మిగనూరు నుంచి కమ్మాలదిన్నె వరకు 12 కిలోమీటర్ల రోడ్డు వేయాలి - సిపిఎం జిల్లా కార్యదర్శి గౌస్‌దేశాయ్



ఎమ్మెల్యే బీవీ వాహనంపై మాట్లాడుతున్న డి.గౌస్‌దేశాయ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఎమ్మిగనూరు నుంచి కమ్మాలదిన్నె వరకు 12 కిలోమీటర్ల రోడ్డును వేయాలని, లేకపోతే ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయ్ హెచ్చరించారు. గురువారం ఎమ్మిగనూరు మార్కెట్ యార్డు కమిటీ దగ్గర సిపిఎం ఎమ్మిగనూరు, పెద్దకడబూరు ప్రాంతీయ కమిటీల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. నాలుగు ప్రాంతాల్లో గంటసేపు ట్రాఫిక్ నిలిచిపోయింది. సిపిఎం ప్రాంతీయ కమిటీ కార్యదర్శి (మిగతా 3లో..)

చెరువులను నింపేలా చర్యలు

- సిఎంతో కలెక్టర్ రంజిత్ బాషా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఈ ఏడాది జిల్లాలో ఉన్న అన్ని చెరువులను నీటి తో నింపేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు కు తెలిపారు. గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి సాగునీటి సంఘాల తో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కర్నూలు నుండి (మిగతా 3లో..)



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్, అధికారులు

పంద్రాగస్టు జెండా పండుగకు సర్వం సిద్ధం

- ఏర్పాట్లను పూర్తి చేసిన జిల్లా అధికారులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల జిల్లా కేంద్రంలోని పిఎస్‌సి, కెవిఎస్‌సి ప్రభుత్వ డిగ్రీ కాలేజ్ మైదానంలో 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ వేడుకలకు రోడ్లు, భవనాలు, మౌలిక సదుపాయాలు, పెట్టుబడుల శాఖ మంత్రి బిసి.జనార్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండా ఆవిష్కరిస్తారన్నారు. జిల్లాలోని ప్రజాప్రతినిధులు, అధికారులు, విద్యార్థులు, పాత్రికేయులు, ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.



నంద్యాలలో ఏర్పాట్లు పూర్తి చేసిన అధికారులు

పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యం గెలిచింది :మంత్రి బీసీ



ప్రజాశక్తి - బనగానపల్లె

ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్ర బీసీ జనార్థన్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో గెలుపు కూటమి ప్రభుత్వానిది మాత్రమే కాదని, ప్రజాస్వామ్య వాదులందరిదని తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని గెలిపించిన పులివెందుల, ఒంటిమిట్ట మండలాల ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పులివెందులలలో నియంతృత్వ ఏకగ్రీవాలకు చరమగీతం పాడిన రోజే తెలుగుదేశం పార్టీ మానసికంగా గెలిచేసిందన్నారు. జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి వయస్సు, పాప పుణ్యాల గురించి మాట్లాడుతుంటే దెయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు ఉందన్నారు. ఇప్పటికైనా జగన్ మోహన్ రెడ్డి కళ్లు తెరవాల్సిన అవసరం ఉందన్నారు.

బ్యాంకు మేనేజర్‌పై దాడి కేసులో ఐదుగురి అరెస్టు

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరు మండలం మొలగవల్లి గ్రామానికి చెందిన ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ హరి ప్రసాద్‌పై దాడి కేసులో ఐదుగురిని అరెస్టు చేసినట్లు సిఐ రవి శంకర్ రెడ్డి గురువారం తెలిపారు. మంగళవారం మొలగవల్లి ఎస్‌బిఐ బ్యాంకు మేనేజర్ హరిప్రసాద్‌ను మద్దికెరలో నివాసం నుంచి జీవన్ కుమార్ అనే వ్యక్తి, దస్తగిరితో పాటు కొందరు కిడ్నాప్ చేశారని, కర్రలతో కొట్టి గాయపరచిన కేసులో బాధితుడు హరి ప్రసాద్ ఫిర్యాదు మేరకు విచారణ జరిపినట్లు తెలిపారు. మొలగవల్లి దస్తగిరితో పాటు గుంతకల్‌కు చెందిన జీవన్ కుమార్, రామాంజిని, బసవరాజు, కిరణ్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

ఉరి వేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి - రుద్రవరం

మండలంలోని చందలూరు గ్రామంలో ప్రసన్న(28) ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన గురువారం చోటు చేసుకుంది. ఏఎస్ఐ బాలన్న తెలిపిన వివరాల మేరకు.. ప్రసన్న భర్త ఆంజనేయులు ఆళ్లగడ్డలో జూనియర్ ఎన్టీఆర్ సినిమాకు వెళుతున్నాను చెప్పాడు. ఇంటి దగ్గర ఏ పని చేయకుండా మళ్లీ సినిమాకి వెళ్తున్నావా అని భార్య భర్తల మధ్య గొడవ చోటుచేసుకుంది. దీంతో ఆమె మనస్థాపం చెంది ఇంటిలో ఉన్న ఇనుప దూలానికి చున్నితో గొంతుకు ఉరి వేసుకుంది. గమనించిన భర్త ఆమెను కిందికి దించే లోపల మృతి చెందింది. మృతురాలకు ఇద్దరు సంతానం ఉన్నారు. మృతురాలు తల్లి సుబ్బమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఏఎస్ఐ తెలిపారు.


ఎంపీ సంతకం ఫోర్జరీ చేసిన వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

నంద్యాల ఎంపీ సంతకం ఫోర్జరీ చేసి తిరుమల దేవస్థానానికి ప్రత్యేక దర్శనం నిమిత్తం లెటర్ ప్యాడ్ తయారు చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు నంద్యాల సబ్ డివిజన్ ఏ ఎస్ పి ఎం. జావళి తెలిపారు. గురువారం నంద్యాల పట్టణంలో ఆమె విలేకరుల తో మాట్లాడుతూ నంద్యాల 1 టౌన్ పోలీస్ స్టేషన్ నందు 14వ తేదిన నంద్యాల టౌన్ తెలుగుపేటకు చెందిన బైరెడ్డి దినేష్ కుమార్ రెడ్డి చ్చిన పిర్యాధు మేరకు ఇరగబోయిన వెంకటేశ్వర్లుపై కేసు నమోదు చేశామన్నారు. నంద్యాల ఎంపీ బైరెడ్డి శబరి సంతకమును వెలుగోడు మండలము గుంతకందాల గ్రామానికి చెందిన ఇరగబోయిన వెంకటేశ్వర్లు ఫోర్జరీ చేసి ఎంపీ పేరున తిరుమల దేవస్థాన ప్రత్యేక దర్శనము లెటర్ పాడ్ తయారు చేసి నెల్లూరు జిల్లా కొవ్వూరు ప్రాంతానికి చెందిన జగదీష్ నుండి రూ. 1500 వసూలు చేసి దర్శనానికి పంపించాడన్నారు. అక్కడి దేవస్థాన అధికారి పి.ఆర్.ఓ శంకర్ ద్వారా అందిన సమాచారం మేరకు బైరెడ్డి దినేష్ కుమార్ పిర్యాధు ఇవ్వగా నంద్యాల 1 టౌన్ పోలీసు స్టేషన్ నందు పలు సెక్షన్‌ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కక్ష సాధింపుతోనే బిల్లుల చెల్లింపులో జాప్యం : బీసీ

ప్రజాశక్తి - బనగానపల్లె



లబ్ధిదారులకు ఎఫ్‌టిఒలను పంపిణీ చేస్తున్న మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి

2014-19లో అభివృద్ధి పనులు చేపట్టిన లబ్ధిదారులకు వైసీపీ ప్రభుత్వం కక్ష సాధింపుతోనే బిల్లులు చెల్లింపులో జాప్యం చేసిందని రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక వసతుల శాఖ మంత్రి బీసీ జనార్థన్ రెడ్డి విమర్శించారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలోబనగానపల్లె నియెజకవర్గంలో 376 మంది లబ్ధిదారులకు రూ. 73 లక్షల బిల్లులను మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి ఎఫ్‌టిఒలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 2014-19 మధ్య తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో రాష్ట్రంలో అభివృద్ధి పనులు చేపట్టిన లబ్ధిదారులకు వైసిపి ప్రభుత్వం బిల్లులు ఇవ్వకుండా కక్ష సాధింపు చర్యలకు పాల్పడిందని విమర్శించారు. అయినప్పటికీ న్యాయ పోరాటం చేసి, తమకు హక్కుగా రావాల్సిన నిధులను సాధించుకున్న లబ్ధిదారులకు మంత్రి అభినందనలు తెలిపారు. హైకోర్టు ఆదేశాల మేరకు బనగానపల్లె నియోజకవర్గంలోని 5 మండలాల్లోని దాదాపుగా 376 మంది లబ్ధిదారులకు రూ. 73,28,299 నిధులును ప్రభుత్వం మంజూరు చేసిందని తెలిపారు.

మంత్రి బీసీని కలిసిన స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ

పట్టణంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రోడ్లు, భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డిని నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పి.శ్రీనివాసులురెడ్డి గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల నంద్యాల స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరెడ్డి మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, ప్రజలకు రక్షణ కల్పించడం వంటి అంశాలపై మంత్రి బీసీ ఆరా తీశారు.

'వ్యాన' కలెక్షన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ స్టోర్ డైరెక్టర్, మేనేజర్




మలబార్ గోల్డ్ డైమండ్లో షోరూంలో వ్యానను ఆవిష్కరిస్తున్న అతిథులు

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

మలబార్ గోల్డ్ డైమండ్స్‌లో వ్యాన కలెక్షన్ నూతన ప్రొడక్ట్‌ను ప్రారంభిస్తున్నామని, ప్రజలు సద్వినియోగించుకోవాలని స్టోర్ డైరెక్టర్ మాయిజ్, మేనేజర్ సుధాకర్‌లు తెలిపారు. గురువారం నంద్యాల పట్టణం లోని శ్రీనివాస సెంటర్ లో ఉన్న మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్‌లో అద్భుత రత్నాభరణాల సేకరణ 'వ్యాన'ను ప్రముఖ మానసిక వైద్యురాలు డాక్టర్ ఆరిఫా బాను, వినియోగదారులు నాగరిక, మానసలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపార సంస్థగా పేరుగాంచిన, ప్రపంచంలోని ప్రముఖ ఆభరణాల రిటైలర్లలో ఒకటైన మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ప్రతి మహిళ తన ప్రత్యేకతను చాటుకుంటూ, వేడుక చేసుకునే అద్భుతమైన సరికొత్త రత్నాభరణాల సేకరణ అయిన 'వ్యాన'ను సగర్వంగా ఆవిష్కరించిందన్నారు. ఏ రెండు రత్నాలు, ఏ ఇద్దరు మహిళలు ఒకేలా ఉండరనే నమ్మకం నుండి ప్రేరణ పొందిన వ్యాన, మహిళల వ్యక్తిత్వం, వారి అంతర్గత బలం, స్వీయవ్యక్తీకరణకు ఒక ప్రశంసగా నిలుస్తుందన్నారు. జెమ్ స్టోన్ జ్యువెలరీ ఫెస్టివల్లో సొగసైన 'వ్యాన' కలెక్షన్లతో పాటు, అద్భుతమైన రత్నాలు, అన్కట్ వజ్రాలతో కూడిన సాంప్రదాయ ఆభరణాల సేకరణను మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ ప్రదర్శిస్తుందన్నారు. ఈ ఫెస్టివల్లో భాగంగా వినియోగదారులు అన్ని రకాల రత్నాలు, అన్కట్ వజ్రాల ఆభరణాల తరుగు ఛార్జీలపై 25 శాతం వరకు తగ్గింపును పొందవచ్చన్నారు. ఈ ప్రత్యేక ఆఫర్ సెప్టెంబర్ 7 వరకు మాత్రమే అందుబాటులో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో మేనేజర్ గోపి, రాముడు, సిబ్బంది మనసూర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ట వేడుకలో మాజీ ఎమ్మెల్యే కాటసాని

ప్రజాశక్తి - కోవెలకుంట్ల



ఆంజనేయస్వామి విగ్రహాన్ని ప్రతిష్ట చేస్తున్న కాటసాని

మండలంలోని సౌదరదిన్నె గ్రామంలో జీర్ణోద్ధరణ చేసిన జనార్ధన స్వామి, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట వేడుక కార్యక్రమంలో గురువారం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో ఈవో చంద్రుడు ఘన స్వాగతం పలికారు. ఆలయ నిర్మాణానికి రూ. 45 లక్షలు విరాళం ఇచ్చిన ధర్మకర్త, రిటైర్డ్ లేబర్ ఆఫీసర్ వై వెంకట్ రెడ్డిని మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అభినందించారు. కార్యక్రమంలో సర్పంచి మధుసూదన్ రెడ్డి, విష్ణు కాంత్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, రవి కుమార్ రెడ్డి, నాగిరెడ్డి, శివారెడ్డి, కోట్ల నాగేశ్వర్ రెడ్డి, గడ్డం వెంకటసుబ్బారెడ్డి, గుద్దేటి హరీష్ రెడ్డి, పేరిశెట్టి హరికృష్ణ, బిజినవేముల మాజీ ఎంపిటిసి భీమిరెడ్డి, ప్రతాప్ రెడ్డి, చిన్న మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

సొసైటీ చైర్మన్‌కు ఘన సన్మానం

ప్రజాశక్తి - చాగలమర్రి



చైర్మన్‌ను సన్మానిస్తున్న నాయకులు

చాగలమర్రి మండల సొసైటీ చైర్మన్‌గా ఎన్నికైన తోడేళ్లపల్లె గ్రామానికి చెందిన హుస్సేన్ రెడ్డిని మండల కన్వీనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. అలాగే డైరెక్టర్లు గొడిగనూరు గ్రామానికి చెందిన రామసుబ్బయ్య, నేలంపాడు గ్రామానికి చెందిన శ్రీనివాసులు రెడ్డిని శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ హుస్సేన్ రెడ్డి మాట్లాడుతూ తనను చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు ఆళ్లగడ్డ శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ, టిడిపి యువ నాయకుడు భూమా జగత్ విఖ్యాతిరెడ్డి, భార్గవరామ్‌లకు కృతజ్ఞతలు తెలియజేశారు. సొసైటీ తరఫున రైతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు నరసింహ రెడ్డి, ప్రతాపరెడ్డి, బ్రహ్మానందరెడ్డి, బాబయ్య, రమణ, శేఖర్ రెడ్డి, నాగరాజు, నరసింహులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్నేషనల్ క్లాసిక్.. హోమియోపతి క్లీనిక్ ప్రారంభం

- ప్రాంభించిన మంత్రి టీజీ భరత్

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్



కర్నూలు నగరంలోని పాత ఈద్గా ఎదురుగా ఉన్న స్కంధా వ్యాపార్ సముదాయ భవనంలో ఇంటర్నేషనల్ క్లాసిక్ హోమియోపతి నూతన క్లినిక్‌ను రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని రకాల దీర్ఘ కాలిక వ్యాధులకు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ లేని వైద్యం హోమియోపతిలో ఉందన్నారు. ఈ అవకాశాన్ని కర్నూలు నగర ప్రజలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం సంస్థ అధినేత డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ తమ క్లినిక్‌లో అలర్జీ, ఆస్తమా, సోరియాసిస్, కీళ్ల నొప్పులు, వెన్నుముఖ సమస్యలు, ఫైల్స్, ఫిస్టులా, ఫిషరీస్, పిసిఒడి, గర్భాశయ సమస్యలు, డయాబెటిస్, దీర్ఘకాలిక మొండి వ్యాధులకు ఆధునిక హోమియోపతి వైద్యం ఆత్యాధునిక చికత్స చేయగలమని తెలిపారు. హోమియోపతి వైద్యురాలు డాక్టర్ మాధురి మాట్లాడుతూ ఎన్ఆర్ పేటలో ఆరు సంవత్సరాల సేవల అనంతరం ఇక్కడ కొత్త క్లినిక్‌ను ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు.

ఆవకోడా విత్తనంపై భారతమాత సూక్ష్మ చిత్రం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ



నేడు స్వాతంత్ర దినం సందర్భంగా ఆళ్లగడ్డకు చెందిన ప్రముఖ చిత్రకారుడు విజయ్ ఆవకోడా విత్తనంపై భారతమాత సూక్ష్మ చిత్రాన్ని రంగుల్లో చిత్రీకరించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.



వివాహ వేడుకల్లో ప్రముఖులు

ప్రజాశక్తి - కోవెలకుంట్ల

కోవెలకుంట్ల పట్టణంలోని స్కందా కమ్యూనిటీ హాలులో తప్పెట రామలక్ష్మమ్మ, ఓబులేసు దంపతుల కుమారుడు చిన్న ఓబులేసు, లక్ష్మి మహేశ్వరిల వివాహ వేడులకు మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి గురువారం హాజరయ్యారు. వధూ వరులను ఆమె ఆశీర్వదించారు. అనంతరం మండలం సౌదరదిన్నె గ్రామంలో జరిగిన విగ్రహ పున ప్రతిష్ట కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఈవో చంద్రుడు, కూటమి నాయకులు, పాల్గొన్నారు.

కొలిమిగుండ్ల : కొలిమిగుండ్ల మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం జరిగిన వివాహ వేడుకల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి పాల్గొన్నారు. ముందుగా చింతలాయపల్లె గ్రామంలో కారపాకుల క్రిష్ణవేణి, వెంకటకృష్ణయ్య యాదవ్‌ల కుమార్తె హరిత పెళ్లి ముహూర్త వేడుకల్లో పాల్గొన్నారు. టిడిపి మండల అధ్యక్షుడు మూలే రామేశ్వర్ రెడ్డి, చింతలాయపల్లి నాయకులు జయలక్ష్మి రెడ్డి, కొలిమిగుండ్ల సహకార సంఘం అధ్యక్షులు అంబటి వివేకానంద రెడ్డి, తెలుగు యువత మండల కార్యదర్శి నంద్యాల ప్రసాద్, కలవటాల కామిని కృష్ణ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. అలాగే కల్వటాల గ్రామం సి.యస్.ఐ చర్చిలో బోడి అచ్చమ్మ, పుల్లయ్యల పుత్రుడు సురేష్, సురేఖల వివాహ వేడుకలో ఆమె పాల్గొన్నారు. బెలుం గ్రామం సిఎస్ఐ చర్చిలో పిడతల లలితమ్మ, మత్తేసుల పుత్రుడు సురేంద్ర, దేవకీర్తిల వివాహ వేడుకకు హాజరై, వధూ వరులను ఆశీర్వదించారు.

స్వాతంత్ర్యోద్యమ ఖిల్లా కందనవోలు

మొదటి పేజీ తరువాయి.. ప్రసంగాన్ని తెలుగులో అనువదించారు. గాంధీజీ ఉద్వేగ పూరితంగా చేసిన ప్రసంగం స్థానికంగా ప్రజల్లో స్వాతంత్ర్య సమర స్ఫూర్తిని నింపింది. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీ పత్తికొండలోనూ పర్యటించారు. 1929 మే1న పత్తికొండకు వచ్చారు. అదే ఏడాది మే 21న గాంధీ తన సతీమణి కస్తూరితో కలిసి ఖద్దరు ఉద్యమ ప్రచారంలో భాగంగా చాగలమర్రికి విచ్చేశారు. కేరళ ఆస్పత్రిలోని ముందు గదిలో కాసేపు విశ్రాంతి తీసుకున్నారు. అక్కడి నుంచి ఊరేగింపుగా వచ్చి అమ్మవారిశాల వెనుకబాగాన కళ్యాణ మండపం కట్టిన ప్రదేశంలో ప్రసంగించారు. 1940లో గాంధీ ఆధ్వర్యంలో జరిగిన సత్యాగ్రహంలో చాగలమర్రి వాసులు పాల్గొన్నారు.

పోరాట గ్రామం..తెర్నేకల్ : జిల్లాలో 1801లోనే బ్రిటీష్ వారిపై తిరుగుబాటు బావుటా ఎగరవేశారు తెర్నేకల్ వాసులు. ఈ గ్రామం ప్రథమ స్వాతంత్ర్య పోరుగల్లుగా నిలిచింది. ఈ పోరాటాన్ని నేటికీ జానపదులు గానం చేస్తూ స్మరించుకుంటారు. 1801లో కరువు కాటకాలకు గురైన తెర్నేకల్ రైతుల తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొనేవారు. బ్రిటీష్ దొర థాకరే రైతులపై పన్ను విధించారు. గ్రామ నాయకుడు ముత్తుకూరు గౌడప్ప మరికొందరి రైతులను కూడగట్టుకుని పన్ను కట్టేది లేదని వారిని ఎదురించాడు. థాకరే భారీ సైన్యం మందుగుండు సామగ్రితో తెర్నేకల్‌పై దాడి చేశాడు. గౌడప్పకు తోడుగా అదే గ్రామానికి చెందిన అప్పటి నాయకురాలు రెడ్డెక్కమ్మ కూడా బ్రిటీష్ సైన్యంతో పోరాటం సాగించింది. గౌడప్పతో పాటు ఆ గ్రామ రైతులు బలయ్యారు. భర్తలను కోల్పోయిన కొంతమంది స్త్రీలు ఆత్మహత్య చేసుకున్నారు. బ్రిటీష్ సైన్యం మృతదేహాలను గ్రామంలో ఉన్న కుక్కల బావిలో కుప్పలుగా పోశారు.

రేనాటి సూర్యుడు...నరసింహారెడ్డి : తెల్లదొరల గుండెల్లో సింహ స్వప్నంగా నిలిచారు రేనాటి సూర్యుడు, విప్లవ వీరుడు ఉయ్యాలవాడ వీర నరసింహారెడ్డి. ఉయ్యాలవాడ గ్రామానికి చెందిన సీతమ్మ, పెద్ద మల్లారెడ్డి దంపతులకు ఆయన జన్మించారు. అప్పట్లో నొస్సం ప్రధాన కేంద్రంగా బ్రిటీష్ పాలన కొనసాగేది. నరసింహారెడ్డి తాత జయ రామిరెడ్డికి పన్నులు, భూమిశిస్తు వసూలు చేసే అధికారం అప్పగించారు. ఆయన మరణానంతరం వారసత్వంగా ఈ బాధ్యత నరసింహారెడ్డికి వచ్చింది. బ్రిటీష్ నిరంకుశత్వ పాలనకు ప్రతిఘటించి 1842వ సంవత్సరం లోనే వారిపై తిరుగు బాటు బావుటా ఎగురవేశాడు. తన పోరాటంలో కోవెలకుంట్ల తహసీల్దార్‌ను నరికి చంపడమే కాక బ్రిటీష్ వారి ఖజానాను అంతా కొల్లగొట్టారు. ఈయన విప్లవ మార్గానికి వణికిపోయిన బ్రిటీష్‌వారు ఆయనను పట్టించిన వారికి 10 వేల దినారాలు బహుమతి అందజేస్తామని ప్రకటించారు. 1847లో సంజామల మండలం జగన్నాథ గుట్టపై నరసింహారెడ్డిని ప్రాణాలతో పట్టుకుని బందిపోటు దొంగగా ముద్రవేశారు. 1847 ఫిబ్రవరి 22వ తేదీన కోవెలకుంట్ల సమీపంలో గల జుర్రేరు ఒడ్డున ఉరి తీశారు.

ఉద్యోగం వదిలి 'నివర్తి' పోరు : పత్తికొండకు చెందిన నివర్తి వెంకటసుబ్బయ్య నంద్యాలకు వలస వచ్చారు. తాలూకా ఆఫీసులోని ఉద్యోగానికి రాజీనామా చేసి స్వాతంత్ర్యోద్యమ బాట పట్టారు. వ్యక్తి సత్యాగ్రహంలో పాల్గొన్న నివర్తిని, 140 మంది సహచరులను అక్టోబర్ 14, 1940లో ప్రభుత్వం అరెస్ట్ చేసి 8 నెలలు జైలు శిక్ష వేసింది. జైలు నుంచి బయటకు రాగానే మళ్లీ ఉద్యమంలోకి వెళ్లారు. విద్యార్థులతో కాంగ్రెస్ సభ్యులతో రహస్య దళాలను ఏర్పాటు చేశారు. 1942లో విప్లవోద్యమాన్ని నడిపించడానికి విధి విధానాలను నిర్దేశిస్తూ ఆయన రూపొందించిన సర్క్యులర్‌ను బ్రిటీష్ ప్రభుత్వం నిషేధించింది. ఆయనను అరెస్టు చేయడానికి ప్రయత్నించడంతో అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. తర్వాత గాంధీజీ సలహా మేరకు ఆయన లొంగిపోయారు. స్వాతంత్ర్యం వచ్చాక 1968 నుంచి 78 వరకు ఈయన శాసనమండలి అధ్యక్షునిగా పనిచేశారు.

ఆదర్శ వనిత పద్మావతమ్మ : స్వాతంత్ర్య ఉద్యమంలో ఆస్తిని విరాళంగా ఇవ్వడమే కాకుండా పోరాటాన్ని జరిపిన ఏకైక మహిళగా పద్మావతమ్మ ఆదర్శంగా నిలిచారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఇచ్చిన పిలుపు మేరకు బ్రిటీష్ ప్రభుత్వంలో పోలీస్‌గా పనిచేసిన శ్యాముల్ బెనెటిక్ట్ ఆజాద్ హింద్ ఫౌజ్‌లో చేరారు. నంద్యాలకు ప్రాంతానికిచెందిన దేశాయి కప్పురావు, కోడి నరసింహం, ఆత్మకూరు నాగభూషణం శెట్టి, ఎర్రబోలు సుబ్బారెడ్డి, యాతం మహానందిరెడ్డి, రాజా శ్రీనివాస్‌లు స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్నారు.

ఉద్యమ స్వప్నం..గులాం రసూల్ ఖాన్ : కర్నూలు చివరి నవాబు గులాం రసూల్ ఖాన్ బ్రిటీష్ దొరల పెత్తనంపై పెనుతుపానై ఎగిశాడు. తన అనుచరులందరినీ వెంట బెట్టుకొని వెళ్లి కర్నూలు సమీపంలోని జొహరాపురం కేంద్రంగా ఉద్యమం ప్రారంభించారు. 1839లో వహాబీ ఉద్యమ నేతలతో సంబంధాలు పెట్టుకుని ఉద్యమాన్ని మరింత ఉధృతం చేశారు. ఇప్పటికీ కర్నూలు కిడ్స్ వరల్డ్‌లో కనిపిస్తున్న ఫిరంగి గులాం రసూల్ ఖాన్ కాలం నాటిదే. హంద్రీ నదీ తీరంలో గులాం రసూల్ ఖాన్ మర ఫిరంగులను పేలుస్తూ వేలాది బ్రిటీష్ దొరలను హతమార్చారు. బ్రిటీష్ సైన్యం గులాం రసూల్ ఖాన్‌ను బంధించి తిరుచునాపల్లి జైలుకు తరలించింది. ఆయనపై విష ప్రయోగం చేసి నిర్దాక్షిణ్యంగా హతమార్చింది.

చెరువులను నింపేలా చర్యలు

మొదటి పేజీ తరువాయి.. పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...హెచ్ఎన్ఎస్ఎస్ కాలువ వెడల్పు పనులు వంద శాతం పూర్తయ్యాయని తెలిపారు. హెచ్ఎన్ఎస్ఎస్ 3,850 క్యూసెక్కుల నీరు వెళుతూ ఉందని తెలిపారు. గత సంవత్సరం ఉమ్మడి జిల్లా లో 68 చెరువు లను మార్చి 31 వరకు నీటి తో నింపడం చేశామన్నారు. ఈ ఏడాది కూడా అదే విధంగా 68చెరువులతో పాటు వాటితో అనుసంధానంగా ఉన్న చెరువులను నింపేందుకు కూడా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. భూగర్భ జలాలను పెంచే విధంగా చెక్ డ్యాములు, రాక్ ఫిల్‌డ్యాంలు మంజూరు చేస్తున్నామని కలెక్టర్ సీఎం కు వివరించారు. ముఖ్యమంత్రి కర్నూలు జిల్లాలో గ్రౌండ్ వాటర్ లెవెల్ గురించి ప్రస్తావిస్తూ గత సంవత్సరం భూగర్భ జల స్థాయి ఇదే నెల 8.57 మీటర్లు ఉండగా, ఈ నెల 7.80 మీటర్లు ఉందని, 0.77 మీ పెరిగిందని పేర్కొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి ఆళ్ళగడ్డ

E.P. No. 29/2020 in O.S. No. 333/2013

పి. భరత్‌కుమార్ రెడ్డి ...పిటిషన్/D.Hr.

Vs

1. ఆర్. రామచంద్రారెడ్డి Died by his L.Rs No. 2 to 6 ఆర్. భారతమ్మ and others ...రెస్పాండెంట్స్/J.drs

J.Dr No. 3 కి Order 21 Rule 66 Notices అందజేయకోరి

పై నెంబర్ గల EP లో రామిరెడ్డి గారి రవీంద్రనాథ్ రెడ్డి (R3) అనునతనికి పై అమలు అర్జీలో నోటీసులు అందనందున, పై కోర్టు వారు 26-08-2025 వ తేదీన ఉదయం గం.10-30 గంటలకు హాజరుకావలసి యున్నది. మీకు ఈ పేపర్ ప్రకటన ద్వారా తెలియజేయడం ఏమనగా పై తేదిలో కోర్టుకు హాజరై మీరు ప్రత్యక్షమున గాని, వకీలు ద్వారా మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలసియున్నది. అట్లు కానియెడల మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా తేది : 26-08-2025

పత్తి సుబ్బరామిరెడ్డి
D.Hr తరపున న్యాయవాది,
ఆళ్ళగడ్డ.

మహారాజశ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, కర్నూలు & నంద్యాల

I.A. No.653/2024 in O.S. No.4/2011

గండ శివ నాగిరెడ్డి .....పిటిషనరు/వాది

-versus-

(1). కాలూరి సిద్దయ్య మరియు 3 ఇతరులు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ఫైనల్ డిక్రీ పిటిషన్ I.A. No. 653/2024 in O.S. No.4/2011 లోని 1,2,3 వ రెస్పాండెంట్లులకు పిటిషన్ నోటీసులు

1) 1వ రెస్పాండెంట్ : కాలూరి సిద్ధయ్య, తండ్రి మల్లయ్య,
2) 2 వ రెస్పాండెంట్ : కాలూరి యాగంటయ్య,తండ్రి సిద్దయ్య,
3) 3 వ రెస్పాండెంట్ : కాలూరి సంగయ్య, తండ్రి సిద్దయ్య,
పై ముగ్గురి రెస్పాండెంట్ల నివాసము : ఇంటి నెం. 2-428-232-A4,బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల పట్టణము మరియు జిల్లా

పై ముగ్గురి రేస్పాన్డేంట్లులకు ఈ పత్రిక ముఖముగా తెలియచేయడమేమనగా, O.S.No.4/2011 దావా యందు 10.02.2020 వ తేదీన పైన తెలిపిన కోర్టు వారు జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీ తీర్పు ప్రకారము, మీరు ముగ్గురు, పైన తెలిపిన వాదికి సదరు 10.02.2020 వ తేదీ నుండి ఆరు నెలలలోపు డిక్రీ మొత్తమును చెల్లించవలసి ఉన్నది. అట్లు మీరు చెల్లించని కారణము చేత, వాది దాఖలు చేసిన ఫైనల్ డిక్రీ పిటిషన్ నందు కోర్టు వారి నుండి మీ ముగ్గురికి పిటిషన్ నోటీసులను కోర్టు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు అనేక మార్లు పంపిననూ, మీరు ముగ్గురూ అనేక మార్లు తీసుకొనక పోవడం వలన, గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసులు పత్రికా ముఖముగా ప్రకటించి, మీ ముగ్గురికి తెలియజేయడం ఏమనగా, పైన తెలిపిన పిటిషన్ లోని అంశాలపైన మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 16-09-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు వ్యక్తిగతముగా గానీ, లాయర్ల ద్వారా గానీ, పైన తెలిపిన గౌరవ కోర్టు వారి యందు హాజరు అయి తెలుపుకోవలెను. అట్లు రానంతట, పైన తెలిపిన ఫైనల్ డిక్రీ పిటిషన్‌ను మీ పరోక్షమందు, గౌరవ కోర్టు వారు తీర్మానించెదరు.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 16-09-2025

సమయం : ఉదయం 10.30 గంటలకు

ఇట్లు
ఎస్.వి.యన్. హరి ప్రసాద్ రెడ్డి,
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్ నంద్యాల,
సెల్ : 9848147132

ఎమ్మెల్యేల ఇళ్లను ముట్టడిస్తాం

మొదటి పేజీ తరువాయి.. గోవిందు అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గౌస్ దేశాయ్ మాట్లాడారు. ఎమ్మిగనూరు నుంచి కమ్మాలదిన్నె వరకు 12 కిలోమీటర్లు ఉందని, ఉమ్మడి రాష్ట్రంలో వేసిన రోడ్డేనని తెలిపారు. తర్వాత అధికారంలోకి వచ్చిన ప్రజా ప్రతినిధులు పట్టించుకోలేదని విమర్శించారు. గత 15 ఏళ్ల నుంచి ఈ ప్రాంతంలో ప్రజలు ప్రయాణం చేయడానికి అవస్థలు పడుతున్నా వారి గోడు వినే నాథుడే లేడని, అధికారులకు విన్నవించుకున్నప్పటికీ ప్రయోజనం లేక పోయిందని తెలిపారు. 12 కిలోమీటర్ల ప్రయాణం కనీసం గంట పడుతోందని, గర్భిణులు, వృద్ధులు ఈ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే భయపడే పరిస్థితి ఉందని చెప్పారు. వర్షాకాలం వస్తే మోటార్ బైక్‌లు పోవాలన్నా సాధ్యం కాని పరిస్థితి ఉందని, రైతులు ఎరువులు, పండించిన తీసుకెళ్లే పరిస్థితి లేదని విమర్శించారు. రెండు నియోజకవర్గాల మధ్య ఈ రోడ్డు ఉండడంతో 'నాకెందుకులే' అని ఇద్దరు ప్రజాప్రతినిధులు పట్టించుకోకుండా వదిలేయడం దుర్మార్గమని మండిపడ్డారు. ఎన్నికల్లో వాగ్దానాలు చేసి గెలిచిన తర్వాత ఎన్నికల్లో ఖర్చు పెట్టిన పెట్టుబడిని రాబట్టుకునే పనిలో మునిగి పోయారని విమర్శించారు. రోడ్ల కోసం నిధులు వచ్చాయని పత్రిక ప్రకటనలు చేయడం తప్ప ఆచరణలో ఖర్చు పెట్టింది శూన్యమని మండిపడ్డారు. ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి రోడ్డు వేయడానికి పూనుకోవాలని డిమాండ్ చేశారు. రాస్తారోకో సందర్భంగా అటువైపు వచ్చిన ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డిని సిపిఎం నాయకులు, కార్యకర్తలు అడ్డుకుని సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ... తక్షణమే రోడ్డు వేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు పిఎస్.రాధాకృష్ణ, పెద్దకడుబూరు ప్రాంతీయ కమిటీ కార్యదర్శి ఈ.తిక్కన్న మాట్లాడారు. ఎమ్మెల్యే ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. కెవిపిఎస్ పెద్దకడబూరు మండల కార్యదర్శి దేవదాసు, సిఐటియు నాయకులు బసవరాజు, వ్యకాస నాయకులు శ్రీనివాసులు, డివైఎఫ్ఐ నాయకులు రాజేంద్ర, ఎమ్మిగనూరు రైతు సంఘం నాయకులు లక్ష్మీనరసయ్య, అబ్దుల్లా, నరసింహులు, సిపిఎం నాయకులు రమేష్, తిమ్మప్ప, వలీ, కెవిపిఎస్ నాయకులు సుమాల ఆంథోని, గుంటప్ప పాల్గొన్నారు.



రాస్తారోకో నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు, కార్యకర్తలు

మహారాజశ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, కర్నూలు & నంద్యాల

I.A. No.656/2024 in O.S. No.5/2011

చిత్తలూారు మధుసుధన రావు .....పిటిషనరు/వాది

-versus-

(1). కాలూరి సిద్దయ్య మరియు 3 ఇతరులు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ఫైనల్ డిక్రీ పిటిషన్ I.A. No. 656/2024 in O.S. No.5/2011 లోని 1,2,3 వ రెస్పాండెంట్లులకు పిటిషన్ నోటీసులు

1) 1వ రెస్పాండెంట్ : కాలూరి సిద్ధయ్య, తండ్రి మల్లయ్య,
2) 2 వ రెస్పాండెంట్ : కాలూరి యాగంటయ్య,తండ్రి సిద్దయ్య,
3) 3 వ రెస్పాండెంట్ : కాలూరి సంగయ్య, తండ్రి సిద్దయ్య,
పై ముగ్గురి రెస్పాండెంట్ల నివాసము : ఇంటి నెం. 2-428-232-A4,బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల పట్టణము మరియు జిల్లా

పై ముగ్గురి రేస్పాన్డేంట్లులకు ఈ పత్రిక ముఖముగా తెలియచేయడమేమనగా, O.S.No.5/2011 దావా యందు 10.02.2020 వ తేదీన పైన తెలిపిన కోర్టు వారు జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీ తీర్పు ప్రకారము, మీరు ముగ్గురు, పైన తెలిపిన వాదికి సదరు 10.02.2020 వ తేదీ నుండి ఆరు నెలలలోపు డిక్రీ మొత్తమును చెల్లించవలసి ఉన్నది. అట్లు మీరు చెల్లించని కారణము చేత, వాది దాఖలు చేసిన ఫైనల్ డిక్రీ పిటిషన్ నందు కోర్టు వారి నుండి మీ ముగ్గురికి పిటిషన్ నోటీసులను కోర్టు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు అనేక మార్లు పంపిననూ, మీరు ముగ్గురూ అనేక మార్లు తీసుకొనక పోవడం వలన, గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసులు పత్రికా ముఖముగా ప్రకటించి, మీ ముగ్గురికి తెలియజేయడం ఏమనగా, పైన తెలిపిన పిటిషన్ లోని అంశాలపైన మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 16-09-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు వ్యక్తిగతముగా గానీ, లాయర్ల ద్వారా గానీ, పైన తెలిపిన గౌరవ కోర్టు వారి యందు హాజరు అయి తెలుపుకోవలెను. అట్లు రానంతట, పైన తెలిపిన ఫైనల్ డిక్రీ పిటిషన్‌ను మీ పరోక్షమందు, గౌరవ కోర్టు వారు తీర్మానించెదరు.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 16-09-2025

సమయం : ఉదయం 10.30 గంటలకు

ఇట్లు
ఎస్.వి.యన్. హరి ప్రసాద్ రెడ్డి,
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్ నంద్యాల,
సెల్ : 9848147132

మహారాజశ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, కర్నూలు & నంద్యాల

I.A. No.654/2024 in O.S. No.13/2011

సానికొమ్ము రామ్ మోహన్ రెడ్డి .....పిటిషనరు/వాది

-versus-

(1). కాలూరి సిద్దయ్య మరియు 3 ఇతరులు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ఫైనల్ డిక్రీ పిటిషన్ I.A. No. 654/2024 in O.S. No.13/2011 లోని 1,2,3 వ రెస్పాండెంట్లులకు పిటిషన్ నోటీసులు

1) 1వ రెస్పాండెంట్ : కాలూరి సిద్ధయ్య, తండ్రి మల్లయ్య,
2) 2 వ రెస్పాండెంట్ : కాలూరి యాగంటయ్య,తండ్రి సిద్దయ్య,
3) 3 వ రెస్పాండెంట్ : కాలూరి సంగయ్య, తండ్రి సిద్దయ్య,
పై ముగ్గురి రెస్పాండెంట్ల నివాసము : ఇంటి నెం. 2-428-232-A4,బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల పట్టణము మరియు జిల్లా

పై ముగ్గురి రేస్పాన్డేంట్లులకు ఈ పత్రిక ముఖముగా తెలియచేయడమేమనగా, O.S. No.13/2011 దావా యందు 10.02.2020 వ తేదీన పైన తెలిపిన కోర్టు వారు జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీ తీర్పు ప్రకారము, మీరు ముగ్గురు, పైన తెలిపిన వాదికి సదరు 10.02.2020 వ తేదీ నుండి ఆరు నెలలలోపు డిక్రీ మొత్తమును చెల్లించవలసి ఉన్నది. అట్లు మీరు చెల్లించని కారణము చేత, వాది దాఖలు చేసిన ఫైనల్ డిక్రీ పిటిషన్ నందు కోర్టు వారి నుండి మీ ముగ్గురికి పిటిషన్ నోటీసులను కోర్టు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు అనేక మార్లు పంపిననూ, మీరు ముగ్గురూ అనేక మార్లు తీసుకొనక పోవడం వలన, గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసులు పత్రికా ముఖముగా ప్రకటించి, మీ ముగ్గురికి తెలియజేయడం ఏమనగా, పైన తెలిపిన పిటిషన్ లోని అంశాలపైన మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 16-09-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు వ్యక్తిగతముగా గానీ, లాయర్ల ద్వారా గానీ, పైన తెలిపిన గౌరవ కోర్టు వారి యందు హాజరు అయి తెలుపుకోవలెను. అట్లు రానంతట, పైన తెలిపిన ఫైనల్ డిక్రీ పిటిషన్‌ను మీ పరోక్షమందు, గౌరవ కోర్టు వారు తీర్మానించెదరు.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 16-09-2025

సమయం : ఉదయం 10.30 గంటలకు

ఇట్లు
ఎస్.వి.యన్. హరి ప్రసాద్ రెడ్డి,
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్ నంద్యాల,
సెల్ : 9848147132

మహారాజశ్రీ నంద్యాల మూడవ అదనపు జిల్లా జడ్జి కోర్టు, కర్నూలు & నంద్యాల

I.A. No.655/2024 in O.S. No.17/2011

జి. గీతా వాణి .....పిటిషనరు/వాది

-versus-

(1). కాలూరి సిద్దయ్య మరియు 3 ఇతరులు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు

ఫైనల్ డిక్రీ పిటిషన్ I.A. No. 655/2024 in O.S. No.17/2011 లోని 1,2,3 వ రెస్పాండెంట్లులకు పిటిషన్ నోటీసులు

1) 1వ రెస్పాండెంట్ : కాలూరి సిద్ధయ్య, తండ్రి మల్లయ్య,
2) 2 వ రెస్పాండెంట్ : కాలూరి యాగంటయ్య,తండ్రి సిద్దయ్య,
3) 3 వ రెస్పాండెంట్ : కాలూరి సంగయ్య, తండ్రి సిద్దయ్య,
పై ముగ్గురి రెస్పాండెంట్ల నివాసము : ఇంటి నెం. 2-428-232-A4,బాలాజీ కాంప్లెక్స్, నంద్యాల పట్టణము మరియు జిల్లా

పై ముగ్గురి రేస్పాన్డేంట్లులకు ఈ పత్రిక ముఖముగా తెలియచేయడమేమనగా, O.S.No.17/2011 దావా యందు 10.02.2020 వ తేదీన పైన తెలిపిన కోర్టు వారు జారీ చేసిన ప్రిలిమినరీ డిక్రీ తీర్పు ప్రకారము, మీరు ముగ్గురు, పైన తెలిపిన వాదికి సదరు 10.02.2020 వ తేదీ నుండి ఆరు నెలలలోపు డిక్రీ మొత్తమును చెల్లించవలసి ఉన్నది. అట్లు మీరు చెల్లించని కారణము చేత, వాది దాఖలు చేసిన ఫైనల్ డిక్రీ పిటిషన్ నందు కోర్టు వారి నుండి మీ ముగ్గురికి పిటిషన్ నోటీసులను కోర్టు మరియు రిజిస్టర్ పోస్టు ద్వారా మీకు అనేక మార్లు పంపిననూ, మీరు ముగ్గురూ అనేక మార్లు తీసుకొనక పోవడం వలన, గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ నోటీసులు పత్రికా ముఖముగా ప్రకటించి, మీ ముగ్గురికి తెలియజేయడం ఏమనగా, పైన తెలిపిన పిటిషన్ లోని అంశాలపైన మీకు ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల 16-09-2025వ తేదీన ఉదయం 10.30 గంటలకు మీరు వ్యక్తిగతముగా గానీ, లాయర్ల ద్వారా గానీ, పైన తెలిపిన గౌరవ కోర్టు వారి యందు హాజరు అయి తెలుపుకోవలెను. అట్లు రానంతట, పైన తెలిపిన ఫైనల్ డిక్రీ పిటిషన్‌ను మీ పరోక్షమందు, గౌరవ కోర్టు వారు తీర్మానించెదరు.

(గౌరవ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

వాయిదా : 16-09-2025

సమయం : ఉదయం 10.30 గంటలకు

ఇట్లు
ఎస్.వి.యన్. హరి ప్రసాద్ రెడ్డి,
పిటిషనర్/వాది తరపున అడ్వకేట్ నంద్యాల,
సెల్ : 9848147132

నీట మునిగిన మొక్కజొన్న, సోయాబీన్

- ఉధృతంగా ప్రవహిస్తున్న భవనాసి, సుద్ధ వాలుగు
- ఎకరాకు రూ. 40వేల నష్టపరిహారమిచ్చి రైతులను ఆదుకోవాలి
- ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్


నీట మునిగిన పంటను పరిశీలిస్తున్న సంఘం జిల్లా కార్యదర్శి రాజశేఖర్

ప్రజాశక్తి - పాములపాడు

జిల్లా వ్యాప్తంగా మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు నీట మునిగిన పంటలకు ఎకరాకు రూ. 40వేల చొప్పున నష్టపరిహారం అందించి రైతులను ఆదుకోవాలని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ. రాజశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చెలిమిల్ల గ్రామ సమీపంలో నీట మునిగిన పంట పొలాలను ఆయన గురువారం పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలకు ఆత్మకూరు, పాములపాడు, వెలుగోడు, మిడుతూరు, రుద్రవరం, బండి ఆత్మకూరు మండలాల్లో పంటలు పూర్తిగా నీట మునిగి రైతులకు తీరని నష్టం వాటిల్లిందన్నారు. ఆరుగాలం కష్టించి పండించిన పంటలు నీటిపాలు అయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మిడుతూరు మండలంలోని జలకనూరు చెరువుకు గండి పడిందని, ఇప్పటి వరకు ఆ గండిని పూడ్చలేదన్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి గండిని పూడ్చి నీట మునిగిన వందలాది ఎకరాల పంట నష్టాలను అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని చెలిమిల్ల, లింగాల, ఇస్కాల గ్రామాల్లో భవనాసి వాగు, సుద్ధ వాగుల ఉధృతికి మొక్కజొన్న, సోయాబీన్ పంటలు దెబ్బతిన్నాయన్నారు. అలాగే కొత్తపల్లి మండలంలో బావాపురం నందికుంట మధ్య వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో పంట పొలాలన్నీ నీటమునిగాయన్నారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ అధికారులు స్పందించి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు డి సోమన్న మాట్లాడుతూ కౌలు రైతులు సాగు చేసిన మొక్కజొన్న, సోయాబీన్ పంటలు వర్షాలకు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు. తక్షణమే వ్యవసాయ, రెవెన్యూ అధికారులు పంట నష్ట వివరాలను నమోదు చేసుకొని రైతులకు ఎకరాకు రూ. 40వేలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి. వెంకటేశ్వరరావు, ఎస్. బాలయ్య, ఎం. రాజు, శివన్న, హరీష్, బాలకృష్ణ, నడిపెన్న, రైతులు పాల్గొన్నారు.

చెరువు కాదు.. పంట పొలాలే..!

- మండలంలో 40.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదు - ఇళ్లల్లోకి చేరిన వర్షపు నీరు

ప్రజాశక్తి - కొత్తపల్లి


ఇంటిలోకి చేరిన వర్షపు నీరు

నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్నాయి. మండలంలో బుధవారం రాత్రి నుంచి గురువారం తెల్లవారుజాము వరకు భారీ వర్షం కురిసింది. మండలంలో 40.6మీ.మీల వర్షపాతం నమోదైందని రెవెన్యూ అధికారులు వెల్లడించారు. వాగులు వంకలు చెరువులకు ఉన్న అలుగు కాల్వలు పొంగి పొర్లుతున్నాయి. పంట పొలాలను వర్షపు నీరు ముంచెత్తుతోంది. ఇవి పొలలా.. చెరువులా అన్నట్లుగా మారాయి. రోజురోజుకు నీటి ప్రవాహ ఉధృతి పెరుగుతూనే ఉంది. చేతికొచ్చే దశలో ఉన్న పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు. గువ్వలకుంట్ల ఎస్సీకాలనీలోని రామదాసు అనే గ్రామస్తుడి ఇంట్లోకి మోకాలిలోతు నీరు చేరడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఎటువైపుచూసిన నీరే దర్శమిస్తుండడంతో పొలాలు కాస్తా చెరువులను తలపిస్తున్నాయి. **పొంగి పొర్లుతున్న వాగులు, వంకలు..** మండలంలోని శివపురం, ఎం. లింగాపురం గ్రామాల మధ్య ఉన్న ఎద్దులేరువాగు పొంగి పొర్లుతుంది. సుమారు 12 గ్రామాలకు మండల కేంద్రంతో రాకపోకలు తెగిపోయాయి. వరదరాజ స్వామి ప్రాజెక్టు కాల్వ, పాలెం చెరువు వద్ద రాయిసెల కాల్వ, గుండ్ల అలుగు కాల్వ, సుద్దవాగు, నందికుంట వద్ద కురుకుంద చెరువు కాల్వలు ప్రమాద కరంగా ప్రవహిస్తున్నాయి. ఎద్దులేరు వాగు వద్ద తహసీల్దార్ ఉమారాణి, ఎస్ఐ జయశేఖర్‌లు వాగును ప్రజలు దాటకుండా ఉండేందుకు సిబ్బందిని కాపాలగా ఉంచి పర్యవేక్షణ చేస్తున్నారు. అనంతరం తహసిల్దార్ ఉమారాణి శివపురం వాగు వద్దకు చేరుకుని ప్రజలకు జాగ్రత్తలను వివరించారు.

ఎరువులు అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు : ఎడిఎ

ప్రజాశక్తి - ఆత్మకూర్ : రైతులకు ఎరువులను అధిక ధరలకు విక్రయించినా, కృత్రిమ కొరత సృష్టించినా కఠిన చర్యలు తీసుకుంటామని సహాయ వ్యవసాయ సంచాలకులు హేమలత పేర్కొన్నారు. గురువారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ రైతులు యూరియాతోపాటు నానో యూరియా ఉపయోగించుకోవాలని తెలిపారు. ఆఫ్ లీటరు నానో యూరియా 45 కేజీల యూరియా బ్యాగ్‌తో సమానమని వివరించారు. నానో యూరియా వాడటంతో రవాణా, పెట్టుబడి ఖర్చు తగ్గుతుందన్నారు. పంట ఉత్పత్తిలో 10 శాతం పెరుగుతుందని తెలిపారు. పొలాల్లో ఉన్న నీటిని బయటకు పంపించేలా చూడాలని అన్నారు.

భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు : ఇఒ



ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్టు : శ్రీశైలానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రసాద్ స్కీం ద్వారా హటకేశ్వరం, శిఖరం వద్ద భక్తుల సౌకర్యాల కేంద్రాలను నిర్మించినట్లు ఆలయ ఇఒ శ్రీనివాస రావు గురువారం పేర్కొన్నారు. నేటి నుండి భక్తులకు వసతి కల్పించనున్నట్లు చెప్పారు. రోజువారి బాడుగ రూ. 60 నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కేంద్రాలు 24 గంటల పాటు భక్తులకు అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతిరోజు మూడు షిఫ్ట్‌లో సిబ్బంది కేంద్రాల్లో అందుబాటులో ఉంటారన్నారు.

ఉచిత అడ్మిషన్లకు గడువు పొడగింపు : ఎంఇఒ

ప్రజాశక్తి - పగిడ్యాల : ఎయిడెడ్ ప్రయివేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25 శాతం ఉచిత విద్యను అందించేందుకు ఉచిత అడ్మిషన్ల దరఖాస్తు గడువును ఈ నెల 20 వరకు పొడిగించినట్లు ఎంఇఒ పి. సుభాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2009 సెక్షన్12(1)(సి) ప్రకారం 2025-26 విద్యా సంవత్సరానికి ప్రయివేటు పాఠశాలల్లో 1వ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులకు 5ఏళ్ల వయస్సు నిండి ఉండాలన్నారు. సచివాలయ సమీపాన ఉన్న విద్యాశాఖ కార్యాలయం, మీసేవలో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ అవకాశాన్ని పేద విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

'స్కాలర్స్'లో కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్ : పట్టణంలోని స్కాలర్స్ ఇంగ్లీష్ మీడియం హైస్కూలులో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కృష్ణుడు, గోపికల వేషధారణతో సందడి చేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణుడు ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.



చెంచు గూడెంకు.. విద్యుత్ సౌకర్యం కల్పించాలి

- కొమురం భీం ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు వై. ఆశీర్వాదం

ప్రజాశక్తి - శ్రీశైలం ప్రాజెక్ట్

శ్రీశైలం మండలం సున్నిపెంటకు 10 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రకాశం జిల్లా దోర్నాల మండల పరిధిలోని చిన్నారుట్ల గూడెనికి విద్యుత్ సౌకర్యం కల్పించాలని కొమురం భీం ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం గౌరవాధ్యక్షులు వై. ఆశీర్వాదం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చెంచు గూడెనికి చెందిన గిరిజన చిన్నారి చిరుత దాడిలో గాయపడి ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందిన విషయాన్ని తెలుసుకున్న ఆయన గూడెంకు వెళ్లి చిన్నారి కుటుంబాని గురువారం పరామర్శించి మాట్లాడారు. చెంచుగూడెంలో కరెంటు కోసం అధికారులకు పలుమార్లు చెంచులు విన్నవించినా స్పందించక పోవడం బాధాకరమన్నారు. వన్య మృగాలకు అడవిలో ఆహారం లేకపోవడంతో చెంచుగూడెంలోని గొర్రెలు, మేకలు, మనుషులపై దాడి చేస్తున్నాయని అన్నారు. గూడెంలో కరెంటు లేకపోవడంతో చెంచు గిరిజనులు బిక్కుబిక్కుమని ప్రాణాలు అర చేతిలో పెట్టుకొని బతుకుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి వెంటనే గూండెంలో విద్యుత్ ఏర్పాటు చేయాలని కొమరం భీమ్ ఆదివాసీ చెంచు గిరిజన సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు కుడుముల వెంకటేశం, గంగయ్య, ఐటిడిఎ ప్రెసిడెంట్ గురవయ్యలు ప్రభుత్వాన్ని కోరారు.

చివరి ఆయకట్టు వరకు సాగునీరు

ప్రజాశక్తి - పాణ్యం : మండలంలోని ఎస్ఆర్‌బిసి ఆయకట్టు కింద, చెరువుల కింద ఉన్న చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందిస్తామని నీటి సంఘం అధ్యక్షుడు నారాయణ, ఉపాధ్యక్షుడు పిడతల దానంలు తెలిపారు. తహశీల్దార్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సిఎం వీడియో కాన్ఫరెన్స్‌కు మైనర్ ఇరిగేషన్ చంద్రుడు, ఎస్ఆర్‌బిసి డిఇ వీణాకుమారి, ఎఇలు, తహశీల్దార్ నరేంద్రనాథ్ రెడ్డి, ఎంపిడిఒ ప్రవీణ్ కుమారులు హాజరై మాట్లాడారు. వర్షాకాలంలో చెరువుల, కాల్వల గట్లు బలంగా ఉండేలా ఇరిగేషన్ అధికారులు చూసుకోవాలని ప్రతి పంటకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

మొక్కజొన్న పంటల పరిశీలన

ప్రజాశక్తి - నందికొట్కూరు టౌన్

నందికొట్కూరు మండలంలోని అల్లూరు, దామ గట్ల గ్రామాలలో కర్నూలు ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త సుజాత, వ్యవసాయ సహాయ సంచాలకులు ఎం గిరీష్ , మండల వ్యవసాయ అధికారి షేక్ షావలి గురువారం మొక్కజొన్న పంటలను పరిశీలించారు. వారు మాట్లాడుతూ... అధిక వర్షాలు కురవడంతో మొక్కజొన్న పంటలో అధిక నీటి నిల్వ నుంచి పంటను ఏ విధంగా కాపాడుకోవాలో శాస్త్రవేత్తలు రైతులకు వివరించడం జరిగింది. వారు మాట్లాడుతూ... జ్ఞానో యూరియాను 4 మిల్లీ లీటర్లు లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. కార్యక్రమంలో గ్రామ రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

రాయలసీమ జోన్ బాస్కెట్‌బాల్‌కు 'ఆర్‌జిఎం' ప్రాతినిధ్యం

ప్రజాశక్తి - పాణ్యం



రాయలసీమ జోన్ 4 బాస్కెట్ బాల్ పోటీలకు నంద్యాల జిల్లా తరపున ఆర్‌జిఎం ఇంజనీరింగ్ కళాశాల జట్టు ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ఆర్‌జిఎం కళాశాల డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నంద్యాల జిల్లా స్పోర్ట్స్ అథారిటీ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా రాయలసీమ జోన్ 22ఏళ్ల వయసు స్థాయిలో జరిగే బాస్కెట్బాల్ పోటీల్లో జిల్లా తరపున ఆర్జీఎం కళాశాల క్రీడాకారుల జట్టు ప్రాతినిధ్యం వహిస్తుందన్నారు. ఈ నెల 17, 19న తిరుపతి ఎస్వీ యూనివర్సిటీలో జరిగే పోటీల్లో రాయలసీమలోని ఎనిమిది జిల్లాల జట్లు పాల్గొం టాయన్నారు. గెలిచిన ప్రథమ, ద్వితీయ స్థానాల జట్లు నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా విజయవాడలో జరిగే సెంట్రల్ జోన్ పోటీలలో పాల్గొంటాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ఎండీ శివరాం, ప్రిన్సిపాల్ డాక్టర్ జయచంద్ర ప్రసాద్, ఫిజికల్ డైరెక్టర్ వెంకటేష్, నాయక్, మంజుల, గణేష్ పాల్గొన్నారు.

బ్రిడ్జిపై.. రక్షణ గోడలు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్ : బండి ఆత్మకూరు మండల కేంద్రంలోని కుందూనదిపై నిర్మించిన బ్రిడ్జికి రెండు వైపులా రక్షణ గోడలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం ధర్నా చేపట్టారు. ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు పూల వెంకట సుబ్బన్న మాదిగ మాట్లాడుతూ దశాబ్దాల నుండి కుందూనదిపై ఉన్న బ్రిడ్జికి రక్షణ గోడలు లేక అనేక మంది ప్రమాదవశాత్తు నదిలో పడి ప్రవాహంలో కొట్టుకుపోయి మరణిస్తున్నారని తెలిపారు. ఈ నెల 13న బుధవారం రమణారెడ్డి అనే వికలాంగుడు ప్రమాదవశాత్తు తన బండితో సహా కొట్టుకుపోయి మరణించారన్నారు. వెంటనే ప్రభుత్వ అధికారులు రక్షణ గోడలు నిర్మించాలని డిమాండ్ చేశారు. మండలంలో భోజనం, పరమటూరు కాకునూరు గ్రామాలకు రాకపోకలు సాగించే బ్రిడ్జిలు ప్రమాదకరంగా ఉన్నాయని, వాటిని గుర్తించి తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ధర్నాలో ఎమ్మార్పీఎస్ నాయకులు శివకుమార్, నాగన్న, దశరథులు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ఎమ్మెల్యే యూరియా పంపిణీ

ప్రజాశక్తి - బేతంచర్ల : మండలంలోని కొలుములపల్లి గ్రామం సచివాలయంలో ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాశ్ రెడ్డి రైతులకున గురువారం యూరియా పంపిణీ చేశారు. మండలంలోని రైతులకు ప్రస్తుతం రైతులు వాడుతున్న యూరియా కన్నా 20 టన్నుల యూరియాను జిల్లా కలెక్టర్‌తో చర్చించి మంజూరు చేయించినట్లు తెలిపారు. కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, సింగిల్ విండో అధ్యక్షులు ఉన్నం చంద్రశేఖర్ చౌదరి, సీనియర్ నాయకులు రాఘవరెడ్డి, సుధాకర్ చౌదరి, శ్రీనివాసరెడ్డి, నారిగాళ్ళ రమేష్, నాగరాజు, కన్నయ్య, స్వామినాథం, రామనాథం, వెంకటేశ్వర రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఆర్‌జిఎంలో ఘనంగా 2కే 25 సదస్సు

ప్రజాశక్తి - పాణ్యం : రాజీవ్ గాంధీ మెమోరియల్ ఇంజనీరింగ్ కాలేజీలో సివిల్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో 'అలుమ్ని 2కే 25 సదస్సు'ను గురువారం ఘనంగా నిర్వహించారు. సమన్వయకర్తగా టి. రాఘవేంద్ర బాధ్యతలు నిర్వర్తించగా, విభాగాధిపతి జి. శ్రీనివాసులు అధ్యక్షత వహించారు. కళాశాల డైరెక్టర్ డి.వి. అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పూర్వ విద్యార్థులను సత్కరించారు. పూర్వ విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని, ప్రస్తుత విద్యార్థులకు ప్రేరణనిచ్చేలా ప్రసంగాలు చేశారు. వేడుకల్లో అధ్యాపకులు, ప్రస్తుత విద్యార్థులు, పూర్వ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

ఎపిఎంపై దాడి హేయం

ప్రజాశక్తి - కొత్తపల్లి : అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మండలానికి చెందిన ఎపిఎం రజనిపై జరిగిన దాడి హేయమైన చర్యగా వెలుగు ఏరియా కో-ఆర్డినేటర్ పుల్లయ్య ఖండించారు. ఏపిఎంపై దాడిని ఖండిస్తూ మండలంలోని వెలుగు సిబ్బంది మండల సమాఖ్య కార్యాలయం ఆవరణంలో ఏరియా కో-ఆర్డినేటర్ పుల్లయ్య, జిల్లా వెలుగు ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. వారు మాట్లాడుతూ ఏపిఎంపై దాడులు చేయడం సిగ్గుచేటన్నారు. ఈ సంఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీసీలు వెంకటరమణ, శివుడు, రత్నకుమారి, నరసింహుడు, బాలరాజు, హరిసుధ, శేఖర్, అబ్దుల్, బాలిరెడ్డి, సాంబశివుడు, సాలమ్మ, సరోజ, సుబ్బలక్ష్మి, విఒఎలు పాల్గొన్నారు.

హైవే గుంతలో పడి
విద్యుత్ సిబ్బందికి గాయాలు

ప్రజాశక్తి - మంత్రాలయం

మంత్రాలయం నుంచి ఎమ్మిగనూరు వైపు వెళ్లే హైవేపై గుంతలో పడి విద్యుత్ శాఖ సిబ్బందికి గాయాలయ్యాయి. గురువారం వారి బంధువుల వివరాల మేరకు... బుధవారం స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయంలో సమావేశం అనంతరం మాధవరం గ్రామ లైన్‌మేన్ భీమయ్య, చిలకలడోణ రషీద్‌లు ఎమ్మిగనూరుకు ద్విచక్ర వాహనంపై బయల్దేరారు. అయ్యప్ప స్వామి ఆలయం వద్ద జాతీయ రహదారి 167పై పడిన గుంతను గమనించని వారు గుంతలో పడడంతో గాయాలయ్యాయి. సిబ్బందికి సమాచారం ఇవ్వగా హుటాహుటిన బయల్దేరిన కలుదేవకుంట గ్రామ లైన్‌మేన్ ప్రదీప్, బసాపురం లైన్‌మేన్ చాంద్ బాషాలు ద్విచక్ర వాహనంపై వస్తూ అదే గుంతలో పడడంతో ఇద్దరికీ కాలు విరిగింది. ప్రస్తుతం వారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. జాతీయ రహదారి నిర్వహణ లోపం వల్ల వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. హైవే అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని వాహన దారులు కోరుతున్నారు.



గాయాలైన సిబ్బంది

పొలాల్లో వర్షపు నీరు.. రైతు కంట కన్నీరు...

- ఎర్రగా మారి కుళ్లిపోతున్న పంట
- రూ.వేల పెట్టుబడులు నీటిపాలు

ప్రజాశక్తి - చిప్పగిరి

వారం, పది రోజులుగా ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. వర్షపు నీరు పంట పొలాల్లో నిలుస్తోంది. అంతంతమాత్రంగానే ఉన్న పొలాల్లో నీరు నిలవడంతో మొక్కలు కుళ్లిపోతున్నాయి. ఇలాగే కొనసాగితే నష్టపోవాల్సి వస్తుందని రైతులు వాపోతున్నారు.

ప్రతేడాది అతివృష్టి, అనావృష్టితో రైతులు నష్టపోతూనే ఉన్నారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే వర్షాలు బాగా కురిశాయి. ఈ నేపథ్యంలో ఖరీఫ్‌లో వేసుకునే పత్తి, కంది, వేరుశనగ తదితర పంటలను సాగు చేశారు. విత్తనం పడినప్పటి నుంచి వర్షాలు అంతంతమాత్రమే ఉన్నాయి. జూన్, జులై నెలలో వర్షపాతం తక్కువగా ఉండడంతో వేసిన పైర్లన్నీ అంతంతమాత్రమే మొలకెత్తాయి. చిప్పగిరి మండలంలో దాదాపు 7 వేల హెక్టార్లలో వివిధ రకాల పంటలను రైతులు సాగు చేశారు. జులై నెలాఖరులో కొద్ది వరకు వర్షం కురవడంతో పంటలన్నీ మంచిగా పెరుగుతున్నాయి. మండలంలో గత వారం రోజుల నుంచి ఎడతెరపిలేని వర్షాలు కురుస్తుండడంతో మొక్కజొన్న, పత్తి, కంది సాగు చేసిన పొలాల్లో వర్షపు నీరు నిలిచింది. పైరంతా ఎర్రగా మారి ఎర్ర తెగులు సోకి కుళ్లిపోతోంది. మండలంలో ఎక్కువగా నంచర్ల, రామదుర్గం, నేమకల్లు, నగరడోన, చిప్పగిరి, కుందనగుర్తి, బెల్డోనా గ్రామాల్లో ఎక్కువ శాతం కంది పంటను సాగు చేశారు. కంది పంట సాగు చేసిన రైతులందరూ రూ.వేలకు వేలు పెట్టుబడులు పెట్టామని, గత వారం నుంచి కురుస్తున్న అధిక వర్షాలతో కంది పైరంతా కిందిస్థాయి నుంచి పాచిపట్టి నల్లగా మారి కుళ్లిపోతోంది.

అధిక వర్షాలతో ఎర్రగా మారుతోంది

- మల్లారెడ్డి, రైతు, నేమకల్లు



నేను 8 ఎకరాల్లో పత్తి పంటను సాగు చేశాను. జూన్, జులై నెలలో అరకొర వర్షాలకు పైరు ఒకరకంగా వచ్చింది. ఆగస్టు రెండో వారం నుంచి కురుస్తున్న అధిక వర్షాలకు ఉన్న పత్తి పైరంతా ఎర్రగా మారి, పత్తి చెట్టుకు ఉన్న పూత, పింజ రాలిపోయాయి. నీరు నిల్వ ఉన్న దగ్గర పత్తి పైరంతా కుళ్లిపోవటానికి సిద్ధంగా ఉంది. 8 ఎకరాలకు దాదాపు ఇప్పటివరకు రూ.లక్ష వరకు పెట్టుబడి పెట్టాను. ఈ వాతావరణం, అధిక వర్షాలు చూస్తుంటే మాకు పెట్టిన పెట్టుబడి కూడా వస్తుందో లేదో అని భయపడుతున్నాం.


సాగు చేసిన పత్తి పైరులో నిలిచిన వర్షపు నీరు

నీరు నిల్వ ఉన్న దగ్గర ఎరువులు పిచికారి చేయాలి

- ఎఇఒ రమాదేవి



ఎడతెరపి లేని వర్షాలతో పంట పొలాల్లో తేమ పెరిగింది. పంటలు దెబ్బ తినకుండా ఎరువులు పిచికారి చేయాలి. ముందుగా పొలాల్లో నిలిచిన నీటిని ఏదో విధంగా బయటికి పంపించాలి. తేమ ఎక్కువ ఉన్న పొలాల్లో ఎకరాకు 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాషియం పిచికారి చేయాలి. అలాగే ఒక ఎకరాకు 13045 రకం ఎరువును పిచికారి చేయాలి. ఎర్ర తెగులు నివారణకు కాపర్ ఆక్సోఫోరయిడ్ ఒక లీటర్ నీటికి మూడు గ్రాములను కలిపి మొక్కలు తడిసేలా పిచికారి చేస్తే తెగులను నివారించవచ్చు. పత్తిలో రసం పీల్చే పురుగు నివారణకు మందులు పిచికారి చేసుకోవాలి. తేమ ఉన్నప్పుడు పైరులో సేద్యం చేయకూడదు.

కిక్కిరిసిన 'ఉరుకుంద'

ప్రజాశక్తి - కౌతాళం

శ్రీలక్ష్మి నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి పుణ్యక్షేత్రం భక్తులతో పులకించింది. గురువారం శ్రావణమాసోత్సవాల్లో భాగంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. జిల్లాలోని నలుమూల నుంచి గ్రామీణ ప్రజలు భారీ సంఖ్యలో తరలి రావడంతో స్వామి వారి దర్శనం కోసం బారులు తీరారు. తుంగభద్ర కాలువలో పుణ్యస్నానాలు ఆచరించి స్వామి వారికి ఇష్టమైన నైవేద్యాన్ని వండి పూజలు చేశారు. మరి కొంతమంది భక్తులు తలనీలాలు సమర్పించారు. డిప్యూటీ కమిషనర్ వాణి, పర్యవేక్షకులు మల్లికార్జున, వెంకటేష్ తమ సిబ్బందితో భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ కలుగకుండా చర్యలు చేపట్టారు. బళ్లారి, సిరుగుప్ప, రాయచూర్, ఆదోని, ఎమ్మిగనూరు డిపోలా నుంచి భక్తుల కోసం ప్రత్యేక బస్సులు నడిపించారు. సిఐ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

కిక్కిరిసిన భక్తులు


స్వామి సన్నిధిలో ఎమ్మెల్సీ బీటీ.నాయుడు


శ్రావణమాసోత్సవాల్లో భాగంగా శ్రీలక్ష్మి నరసింహ ఉరుకుంద ఈరన్న స్వామిని ఎమ్మెల్సీ బీటీ.నాయుడు దర్శించుకుని పూజలు చేశారు. కుటుంబ సమేతంగా పుణ్యక్షేత్రానికి రావడంతో డిప్యూటీ కమిషనర్ వాణి, అధికారులు, అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ మర్యాదలతో శాలువా, పూలమాలతో సన్మానించారు.

స్కూల్ కాంప్లెక్స్‌లకు కంప్యూటర్లు

- ఎంఇఒ శోభారాణి

ప్రజాశక్తి - కౌతాళం


మండలంలోని స్కూల్ కాంప్లెక్స్‌లకు కంప్యూటర్లు పంపిణీ చేసినట్లు ఎంఇఒ శోభారాణి తెలిపారు. గురువారం కర్నూలు నగరంలోని డిఇఒ కార్యాలయం నుంచి 7 స్కూల్ కాంప్లెక్స్‌లకు కంప్యూటర్లు వచ్చినట్లు తెలిపారు. మండలంలోని కౌతాళం, ఎరిగేరి, ఉరుకుంద, హాల్వి, బదినేహాల్, నదిచాగి, బాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేసినట్లు చెప్పారు.


కంప్యూటర్లు అందజేస్తున్న ఎంఇఒ

రావి ఆకుపై త్రివర్ణ పతాకం

ప్రజాశక్తి - ఆదోని

రావి ఆకుపై త్రివర్ణ పతాకం వేసి విద్యార్థి అబ్బురపరిచారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పట్టణంలోని కార్వన్ పేటలో నివాసముంటున్న చెన్నప్ప, పార్వతిల మూడో కుమారుడు నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల 8వ తరగతి చదువుతున్న విద్యార్థి జి.భరత్ కుమార్ రావి ఆకుపై భారత దేశ చిత్రపటం.. అందులో జాతీయ జెండా ఆకృతిని రూపొందించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫయాజుద్దీన్, ఉపాధ్యాయులు గురువారం విద్యార్థి భరత్ కుమార్‌ను, డ్రాయింగ్ ఉపాధ్యాయులు ఎన్.కీరాను అభినందించారు.





టిడిపితోనే రైతు సంక్షేమం : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

రైతు సంక్షేమం టిడిపితోనే సాధ్యమని, రైతులను ఎలా అభివృద్ధి చేయాలో ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలుసని ఎమ్మెల్యే డాక్టర్ బీవీ.జయ నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. గురువారం 'అన్నదాత సుఖీభవ పథకం' కింద రైతులకు ప్రభుత్వం పెట్టుబడి సహాయం విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మిగనూరులో ఎమ్మెల్యే బీవీ.జయనాగేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. మంత్రాలయం రోడ్డు, ముగతి సర్కిల్ నుంచి సోమప్ప సర్కిల్ వరకు ట్రాక్టర్లతో ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీని రైతులు భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ చిత్రపటాలకు వడ్ల గింజల (గోధుమల)తో అభిషేకం చేశారు. ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ... రైతుల శ్రేయస్సును దృష్టిలో పెట్టుకొని కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. రాయలసీమ ప్రయోజనాలను కాపాడుతోందని, కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత శ్రేయస్సు కోసం ఆర్‌డిఎస్ కుడి కాలువ ఏర్పాటుచేసి సస్యశ్యామలం చేస్తామన్నారు. బిజెపి నియోజకవర్గ కో కన్వీనర్ తొగట నరసింహులు, జనసేన ఇన్‌ఛార్జి రేఖాగౌడ్, ఎమ్మిగనూరు, నందవరం, గోనెగండ్ల మండలాల కన్వీనర్లు కెటి.వెంకటేష్, ఖాసీం వలీ, తిరుపతయ్య నాయుడు, మార్కెట్ యార్డు ఛైర్మన్ మల్లయ్య పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీవీ

పాఠశాలలో సమస్యల తిష్ట

- ఆట స్థలం, వ్యాయామ ఉపాధ్యాయుడు లేక ఆటలు కరువు
- వర్షం వస్తే మోకాళ్ల లోతు వర్షపు నీరు

ప్రజాశక్తి- దేవనకొండ

దేవనకొండ ఉన్నత పాఠశాలలో సమస్యలు తిష్ట వేశాయి. పాఠశాలకు ఆటస్థలం లేదు. వ్యాయామ ఉపాధ్యాయుడు లేకపోవడంతో విద్యార్థులకు ఆటలు కరువయ్యాయి. వర్షం కురిస్తే పాఠశాల ఆవరణలో వర్షపు నీరు నిలుస్తోంది.

ప్రభుత్వ పాఠశాలల్లో సమస్యలు తిష్ట వేయడంతో సమస్యల వలయంలో చిక్కుకున్నాయి. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతామని ప్రభుత్వాలు ఆర్భాటంగా ప్రకటిస్తున్నాయి. ఆచరణలో మాత్రం శూన్యంగా ఉంది. దేవనకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సమస్యలు తిష్ట వేయడంతో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. పాఠశాలలో 6 నుంచి 10వ తరగతి వరకు 902 మంది బాలబాలికలు విద్యనభ్యసిస్తున్నారు. పాఠశాల ఆవరణలో మోకాళ్లతో వర్షపు నీరు నిల్వడంతో తరగతి గదుల్లోకి వెళ్లడానికి విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. పాఠశాల ప్రారంభమై 3 నెలలు గడుస్తున్నప్పటికీ వ్యాయామ ఉపాధ్యాయుడు లేక విద్యార్థులకు ఆటలు కరువయ్యాయి. శారీరక, మానసిక ఉల్లాసానికి ఉపయోగపడే వ్యాయామం చేయించే ఉపాధ్యాయుడు లేరు. ఆటస్థలం కూడా లేదు. విద్యార్థులు ఆటల పోటీల్లో వెనుకంజలో ఉన్నారు. విద్యార్థులు కూర్చొనే బెంచీలు మరమ్మతులకు నోచుకోక మూలన పడ్డాయి. సంబంధిత అధికారులు స్పందించి విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.

డిఇఒ దృష్టికి తీసుకెళ్లాం

- నజీర్, ప్రధానోపాధ్యాయులు




జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నెలకొన్న సమస్యల గురించి డిఇఒ దృష్టికి తీసుకెళ్లాం. పాఠశాలలో ఆగుతున్న వర్షపు నీరు, వ్యాయామ ఉపాధ్యాయుని పోస్టు గురించి వివరించాం.


పాఠశాల ఆవరణలో నిలిచిన వర్షపు నీరు

వ్యాయామ ఉపాధ్యాయుడు లేరు


- శిరీష, పదో తరగతి విద్యార్థిని



మానసిక ఉల్లాసానికి, ఉత్సాహానికి, శారీరక దృఢత్వానికి దోహదపడే ఆటలు లేవు. పాఠశాల ప్రారంభమై మూడు నెలలు గడుస్తున్నప్పటికీ వ్యామాయ ఉపాధ్యాయుని పోస్టు భర్తీ కాలేదు. ఆటలు కరువయ్యాయి.

మోకాళ్ల లోతు వర్షపు నీరు

- రఘు, 9వ తరగతి విద్యార్థి



వర్షం వస్తే మోకాళ్ల లోతు వర్షపు నీరు ఆగుతున్నాయి. గత వారం రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో వర్షపు నీరు పాఠశాల ఆవరణలో ఆగి ఉండడంతో ఇబ్బందులు పడుతున్నాం.

ఘనంగా రాఘవేంద్రుని రథోత్సవం

ప్రజాశక్తి - మంత్రాలయం

తుంగభద్ర గ్రామంలో గురువారం శ్రీరాఘవేంద్ర స్వామి రథోత్సవం ఘనంగా నిర్వహించారు. శ్రీరాఘవేంద్రస్వామి 354వ సప్త రాత్రోత్సవాల్లో భాగంగా 7వ రోజు శ్రీమఠంలోని రాఘవేంద్రస్వామి మూల బృందావనానికి, తుంగభద్ర గ్రామంలోని మృత్తికా బృందావనానికి పీఠాధిపతులు శ్రీసుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో పూజారులు తులసి అర్చన, పంచామృతాభిషేకం వంటి విశేష పూజలు నిర్వహించారు. తుంగభద్ర గ్రామంలోని శ్రీమఠం చేరుకున్న పీఠాధిపతులు శ్రీసుభుదేంద్ర తీర్థులకు మఠం మేనేజర్ కుర్డి నాగేష్ ఆచార్ స్వాగతం పలికారు. పీఠాధిపతులు శ్రీరాఘవేంద్ర స్వామి బృందావనానికి విశేష పూజలు చేసి మంగళహారతి ఇచ్చి, వసంతోత్సవం నిర్వహించారు. అనంతరం కొయ్య రథంపై ఉత్సవ మూర్తి శ్రీప్రహ్లాద రాయలను ఆశీనులను చేసి మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ ఘనంగా ఊరేగించారు.





రైతు సేవా కేంద్రంలో వివరాలు అడిగి తెలుసుకుంటున్న రైతులు

ఆర్ఎస్‌కెలకు రైతుల పరుగులు

ప్రజాశక్తి - చిప్పగిరి

పిఎం కిసాన్ నిధులు, అన్నదాత సుఖీభవ నిధులు అందని రైతులందరూ సంబంధిత రైతు సేవా కేంద్రాలకు వెళ్లి తమకు ఎందుకు రాలేదని వ్యవసాయాధికారులను అడిగి తెలుసుకుంటున్నారు. గురువారం చిప్పగిరి రైతు సేవా కేంద్రంలో చాలామంది రైతులు తమకు సంబంధించిన పత్రాల్లో ఏం లోపం ఉందని అగ్రికల్చర్ అసిస్టెంట్‌ను అడిగి తెలుసుకుని వాటిని సరిచేసుకున్నారు. ప్రస్తుతం వర్షాలు ఎక్కువగా కురుస్తున్నాయి. పంట నష్టపోతే ఈ-క్రాప్ యాప్‌లో నమోదు చేసుకుంటే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం అందుతుందని తెలుసుకొని రైతులందరూ రైతు సేవా కేంద్రాల్లో పంట ఈ-నమోదు చేయించుకుంటున్నారు. అగ్రికల్చర్ అధికారి రంగస్వామి మాట్లాడుతూ... పంటలు నష్టపోయినా తప్పనిసరిగా సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్‌తో ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని రైతులకు తెలిపారు.

ఆటో కార్మికులను ఆదుకోవాలి

- సిఐటియు నాయకులు



నిరసన చేపడుతున్న ఆటో కార్మికులు

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ఉచిత బస్సు పథకం వల్ల నష్టం జరిగే ఆటో డ్రైవర్లకు నెలకు రూ.12 వేలు ఇచ్చి ఆదుకోవాలని ఎపి ట్రాలీ ఆటో కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి కె.ప్రభాకర్, సిఐటియు మండల కార్యదర్శి రాముడు డిమాండ్ చేశారు. గురువారం సోమప్ప సర్కిల్‌లో ఆటో కార్మికులకు ధర్నా చేపట్టి, తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలియజేసి, వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లారు. గ్రామీణ ప్రాంతంలో చదువుకున్న నిరుద్యోగులు అప్పులు తెచ్చి, ఫైనాన్స్ ద్వారా ఆటోలు తెచ్చుకొని జీవన సాగిస్తున్నారని తెలిపారు. వీరి గురించి కూటమి ప్రభుత్వం ఎందుకు ఆలోచించడం లేదని ప్రశ్నించారు. ఆటో యూనియన్ నాయకులు ఎన్.నబి రసూల్, కె.సాబీర్, కె.యాసీన్, బి.సోమేశ్వర నాయుడు, అశోక్ నాయుడు, నల్లారెడ్డి, ఎం.గిరిబాబు, సిఐటియు నాయకులు పి.రాజు, మహబూబ్ బాషా, హుస్సేన్ పీరా, అన్వర్ బాష, ఉసేని పాల్గొన్నారు.

శ్రీ చైతన్య పాఠశాలలో

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

నగరంలోని వెంకటరమణ కాలనీలో ఉన్న శ్రీ చైతన్య పాఠశాలలో గురువారం శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా శ్రీ చైతన్య పాఠశాల ఎజిఎం సురేష్, ఆర్ఐ రామాంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎజిఎం సురేష్ మాట్లాడుతూ పాఠశాలల్లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విషయాలు తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడతాయని తెలిపారు. అలాగే పిల్లల్లో మానసిక ఉల్లాసం కూడా కలుగుతుందని చెప్పారు. అనంతరం చిన్నారులు బాలకృష్ణుని వేషధారణలో, గోపికల ప్రదర్శనల ఆట పాటలతో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమంలో శ్రీ చైతన్య పాఠశాల ప్రిన్సిపాల్ మంజుల, డీన్ రాజేష్, ఎఒ పరమేశ్వర్‌రెడ్డి, ఇన్‌ఛార్జులు రాణి, సుజాత, రోజా పాల్గొన్నారు.



శ్రీకృష్ణుని వేషధారణలో ఉన్న చిన్నారులతో సిబ్బంది

రైతులకు సాగునీరివ్వాలి

- సిపిఎం జిల్లా నాయకులు వీరశేఖర్

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని గుండ్లకొండ దగ్గర హంద్రీనీవాకు స్లూయిజ్ ఏర్పాటు చేసి పి.కోటకొండ, మాచాపురం గ్రామాల రైతులకు సాగునీరు ఇవ్వాలని సిపిఎం జిల్లా నాయకులు బి.వీరశేఖర్ డిమాండ్ చేశారు. గురువారం సిపిఎం మండల కమిటీ బృందం పందర్లపల్లె, గుండ్లకొండ, నల్లచెలిమిల గ్రామాల దగ్గర హంద్రీనీవా ప్రధాన కాలువను పరిశీలించింది. ఈ సందర్భంగా వీరశేఖర్, సిపిఎం మండల కమిటీ సభ్యులు అశోక్, యూసుఫ్ బాషా, సూరి, మహబూబ్ బాషా మాట్లాడారు. గుండ్లకొండ హంద్రీనీవా కాలువ నుంచి కోటకొండ, మాచాపురం చెరువుల వరకు నీటిని తరలించడం వల్ల 12 గ్రామాల్లోని 10 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించవచ్చని, పది చెరువులకు నీటిని మళ్లించవచ్చని పేర్కొన్నారు. గత వేసవిలో హంద్రీనీవా ప్రధాన కాలువ వెడల్పు సందర్భంగా పాణ్యం, పత్తికొండ నియోజకవర్గాల్లో ఆ నియోజకవర్గాల ఎమ్మెల్యేల కృషితో దాదాపు 8 స్లూయిజ్‌ల ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి అనుమతి తెచ్చుకున్నారని తెలిపారు. ఆలూరు నియోజకవర్గంలో ఒక్క స్లూయిజ్‌కు కూడా అనుమతి ఇవ్వకపోవడం నియోజకవర్గ ప్రజల పట్ల వివక్ష చూపడమేనని చెప్పారు. దాదాపు 15 ఏళ్ల ఈ ప్రాంత ప్రజలు రాజకీయాలకతీతంగా ప్రజాప్రతినిధులకు విజ్ఞప్తి చేసుకున్నారని, స్లూయిజ్ ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు మీనమేషాలు లెక్కపెడుతున్నాయని విమర్శించారు. స్లూయిజ్ ఏర్పాటు చేయడం వల్ల గుండ్లకొండ, గుడిమరాళ్ల, బంటుపల్లి, బేతపల్లి, చెలిమిచెలిమిల, బండపల్లి, కోటకొండ, మాచాపురం, బుర్రకుంట, వెంకటాపురం, పల్లెదొడ్డి గ్రామాలకు సాగునీరు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకుని స్లూయిజ్ ఏర్పాటుకు, కాలువ నిర్మాణం కోసం ప్రయత్నించాలని కోరారు. సాగునీరు లేకుంటే మండలంలోని పైతట్టు గ్రామాలు, ఆయా గ్రామాల పరిధిలోని సాగు భూములు బీళ్లుగా మారతాయని తెలిపారు. ఇప్పటికే వ్యవసాయం భారమై గ్రామాలు విడిచి పట్టణాల్లో కూలీలుగా వెళ్లే ప్రక్రియ మొదలయిందని, పాలకులు కళ్లు తెరిచి అందుబాటులో ఉన్న సాగునీటి వనరులను ఉపయోగించుకోవాలని చెప్పారు. మండలంలో సాగునీరు, గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటుకు, పంట కాలవల నిర్మాణం, హంద్రీనీవా పెండింగ్ పనుల పూర్తి కోసం సిపిఎం ఆధ్వర్యంలో ప్రజలను ఐక్యం చేసి ఉద్యమాలు నిర్మిస్తామని హెచ్చరించారు. డివైఎఫ్ఐ మండల అధ్యక్షులు మహేంద్ర, ఉపాధ్యక్షులు నాగేంద్ర, అనిల్ కుమార్, వ్యకాస నాయకులు వీరేంద్ర నాయుడు, సిఐటియు నాయకులు సుధాకర్ పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

యూరియా కోసం

రోడ్డెక్కిన రైతులు

ప్రజాశక్తి - కౌతాళం

రైతులు యూరియా కోసం మళ్లీ రోడ్డెక్కారు. గురువారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు జగదీష్ ఆధ్వర్యంలో రైతులు ఆందోళనకు దిగారు. అందరికీ యూరియాను అందించాలని కోరుతూ ధర్నా చేపట్టారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది ఏర్పడడంతో సిఐ అశోక్ కుమార్ అక్కడకొచ్చి... శ్రావణమాస ఉత్సవాలు జరుగుతున్నాయని, ఇబ్బంది కలుగుతుందని, సహకరించి ఎఒ శేషాద్రి చర్యలు



రైతులతో మాట్లాడుతున్న ఎఒ శేషాద్రి

జరపాలని సూచించడంతో రైతులు మాల్ ముందు నిరసనకు దిగారు. అక్కడికి వచ్చిన ఎఒ శేషాద్రిని చుట్టుముట్టి యూరియా కోసం నిలదీశారు. జగదీష్ మాట్లాడుతూ... పైనుంచి వస్తున్న యూరియాను పెద్ద పెద్ద వారికి అందిస్తున్నారని విమర్శించారు. చిన్న, సన్నకారు రైతులకు కార్యాలయాల చుట్టూ తిప్పుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.

ఇదేం సర్కారు నాయనా..?

రైతులకు యూరియా అందకపోవడంతో ఇదేం సర్కారు నాయనా అంటూ రైతు రాజాసాబ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. నెల రోజులు అవుతున్నా రైతులకు యూరియా అందించడంలో పాలకులు, అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. రైతుల కోసం ఉన్నతాధికారులు స్పందించి యూరియా అందించి ఆదుకోవాలని కోరారు.

త్వరలో అందరికీ అందిస్తాం


- ఎఒ శేషాద్రి

రైతులందరికీ త్వరలో యూరియాను అందిస్తాం. రెండు రోజుల్లో మరో మూడు లారీలను తెప్పించి, స్టాకు ఉన్న బస్తాలతో ప్రతి రైతుకు యూరియాను అందిస్తాం.

పంచాయతీ కార్మికుని ఇంట్లో చోరీ

ప్రజాశక్తి - ఆలూరు

ఆలూరులోని గాంధీనగర్‌లో పంచాయతీ కార్మికుడు డ్రైవర్ నర్సప్ప ఇంట్లో గురువారం రూ.30 వేలు నగదు, బంగారు కమ్మలు చోరీకి గురయ్యాయి. బాధితుడు నర్సప్ప వివరాల మేరకు... నర్సప్ప ఆలూరులోని బంధువుల పెళ్లికి వెళ్లగా, ఆయన భార్య రోజువారీ పనికి వెళ్లారు. పిల్లలు పాఠశాలకు వెళ్లారు. మధ్యాహ్నం ఇంటికొచ్చి చూడగా ఇంట్లో బీరువాలు తెరిచి బట్టలు చిందరవందరగా ఉండడంతో అనుమానం వచ్చి బీరువా లాకర్‌లో చూడగా అందులో ఉన్న రూ.30 వేల నగదు, బంగారు కమ్మలు దొంగలించినట్లు గుర్తించారు. పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



చిందరవందరగా బీరువా

జాతీయ జెండాను గౌరవించాలి

ప్రజాశక్తి - ఆదోని

జాతీయ జెండాను దుకాణాలు, ఇంటి పైకప్పుపై ఆవిష్కరించి గౌరవించాలని మున్సిపల్ ఛైర్పర్సన్ లోకేశ్వరి తెలిపారు. 'హర్ ఘర్ తిరంగ' ర్యాలీని గురువారం పట్టణ పురవీధుల గూండా, ప్రధాన రహదారిలో నిర్వహించారు. మున్సిపల్ ఛైర్మన్ లోకేశ్వరి ఆధ్వర్యంలో మున్సిపల్ అధికారులు మున్సిపల్ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిలో జాతీయ పతాకం విశిష్టతను తెలి యజేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఆర్ఒ నాసిర్ అహ్మద్, చంద్రమోహన్, షేక్షావలీ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



ఆదోనిలో బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

ఆస్పరి : స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఆస్పరిలో జడ్‌పిహెచ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు విజయ లక్ష్మి అధ్యక్షతన విద్యార్థులు పాఠశాల నుంచి 'హర్ ఘర్ తిరంగ' ర్యాలీ చేపట్టారు. ఎంపిడిఒ గీతావాణి, తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బస్టాండ్ మీదుగా చౌరస్తా, పురవీధుల గూండా ర్యాలీ సాగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రజలకు జాతీయ జెండాపై అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు. ఎంఇఒలు రాజేంద్ర ప్రసాద్, తిరుమలరావు, డిప్యూటీ ఎంపిడిఒ విజయ భాను, ఎపిఎం జనార్దన్, ఏపీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి విజయ రాజు పాల్గొన్నారు.



ఆస్పరిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

- టిడిపి ఇన్‌ఛార్జి రాఘవేంద్ర రెడ్డి



ప్రజాశక్తి - మంత్రాలయం

పులివెందుల, ఒంటిమిట్టలో ప్రజాస్వామ్యం గెలిచిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాధవరంలో ఉన్న ఆయన స్వగృహంలో విలేకరులతో మాట్లాడారు. పులివెందుల జడ్‌పిటిసి మారెడ్డి లతారెడ్డికి సహకరించిన బీటెక్ రవికి అభినందనలు తెలిపారు. వైసిపి కాక ఎవరు గెలిచినా అది గెలుపు కింద లెక్కేనని, పోటీ కోసం నామినేషన్ వేయాలంటే వణుకు పుట్టేలా చేసి ప్రజాస్వామ్యం అభాసుపాలు చేశారని, దాని ఫలితమే ఇదని తెలిపారు.

దేవనకొండ : కడప జిల్లా పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో టిడిపి విజయం సాధించిందని, ఇది ప్రజాస్వామ్య బద్ధమైన విజయని మాజీ ఎంపిటిసి ఆకుల వీరేష్, టిడిపి సీనియర్ నాయకులు మలకన్న, తెలుగు యువత తాలూకా అధ్యక్షులు రాజాసాబ్, సర్పంచి భర్త మాల బండయ్య తెలిపారు. జడ్‌పిటిసి ఎన్నికల విజయం సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాణసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. టిడిపి పట్టణ ప్రెసిడెంట్ పింజరి మస్తాన్, టిడిపి గ్రామ నాయకులు సుభాన్, కొండగేరి మజీద్, బి.నాగేశ్వ రావు, పి.చాంద్ బాషా, పి.రహిమాన్, బి.రాముడు, వడ్డే గోవింద్, పి.రామాంజినేయులు, జనసేన నాయకులు కె.ఉచ్చీరప్ప, బి.రామాంజనేయులు, ఈశ్వర్ పాల్గొన్నారు.

వైసిపికి చెంప పెట్టు

- కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప



దేవనకొండలో టిడిపి నాయకుల సంబరాలు



ఆదోని : జడ్‌పిటిసి ఉప ఎన్నికల్లో వైసిపికి ప్రజలు చెంప పెట్టు లాంటి తీర్పు ఇచ్చారని కురువ కార్పొరేషన్ ఛైర్మన్ మాన్వి దేవేంద్రప్ప తెలిపారు. పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి స్థానాలను టిడిపి కైవసం చేసుకోవడంతో జగన్ కోట బద్దలైందన్నారు. పులివెందులలో టిడిపి అభ్యర్థి మారెడ్డి లతారెడ్డి, ఒంటిమిట్టలో ముద్దు కృష్ణారెడ్డి భారీ మెజారిటీతో ఘన విజయం సాధించారని, ఇది ప్రజల గెలుపని తెలిపారు.

సిఎం చంద్రబాబును విశ్వసించిన ప్రజలు

- సూరం భాస్కర్ రెడ్డి



హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజారంజక పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పట్ల ప్రజల్లో విశ్వాసం పెరిగిందని టిడిపి సీనియర్ నాయకులు సూరం భాస్కర్ రెడ్డి తెలిపారు. టిడిపి కార్యాలయంలో మిఠాయిలు పంచి సంబరాలు చేసుకున్నారు. టిడిపి నాయకులు, మాజీ కౌన్సిలర్ రామచంద్ర, సోమశేఖర్ రెడ్డి, శ్రీనివాసులు, ఎన్‌వికె నాగరాజ్, బీటీ.శీనా, మద్దికెర రామకృష్ణ, నారాయణపురం షాషావలీ, చుక్కా గోవిందరాజులు, అన్వర్ బాష ఉన్నారు.

యూరియాను పక్కదారి పట్టించే వారిపై చర్యలు

ఎపి రైతు సంఘం డిమాండ్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో యూరియా పక్కదారి వెళ్లడానికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎపి రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ డిమాండ్ చేశారు. రైతులకు యూరియా కొరతను నివారించాలని ఆయన కోరారు. గురువారం రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామకృష్ణ తోపాటు సిఐటియు జిల్లా నాయకులు విజయ్ కలిసి వ్యవసాయ శాఖ ఎడి రాజశేఖర్ , జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎఒ శివరాముడుకు వినతి పత్రం సమర్పించారు. రామకృష్ణ మాట్లాడుతూ కర్నూలు జిల్లాలో ఓర్వకల్లు మండలం ఉయ్యాలవాడ గ్రామంలో డి.సంజీవరెడ్డికి 100 బస్తాలు యూరియా ఇవ్వడం ఎంతవరకు సబబని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రైతుకు ఐదు బస్తాల కన్నా ఎక్కువ ఇవ్వకూడదని నిబంధన ఉన్నప్పటికీ 100 బస్తాలు ఇవ్వడం, మిగతా రైతులకు అన్యాయం చేయడం కాదా అని ప్రశ్నించారు. కౌతాళం మండలంలో వ్యవసాయ శాఖ అధికారులు సమక్షంలోనే ధనిక రైతులకు వందల వందల బస్తాలు ఇవ్వడం సామాన్యమైన సన్నా చిన్నకారు రైతులకు మొండి చేయి చూపించడం ఇదెక్కటి రైతు రాజ్యమని అన్నారు. ఆలూరు ఇతర మండలాల్లో కూడా అధికారులు కృత్రిమ కొరత సృష్టించి అధికార పలుకుబడి కలిగిన వారికి గ్రామంలో పెత్తందారులకు మాత్రమే ఈరోజు డిఎపి యూరియా కాంప్లెక్స్ ఎరువులు అందుతున్నాయని ఆయన వ్యవసాయ శాఖ అధికారులకు, జిల్లా కలెక్టర్ కార్యాలయ అధికారులకు వివరించారు. ఈ సంవత్సరం వర్షాలు బాగా పడడం చేత ఎరువులకు డిమాండ్ పెరిగిందని, రైతులకు కావలసినన్ని ఎరువులు అందించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని అన్నారు. దీన్ని ఆసరా చేసుకునే వ్యాపారస్తులు ఎమ్మార్పీ రేటు



అధికారికి వినతిపత్రం ఇస్తున్న జి.రామాకృష్ణ, విజయరామాంజనేయులు

కన్నా ఎక్కువ అమ్ముతున్న పరిస్థితి కూడా ఉన్నది కాబట్టి వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే కదిలి సామాన్య, సన్న,చిన్న కారు రైతులందరికీ ఎరువులు అందేటట్లు చర్యలు తీసుకోవాలన్నారు. అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం స్వీకరించిన ఎఒ శివరాముడు తమ చరవానితో ఓర్వకల్లు అగ్రికల్చర్ ఆఫీసర్‌తో మాట్లాడి వెంటనే మండలంలో ఎరువుల పైన జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టాలని ఆయన ఓర్వకల్లు ఏవోను ఆదేశించారన్నారు. జిల్లా అంతట ఎరువుల పైన జరుగుతున్న అన్యాయాన్ని అరికట్టేందుకు కలెక్టర్ జోక్యం చేసుకొని అక్రమాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకొని రైతులందరికీ ఎరువులు అందేలా తగు చర్యలు చేపట్టాలని రామకృష్ణ విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఆకట్టుకున్న 'దేశభక్తి చాటుదాం'

పిఎన్ఎం ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించిన దేశభక్తి చాటుదాం అనే విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా ఒకరోజు ముందే స్వాతంత్ర్య శోభ సంబరాలు వచ్చినట్లు అనిపించింది. గురువారం కర్నూలు నగరంలోని మద్దూర్‌నగర్ పింగళి సూరన్న తెలుగు తోటలో ప్రజానాట్యమండలి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దేశభక్తి చాటుదాం అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పిఎన్ఎం జిల్లా అధ్యక్షులు ఎంపీ బసవరాజు అధ్యక్షతన జరిగిన ప్రారంభలో



మాట్లాడుతున్న పిఎన్ఎం జిల్లా అధ్యక్షుడు ఎంపి బసవరాజు వేదికపై మహ్మద్‌మియ్యా

ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు ఎండి ఆనంద్ బాబు, జిల్లా కార్యదర్శి రాజు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రంగప్ప, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర, ఐద్వా జిల్లా సహాయ కార్యదర్శి సుజాత, విశ్వ కళా సమితి అధ్యక్షులు మంద బీసన్న మాట్లాడారు. అనంతరం ప్రముఖ గజల్ గాయకుడు మహమ్మద్ మియా తన పాట మాటతో 15 నిమిషాలు పిల్లలను అబ్బురపరిచే విధంగా ఆకట్టుకున్నారు. అనంతరం కళాకారులచే శిక్షణ పొందిన 8 ప్రభుత్వ పాఠశాలల నుండి హాజరైన 130 మంది విద్యార్థులు అద్భుతమైన ప్రదర్శనను ఇచ్చారు. ప్రదర్శనలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి సర్టిఫికెట్, మెమెంటోను అందజేసి అభినందించారు. కార్యక్రమంలో మరో 50 మంది కళాభిమానులు ఉపాధ్యాయులు ప్రజానాట్యమండలి నాయకులు లోకేష్, నోమేశ్వరి, బాలు, సుబ్బారాయుడు, స్వాములు, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అబూబకర్, పిఎస్ఎన్ నాయకులు అమర్, పిపిఎస్ఎస్ నాయకులు వర్మ, సీనియర్ కళాకారులు పార్వతయ్య తదితరులు పాల్గొన్నారు.



దేశభక్తి చాటుదాంలో నృత్య ప్రదర్శన

జిజిహెచ్ డిఇఐసితో పిల్లలకు చక్కని భవిష్యత్తు

-చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత చికిత్స

-ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి- కర్నూలు హాస్పిటల్

కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాల నందు (డిస్ట్రిక్ట్ ఎర్లీ ఇంటర్వెన్షన్ సెంటర్ - డిఇఐ సి) జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం(డిఇఐసి) ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు ఉంటుందని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె.వెంకటేశ్వర్లు అన్నారు. స్థానికంగా ఉన్న జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రాన్ని గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు చీకటి కాదని చిన్నారులకు కార్పొరేట్ స్థాయిలో ఉచిత చికిత్స అందిస్తున్నారని అన్నారు. ఆసుపత్రిలోని జిల్లా బాలల సత్వర చికిత్సా కేంద్రం ద్వారా పిల్లలకు ఆరోగ్యవంతమైన భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ప్రతి నెలా డిఇఐసి కేంద్రంలో ఎదుగుదల లోపం, వైకల్యం, తదితర సమస్యలతో నమోదు అవుతున్న పిల్లల వివరాలు, వారికి అందజేస్తున్న వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం శస్త్ర చికిత్సలు అవసరమైన బాలలకు డిఇఐసి సెంటర్ ద్వారా ఉన్నత ఆసుపత్రిల్లో ఆపరేషన్లు చేయించి వారి లోపాన్ని సవరిస్తారని తెలిపారు. పుట్టిన వెంటనే పిల్లల్లో ఏమైనా లోపాలు ఉంటే గమనించి డిఇఐసి ద్వారా చికిత్స అందించి సవరణ చేస్తారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఇన్చార్జి సిఎస్ఆర్ ఎంఒ, డాక్టర్ వెంకటరమణ, డిప్యూటీ సిఎస్ఆర్ఎంఒ డాక్టర్ పద్మజ, హాస్పిటల్ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ శివబాల, డిఇఐసి మెడికల్ ఆఫీసర్, డాక్టర్ సుజన, తదితరులు పాల్గొన్నారు

ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

ప్రజాశక్తి-పత్తికొండ

ప్రజాస్వామ్యాన్ని పాలకులు అపహాస్యం చేస్తున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె. రామకృష్ణ విమర్శించారు. గురువారం కర్నూలు జిల్లా పత్తికొండలోని చదువుల రామయ్య భవనంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామచంద్రయ్య, జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్యతో కలిసి ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ దేశంలో ప్రజాస్వామ్యానికి ప్రమాదం ఏర్పడిందన్నారు. ఎన్నికలలో ప్రజలు ఎవరి ఓటు వారు వేసుకునే పరిస్థితి లేకుండా చేస్తున్నారని, బతికున్న వారి ఓట్లను ఓటర్ల జాబితాలో తొలగించేందుకు శ్రీకారం చుడుతున్నారని, ప్రధాని నరేంద్ర మోడీ, హోం శాఖ మంత్రి అమిత్ షాలు ఎలక్షన్ కమిషన్ తో కుమ్మక్కై బీహార్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలలో అర్హులైన వారి 65 లక్షల ఓట్లు తొలగించారన్నారు. జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా జరిగిన పార్లమెంటు స్థానాల ఎన్నికలలో బిజెపి 30 నుండి 40 వరకు అదనపు సీట్లు గెలవడానికి దొంగ ఓట్లే కారణమన్నారు. పార్లమెంటులో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఆధారాలతో సహా దొంగ ఓట్లను రుజువు చేశారన్నారు. దేశంలో దొంగ ఓట్ల ప్రచారం విస్తృతంగా జరుగుతున్నా, మన రాష్ట్రంలో ఉన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రతిపక్ష నాయకుడు జగన్మోహన్ రెడ్డి నోరు మెదపడం లేదన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చంద్రబాబు నాయుడు, జగన్మోహన్‌రెడ్డిలు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడతారని, అధికారంలోకి వస్తే ప్రజాస్వామ్యాన్ని పాత రేస్తారన్నారు. తమ పార్టీ రాష్ట్ర మహాసభలు, జాతీయ మహాసభలలో ఈ అంశాల పై చర్చించి, ఎన్‌డిఎ వ్యతిరేక పార్టీలతో కలిసి ఉద్యమాలకు సన్నద్ధమవుతామన్నారు. ఈనెల 23 నుండి 25 మూడు రోజులపాటు ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలను పెద్ద ఎత్తున నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు నబి రసూల్, డి. రాజా సాహెబ్, విరుపాక్షి, కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు సురేంద్ర కుమార్, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ

సుశీల నేత్రాలయకు ఐ డొనేషన్‌కు అనుమతి

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు నగరంలోని సుశీల నేత్రాలయ ప్రయివేటు హాస్పిటల్‌కు ఐ డొనేషన్ చేయడానికి అనుమతి వచ్చిందని హాస్పిటల్ ఎండి డాక్టర్ సుధాకర్‌రావు గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ కర్నూలు నగరంలో ఇప్పటివరకు ప్రభుత్వ హాస్పిటల్ , రెడ్‌క్రాస్ సొసైటీకి ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని తెలిపారు. తొలిసారి ప్రయివేటు హాస్పిటల్స్‌లో మా హాస్పిటల్‌కు వచ్చిందని తెలిపారు. అనుమతి సర్టిఫికెట్‌ను కలెక్టర్ రంజిత్ బాషా చేతుల మీదుగా అందుకున్నట్లు వివరించారు. ఈసందర్భంగా ఆయన హర్షం ప్రకటించారు.



కలెక్టర్ నుంచి అనుమపత్రి అందుకుంటున్న సుశీల నేత్రాలయ ఎండి డాక్టర్ సుధాకర్‌రావు , ఆయన కుమారుడు ప్రీతమ్

పులివెందులలో ప్రజాస్వామ్యం గెలిచింది

సొసైటీ చైర్మన్ ఆకుల ఆనందు

ప్రజాశక్తి-మద్దికేర



పులివెందుల, ఒంటిమిట్ట జడ్‌పిటిసి ఎన్నికల్లో ప్రజాస్వామ్యం గెలిచిందని సొసైటీ చైర్మన్ ఆకుల ఆనందు అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 40 ఏళ్లలో ఏరోజు పులివెందులలో స్వేచ్ఛగా ఎన్నికలు జరగలేదన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఎన్నికలు ప్రజాస్వామ్య బద్ధంగా జరగడంతో ప్రజలు స్వచ్ఛందంగా ఓట్లు వేశారన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నియంతృత్వ పోకడాలకు పులివెందులలో, అడ్డుకట్టపడిందన్నారు. ఇప్పటికైనా వైసిపి బుద్ధి తెచ్చుకొని, ప్రవర్తించాలన్నారు.

రాహుల్ గాంధీని విమర్శించడం తగదు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి రాహుల్ గాంధీ పై విమర్శలు చేయడం తగదని మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు పేర్కొన్నారు. గురువారం కర్నూలు నగరంలోని స్థానిక జిల్లా కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతిపరుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి జాతీయ కాంగ్రెస్ యువ నాయకుడు రాహుల్ గాంధీ పైన విమర్శలు చేసే ముందుగతాన్ని గుర్తు చేసుకోవాలని ఎద్దేవా చేశారు. కూటమి నాయకులే ఇవిఎంల వల్ల గెలిచామని చెప్పుకుంటున్నారని అయినా జగన్‌కు వారిని ఎదిరించే సత్తా లేదని మోడీని వ్యతిరేకిస్తే మరుసటి రోజు బెయిల్‌రద్దు చేయిస్తారనే భయమన్నారు.



పార్వతమ్మను అభినందిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ పార్వతమ్మను కలసిన జిల్లా అధ్యక్షులు

ప్రజాశక్తి-కర్నూలు క్రైం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ కమ్మరి పార్వతమ్మను ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణసంఘం అధ్యక్షులు చెన్నుపల్లి శ్రీనివాసాచారి ఆధ్వర్యంలో సంఘం ప్రతినిధులు గురువారం ఆమె స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి బొకే ఇచ్చిఘనంగా సత్కరించి కేక్ కట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కమ్మరి పార్వతమ్మను కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించిన సందర్భంగా ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు చెన్ను పల్లి శ్రీనివాసాచారి. మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణ అభివృద్ధి సంక్షేమం కోసం యువ గలము యాత్రలో లోకేష్ విశ్వబ్రాహ్మణులకు ఇచ్చిన హామీ లైన్ అటువంటి 50 యేళ్లు నిండిన విశ్వబ్రాహ్మణ చేతివృత్తుల వారికి పెన్షన్లుమంజూరు చేయాలని, కార్పొరేషన్ ద్వారా హామీలేని రుణాలు అందించి, అట్టడుగు ఉన్న విశ్వబ్రాహ్మణ సంక్షేమానికి పాటుపడాలని, ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని అన్ని మండలాల్లో వెనుకబడి ఉన్న విశ్వబ్రాహ్మణ అభివృద్ధి ప్రత్యేక రుణాలు మంజూరు చేయాలని కోరామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పాణ్యం ఎమ్మెల్యే సుచరిత రెడ్డి అభినందనలు తెలిపామన్నారు. వారి వెంట ప్రకాశం జిల్లా విశ్వబ్రాహ్మణ సంఘంప్రధాన కార్యదర్శి కుందుర్తి సీతారామాంజనేయులు, ఉద్యోగ సంఘ నాయకులు చోడా వెంకటసుబ్బారావు, పల్నాడు జిల్లా సంఘ ప్రధాన కార్యదర్శి దివికొండ వెంకటాచారి, టింబర్ వ్యాపారవేత్త బోగోలు శ్రీనివసచారి, కర్నూలు జిల్లా నాయకులు, సహదేవా చారి, తదితరులు ఉన్నారు.

రూ.167 కోట్లతో మరమ్మతుల పనులు

కలెక్టర్ పి రంజిత్ బాష

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

జిల్లాలో 167 కోట్ల తో త్రాగునీటికి, సాగునీటికినీటి వనరుల మరమ్మతులకు చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు.. గురువారం మినీ కాన్ఫరెన్స్ హాలులో నీటి వనరుల మరమ్మతు, పునరుద్ధరణ , పునర్ నిర్మాణం పథకం అమలుకు సంబంధించిన జిల్లా స్థాయి అమలు , పర్యవేక్షణ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం (ఆర్ఆర్ఆర్) నిధులతో నీటి వనరుల మరమ్మతు, పునరుద్ధరణ, పునర్ నిర్మాణం పథకం కింద చెరువులు, జలాశయాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర నీటి వనరులకు మరమ్మతులు పునర్నిర్మాణం , పునరుద్ధరణ పనులు చేపట్టడం జరుగుతోందన్నారు.. జిల్లాలో రూ.167 కోట్ల అంచనా వ్యయంతో 137 పనులను గుర్తించామన్నారు. ఈ నివేది కను జిల్లా కమిటీ ఆమోదించి కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలకు పంపడం జరుగుతోందని కమిటీ చైర్మన్, జిల్లా కలెక్టర్ తెలిపారు. సమావేశంలో జల వనరుల శాఖ ఎస్ఇ బాలచంద్రారెడ్డి ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఇ నాగేశ్వరరావు, డిడబ్ల్యుఎంఏ పిడి వెంకట రమణయ్య, ఇఇ వెంకట రాముడు, ఇఇ వెంకట రాముడు, గ్రౌండ్ వాటర్ డిడి శ్రీనివాసరావు, ఆదోని మున్సిపల్ కమిషనర్ కృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ ఇరిగేషన్ డిఇలు పాల్గొ న్నారు.

14 గ్రామాలకు రోడ్డు సౌకర్యం

గత 77 ఏళ్లుగా రోడ్డు లేని 14 గ్రామాలకు రోడ్డు సౌకర్యం కల్పించుటకు చర్యలు తీసుకోవడం పట్ల సీఎం , డిప్యూటీ సీఎంలకు జిల్లా కలెక్టర్ పి రంజిత్ బాష అభినందనలు తెలిపారు. కలెక్టరేట్లో జరిగిన అభినందన కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కనీస మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించాలన్న ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు జిల్లాలో రూ.120 కోట్లతో గ్రామాల్లో అంతర్గత రోడ్లు, కాలువలు, అప్రోచ్ రోడ్ల నిర్మాణాలను చేపట్టామన్నారు. రోడ్డు సౌకర్యం లేని గ్రామాలు 27 ఉన్నట్లు సర్వేలో తేలిందన్నారు..అదే ఎంపీ, ఎమ్మెల్యేలు కూడా ఈ అంశాన్ని తనదృష్టికి తెచ్చారన్నారు. ఇందులో 14 గ్రామాలకు మొదటి విడతలో రోడ్లు వేశామన్నారు. ఆలూరు మండలం మొలగవల్లి కొట్టాల, ఆస్పరి మండలం చెన్నంపల్లి, అట్టేకల్, గోనెగండ్ల మండలం గుళ్ళమొరుసు, కర్నూలు మండలం బావాపురం, కోడుమూరు మండలం బైనాదొడ్డి, పత్తికొండ మండలం కురువులదొడ్డి, దేవకుంట, తుగ్గలి మండలం హుస్సేనాపురం, గూడూరు మండలం పొన్నెకల్, వెల్దుర్తి మండలం చిన్నకొలుములపల్లి, హోళగుంద మండలం హోన్నూర్‌కొట్టాల, నెరణికి, కడ్లమాగి గ్రామాల్లో రూ.18 కోట్లతో 20 కిలోమీటర్ల మేరకు రోడ్లు వేశామని కలెక్టర్ తెలిపారు. ఇందులో ఇప్పటివరకు 10 గ్రామాల్లో రోడ్ల నిర్మాణం పనులు పూర్తయిందని, మిగిలిన 4 గ్రామాల్లో పురోగతిలో ఉన్నాయన్నారు. వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.. మిగిలిన 13 గ్రామాల్లో కూడా ఫేజ్ 2 కింద రోడ్ల నిర్మాణం చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఎన్నో ఏళ్లుగా రోడ్లు లేని గ్రామాలకు రోడ్లు వేయించినందుకు ముఖ్యమంత్రి వర్యులకు, ఉప ముఖ్యమంత్రి వర్యులకు మనమందరం కృతజ్ఞత తెలపాలన్నారు.. అనంతరం 14 గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్‌కు ఘనంగా సన్మానించారు. డ్వామా పిడి వెంకటరమణయ్య, ఇంచార్జి పంచాయతీ రాజ్ ఎస్ మాదన్న, రిటైర్డ్ పంచాయతీ రాజ్ ఎస్ఇ రామచంద్రారెడ్డి, డిఇ శ్రీనివాసులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.



కలెక్టర్ రంజిత్‌బాషాను సన్మానిస్తున్న ఆయా గ్రామాల ప్రజలు

ఎంబిబిఎస్‌లో ఆల్ ఇండియా కోట అడ్మిషన్లు ప్రారంభం

ప్రజాశక్తి-కర్నూలు హాస్పిటల్

కర్నూలు మెడికల్ కాలేజీలో మొదటి సంవత్సరం ఎంబిబిఎస్ అడ్మిషన్లు 2025 - 26 ఆల్ ఇండియా కోట కింద నేడు ప్రారంభమయ్యాయని కర్నూల్ మెడికల్ కాలేజీ ప్రిన్సిపల్ డాక్టర్ కె. చిట్టి నరసమ్మ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆల్ ఇండియా కోట కింద కర్నూల్ మెడికల్ కాలేజీలో 37 సీట్లు కేటాయించారనిన అందులో నేడు ఏడుగురు విద్యార్థులు అడ్మిషన్ తీసుకున్నారన్నారు. అల్ ఇండియా కోటా కింద ఈనెల 22 వరకు అడ్మిషన్ పొందేందుకు అవకాశం ఉందని తెలిపారు.

స్వాతంత్ర వేడుకలకు సర్వం సిద్ధం

హాజరుకానున్న మంత్రి టిజి భరత్

ప్రజాశక్తి కర్నూలు కలెక్టరేట్

79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు జిల్లా అధికార యంత్రాంగంఅన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. కర్నూలు పోలీస్ పెరేడ్ మైదానంలో నిర్వహించనున్న 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టిజి. భరత్ హాజరుకానున్నారు. పోలీస్ పరేడ్ మేధారంలో మువ్వన్నెల జెండాలతో అలంకరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాలకు సంబంధించి శకటాల ప్రదర్శన కూడా ఆయా శాఖల ద్వారా నిర్వహించనున్నారు. విద్యార్థులచే దేశభక్తి గీతాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అనంతరం జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలు అందించేటువంటి ఉద్యోగులకు ప్రశంసా పత్రాలను మంత్రి టిజి.భరత్, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలు అందజేయనున్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని పరేడ్ మైదానం చుట్టూ పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లను పోలీసు యంత్రాంగం చేపట్టింది.


ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ ప్రత్యేక
అనుబంధం - ఆదోని
శుక్రవారం 15, ఆగస్టు 2025
పేజీలు : 08

45 ఏళ్ల ప్రజాశక్తి ప్రస్థానం

ప్రజాశక్తి - కర్నూలు ప్రత్యేక ప్రతినిధి

దోపిడీ రహిత సమసమాజ నిర్మాణానికి 'ప్రతి అక్షరం... ప్రజల పక్షం' అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటోంది. ప్రస్తుతం మన చేతుల్లో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 45 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్నది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమ కాలం నుంచే వెలువడుతోంది. జాతీయోద్యమ కాలంలోనే 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో మొదటిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలయింది. జాతీయోద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948లోనూ నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్రపై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురి చేశారు. 1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునఃప్రారంభమైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు 4 దశాబ్దాలకు పైగా శ్రామికవర్గానికి, పీడిత, తాడితులకు, అభివృద్ధి కాముకులకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటమైనా, వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాలైనా, అన్నదాతల ఆకలి పోరాటాలకైనా, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసమైనా ప్రజాశక్తి 'నేనున్నాన'ంటూ వారికి అండగా నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసినా వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి

వార్త 3లో



ప్రజాశక్తి విజయవాడ ఎడిషన్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య

అక్రమాలకు చెక్..!

పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లు, ఇతర ఆదాయాలకు సంబంధించి అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'స్వర్ణ పంచాయతీ' పేరుతో కొత్తగా వెబ్‌సైట్ రూపొందించి సంబంధిత పంచాయతీకి ఆన్‌లైన్‌లో పన్నుల చెల్లింపునకు శ్రీకారం చుట్టింది. పంచాయతీకి సంబంధించి అన్ని చెల్లింపులూ ఆన్‌లైన్‌లో నిర్వహించేలా డిజిటలైజేషన్ చేస్తోంది. పంచాయతీల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది. 3లో

కార్మిక, కర్షకుల పత్రిక ప్రజాశక్తి



ప్రజాశక్తి - ఆదోని రూరల్

కార్మిక, కర్షకుల పత్రిక ప్రజాశక్తి. నిజాలను నిర్భయంగా రాసే పత్రిక. సమాజం మార్పు కోసం, పేదలు, రైతులకు, కార్మికులకు, దళితులకు, గిరిజనులకు న్యాయం జరిగే వరకు పోరాటాలు చేస్తుంది. ప్రజాశక్తి వార్షికోత్సవం సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు ప్రజాశక్తి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

- దిలీప్ దోక, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ఆదోని

అభివృద్ధి పథంలో కారుమంచి గ్రామం

రూ. 2 కోట్ల 33 లక్షల 50 వేలతో అభివృద్ధి పనులు : సర్పంచి లక్ష్మి



ప్రజాశక్తి - ఆస్పరి

కారుమంచి గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని గ్రామ సర్పంచి లక్ష్మి తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచి లక్ష్మి మాట్లాడారు. కారుమంచి గ్రామంలో 45 లక్షల రూపాయలతో సచివాలయం నిర్మాణం చేపట్టామని పేర్కొన్నారు. 21 లక్షల రూపాయలతో రైతు భరోసా కేంద్రం భవనం నిర్మించినట్లు తెలిపారు. 17 లక్షల 50 వేల రూపాయలతో హెల్త్ సెంటర్ నిర్మించామని పేర్కొన్నారు. 10 లక్షల రూపాయలతో మంచి బావి నుండి బీరప్ప గుడి మీదుగా స్కూల్ వరకు, అక్కడి నుండి బీసీ కాలనీ స్కూల్, ఆర్ఎంబి రోడ్డు దగ్గర వరకు పైప్‌లైన్ వేశామని తెలిపారు. కారుమంచి గ్రామం నుండి డి.కొంటకొండ గ్రామం వరకు 3 లక్షల రూపాయలతో గ్రావెల్ వేయించి రోడ్డు వేసినట్లు తెలిపారు. గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న స్మశాన వాటిక వరకు 2 లక్షల రూపాయలతో గ్రావెల్ తరలించి చదును చేశామన్నారు. 5 లక్షల రూపాయలతో కారుమంచి, వెంగళాయి దొడ్డి గ్రామాలలో అక్కడక్కడ పడిన గుంతలను గ్రావెల్ వేసి పూడ్చినట్లు తెలిపారు. ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, 15 ఫైనాన్స్ నిధులు 15 లక్షల రూపాయలతో డ్రైనేజీ కాలువలు నిర్మించినట్లు తెలియజేశారు.

ప్రజాశక్తి 45వ. వార్షికోత్సవ శుభాకాంక్షలు

- జనార్ధన, ఎంపిడిఒ, ఆదోని



ప్రజాశక్తి - ఆదోని రూరల్

ఒక లక్ష్యంతో, సామాజిక బాధ్యతగా ఉన్న పత్రిక ప్రజాశక్తి. నేడు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రజా సమస్యలను ప్రభుత్వాల దృష్టికి తీసుకొచ్చే ప్రయత్నంలో ప్రజాశక్తిది అగ్రభాగం. 45వ. వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు.

ఎమ్మెల్యే పార్థసారథికి కృతజ్ఞతలు

- కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ

ప్రజాశక్తి - ఆదోని రూరల్

గత వారం రోజులుగా పట్టణంలో వర్షాలు కురుస్తున్నాయి. ఈ భారీ వర్షాల వల్ల వరదలు రావడంతో తమ వార్డు పరిధిలోని పంజరాపోల్ కాలనీ మొత్తం నాలుగు అడుగుల నీరు ఇళ్లలోకి వచ్చిందని కౌన్సిలర్ వెల్లాల లలితమ్మ తెలిపారు. వార్డులో పర్యటించిన లలితమ్మ మాట్లాడుతూ... మూడు రోజుల క్రితం అర్ధరాత్రి వచ్చిన వర్షం కారణంగా తిండిగింజలు, బట్టలు తడిసిపోయి ప్రజలు ఇబ్బందులు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. వరదల వల్ల వార్డు ప్రజలు విపరీతమైన కష్టనష్టాలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. వరదలు రావడానికి కారణమైన ఆవుదూడ వంక విపరీతమైన చెత్తాచెదారంతో నిండిపోయిందని చెప్పారు. వరదనీరు కాలనీలోకి వస్తోందని, ఆవుదూడ వంక వెంటనే శుభ్రం చేస్తే కానీ తమ ప్రజలకు రక్షణ ఉండదని ఎమ్మెల్యే పార్థసారథి దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే మున్సిపల్ అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారని చెప్పారు. స్పందించిన అధికారులు గురువారం ఇటాచీ మిషన్, జెసిబి ఏర్పాటు చేసి వంకను శుభ్రం చేశారని సంతోషం వ్యక్తం చేశారు. సమస్యను చెప్పగానే పరిష్కరించిన ఎమ్మెల్యే పార్థసారథికి, మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. లలితమ్మ భర్త వెల్లాల మధుసూదనశర్మ, దీపమ్మ, ఏసోబు, రాముడు, శంకర్ పాల్గొన్నారు.



పనులను పర్యవేక్షిస్తున్న కౌన్సిలర్ లలితమ్మ



దినదినాభివృద్ధి చెందాలి

- సుధాకర్, మండల వ్యవసాయ అధికారి, ఆదోని



ప్రజాశక్తి - ఆదోని రూరల్

ప్రజాశక్తి దినపత్రిక మరింత దినదినాభివృద్ధి చెందాలి. ప్రజా సమస్యలను పాలకుల ముందు ఉంచుతున్న ప్రజాశక్తి దినపత్రిక అంచలంచలుగా ఎదగాలి. ఎంత మంది విద్యా వంతులు, మేధావులు, రాజకీయ అనుభవం, ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు తీసుకొని మరింత అభివృద్ధి చెందాలి.

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే

- చంద్రకాంత్ రెడ్డి, వైసీపీ సీనియర్ నాయకులు



ప్రజాశక్తి - ఆదోని రూరల్

ప్రజా సమస్యల పరిష్కారం కోసం వార్తల రూపంలో ప్రజాశక్తి కృషి చేస్తుంది. ప్రతి ఏటా వివిధ రూపాల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించి ఆదర్శంగా నిలుస్తోంది. ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు 45వ. వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజాశక్తి అభివృద్ధి చెందాలి

- తిమ్మక్క, డిఎల్‌పిఒ



ప్రజాశక్తి - ఆదోని రూరల్

ప్రజాశక్తి దినపత్రిక 44 సంవత్సరాలు పూర్తి చేసుకుని 45వ వసంతంలోకి అడుగు పెడుతున్న సందర్భంగా సిబ్బందికి, పాఠకులకు, విలేకరులకు, యాజమాన్యానికి వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల తమ పత్రిక ద్వారా ప్రభుత్వానికి వినిపిస్తున్న ప్రజాశక్తి యజమానానికి మరోసారి శుభాకాంక్షలు.

కథనాలు అందించడంలో దిట్ట

- ఎన్. సాయి సురేష్, ఆర్అండ్‌బి ఎఇ



ప్రజాశక్తి - ఆదోని రూరల్

ప్రజాశక్తి దినపత్రిక మంచి కథనాలు అందించడంలో దిట్ట. సమాజంలో మారుతున్న పరిస్థితులను ఆకట్టుకునే కథనాలు అందించాలో ప్రజాశక్తికి ప్రత్యేకత ఉంది. 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న ప్రజాశక్తి సిబ్బందికి, యజమానానికి, విలేకరులకు శుభాకాంక్షలు.

సమాజంలో మూలస్తంభం పత్రికలు

- బాలవర్ధిరాజు, ఏడిఎ ఆదోని



ప్రజాశక్తి - ఆదోని రూరల్

ప్రజాశక్తి ప్రజలు పత్రికగా ఉండటం అభినందనీయం. పత్రికలు నిస్పక్షపాతంగా ఉన్నపుడే ప్రజలకు మేలు జరుగుతుంది. పోటీ ప్రపంచంలో ప్రజాశక్తి మరింత ముందుకు వెళ్లాలి. నిస్పక్షపాతంగా ప్రజాశక్తి వార్తలు ఇస్తూ మరింత అభివృద్ధి చెందాలని ఆకాక్షిస్తున్నాను.

సామాన్యున్ని ఆలోచింపజేసే పత్రిక

- డాక్టర్ రమామణి, ఆదోని



ప్రజాశక్తి - ఆదోని రూరల్ : ప్రజాశక్తి దినపత్రికల్లోని ప్రతి అక్షరం సామాన్యుడిని ఆలోచింపజేస్తుంది. ఈ దినపత్రిక ప్రతి ఒక్కరికి విజ్ఞానం, వివేకం, వికాసం పెంచుతుంది. ప్రతి అక్షరం ప్రజల పక్షం అనే నినాదంతో ప్రతి ఉదయాన్నే ప్రజలను పలకరించే దినపత్రిక నేడు 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా హృదయపూర్వక వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల గొంతుక ప్రజాశక్తి

- మండిగిరి శేషి రెడ్డి, సీనియర్ వైసీపీ నాయకులు



ప్రజాశక్తి - ఆదోని రూరల్ : ప్రజల గొంతుక ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి 45వ వసంతంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో హృదయపూర్వక శుభాకాంక్షలు. ప్రస్తుతం ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాల అమలులో విఫలం చెందింది. ఇలాగే కొనసాగితే ప్రజల్లో వ్యతిరేకత రావడం తథ్యం. మళ్లీ వైసిపి పూర్వ వైభవం వస్తుంది.

ప్రజల కోసం పని చేసే పత్రిక

- ఎం అహ్మద్ హుస్సేన్, టైమ్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్,డైరెక్టర్,ఆదోని



ప్రజాశక్తి - ఆదోని రూరల్ : ప్రజాశక్తి దినపత్రిక 45వ వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. నిరంతరం ప్రజల పక్షం నిలబడి ప్రజా సమస్యలపై బలమైన వాణి వినిపించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవాలను ప్రజలకు తెలియపరచడానికి ప్రజాశక్తి పాత్ర అభినందనీయం. రానున్న రోజుల్లో ప్రజాశక్తి మరింత శక్తివంతంగా ముందుకు సాగాలని ఆశిస్తూ ప్రజాశక్తి యజమానానికి, సిబ్బందికి, 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల పక్షం ప్రజాశక్తి

- గిడ్డయ్య, కాంట్రాక్టర్, ఆదోని



ప్రజాశక్తి - ఆదోని రూరల్ : ప్రజల గొంతుక ప్రజాశక్తి దినపత్రిక. ప్రజాశక్తి 45వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా వార్షికోత్సవ శుభాకాంక్షలు. ప్రజల పక్షాన నిలబడుతూ సాగుతున్న ప్రజాశక్తి దినపత్రిక రాబోయే రోజుల్లో మరింత కీలకపాత్ర పోషించాలి.

45 ఏళ్ల ప్రజాశక్తి ప్రస్థానం



ప్రజాశక్తి కలర్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న అప్పటి కలెక్టర్ ముఖేష్‌కుమార్‌మీనా

మొదటి పేజీ తరువాయి...

ముందు వరుసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందుతోంది. 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 10 ఎడిషన్లతో మిగతా పత్రికలకు ధీటుగా పోటీలో నిలబడింది. కర్నూలు జిల్లాలో సమస్యలు, ప్రజా సమస్యలు వెలికితీయడం, ప్రజా పోరాటాలను రూపొందించడంలో ప్రజాశక్తి తనదైన పాత్ర పోషించింది. 1998లో మొదటిసారి కర్నూలులో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేశారు. విజయవాడ ప్రచురణ కేంద్రంగా ఉండే ఈ ప్రాంతీయ కార్యాలయానికి కర్నూలు జిల్లాతోపాటు అనంతపురం, కడప జిల్లాల వార్తలు వచ్చేవి. 2003లో కర్నూలులోనే ఎడిషన్ ప్రారంభమై స్థానిక వార్తలకు, స్థానిక ఉద్యమాలకు ప్రాధాన్యమిచ్చేలా 8 పేజీలతో జిల్లా ప్రత్యేక సంచికను తీసుకొచ్చింది. కర్నూలు, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలకు కర్నూలులో ఉండే ప్రచురణ కేంద్రం ద్వారానే ప్రజాశక్తి దినపత్రికలు వెళ్లేవి. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణలో ప్రజాశక్తి స్థానంలో 'నవతెలంగాణ' ఏర్పడడంతో కర్నూలులో ఉన్న ప్రజాశక్తి ప్రచురణ కేంద్రం అనంతపురం, కర్నూలు జిల్లాలకు పత్రికలను పంపేది. అన్ని వర్గాల ప్రజల అండతో విస్తరణలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజాశక్తి 2017లో అనంతపురంలో కూడా ప్రచురణ కేంద్రం ఏర్పాటు కావడంతో ప్రస్తుతం కర్నూలులో ఉన్న ప్రచురణ కేంద్రం కర్నూలు జిల్లాకు ప్రచురణ కేంద్రంగా మారింది. ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, యువజనులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకూ ప్రత్యామ్నాయ మీడియాగా ప్రజాశక్తి నిలుస్తోంది. గతంలో కేవలం పట్టణ ప్రాంతాలు, జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక మారుమూల గ్రామాలకు కూడా వెళుతోంది. ఉమ్మడి జిల్లాలోని 54 మండలాలకు ప్రజాశక్తి వెళుతోంది. వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తోంది. వార్తలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో కరువు ఏర్పడినప్పుడు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చింది. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించింది. 2009లో వచ్చిన వరదల సందర్భంగా కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వైద్య శిబిరాలు నిర్వహించింది. సర్వం కోల్పోయిన వారికి స్టౌవ్‌లు, వంట పాత్రలు, దుస్తులు పంపిణీ చేసింది. శ్రమదానం చేసి కర్నూలు ఓల్డ్‌టౌన్‌లో బురదమట్టిని, చెత్తాచెదారాన్ని తొలిగించింది. వివిధ సందర్భాల్లో ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక సంచికలు ప్రచురించింది. అవగాహన సదస్సులు నిర్వహించింది. కరోనా మహమ్మారి విస్తరించిన సందర్భంగా ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించింది. అన్నార్థులు, దినసరి కూలీలు తిండి దొరకక ఇబ్బందులు పడ్డారు. వారి కాలేకడుపులు నింపేందుకు ప్రజాశక్తి సిబ్బంది 15 రోజులు వంటలు చేసి కర్నూలు నగరంలో ప్రధాన కూడళ్లలో ఆహారం అందించారు. రేషన్ కార్డులు లేని కొన్ని కాలనీలను గుర్తించి బియ్యం, పప్పు, మంచినూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది వార్షికోత్సవానికి జిల్లా సమగ్రాభివృద్ధిపై సదస్సు నిర్వహిస్తున్నారు. ఆర్థిక, రాజకీయ, విద్యా, వైద్య, సామాజిక రంగాల నిపుణులు, మేధావుల సూచనలు తీసుకుంటున్నారు. వాటి అమలుకు పాలకులను మేల్కొలిపేలా కథనాలతో ప్రత్యేక సంచికలో, దినపత్రికలో కూడా ప్రచురిస్తున్నారు. దీనికి విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, అన్ని రంగాల ప్రజలు సహకరిస్తున్నారు.



కర్నూలు ఎడిషన్ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న కీర్తిశేషులు నగరూరు సుబ్రమణ్యం



కరోనా నేపథ్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేస్తున్న ప్రజాశక్తి సిబ్బంది

అభివృద్ధి పథంలో ఆస్పరి

• సర్పంచి మూలింటి రాధమ్మ



ప్రజాశక్తి - ఆస్పరి

ఆస్పరి పంచాయతీ అభివృద్ధి పథంలో ముందుకు పోతోందని ఆస్పరి సర్పంచి మూలింటి రాధమ్మ తెలిపారు. తన ఐదేళ్ల కాలంలో జరిగిన ముఖ్యమైన పనులను ఆమె ప్రజాశక్తికి వివరించారు. పంచాయతీ ఏర్పడినప్పటి నుంచి ఇప్పటిదాకా గ్రామానికి ఊరు వాకిలి ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. దాదాపు రూ.36 లక్షలతో ఊరు వాకిలి నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ఆస్పరి అంబేద్కర్ సర్కిల్‌లో వాహనాలు వెళ్లడానికి ఇరుకుగా ఉండడంతో రోడ్లు విశాలంగా, వెడల్పు చేసి దాదాపు రూ.75 లక్షలతో సిసి రోడ్డు వేయడంతో వాహనదారులు, ప్రజలు ఎంతో సంతోషం వ్యక్తం చేశారని తెలిపారు. ఆదోని రోడ్డులోని కల్వర్టు చిన్నగా ఉండడంతో మురుగునీరు పైకి ఎక్కి వస్తుండడంతో కొత్త కల్వర్టు ఏర్పాటు చేసి డ్రెయినేజీ సమస్య తీర్చామని చెప్పారు. గ్రామంలోని చాలా కాలనీల్లో కుళాయి కనెక్షన్, అక్కడక్కడ ట్యాంకులు ఏర్పాటు చేశామన్నారు.



అక్రమాలకు చెక్..!

• ఇంటి పన్ను వసూళ్లలో పారదర్శకత • 'స్వర్ణ పంచాయతీ' పేరుతో వెబ్‌సైట్

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

పంచాయతీల్లో ఇంటి పన్నుల వసూళ్లు, ఇతర ఆదాయాల కు సంబంధించి అక్రమాలకు చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. 'స్వర్ణ పంచాయతీ' పేరుతో కొత్తగా వెబ్‌సైట్ రూపొందించి సంబంధిత పంచాయతీకి ఆన్‌లైన్‌లో పన్నుల చెల్లింపునకు శ్రీకారం చుట్టింది. పంచాయతీకి సంబంధించి అన్ని చెల్లింపులూ ఆన్‌లైన్‌లో నిర్వహించేలా డిజిటలైజేషన్ చేస్తోంది. పంచాయతీల పాలనలో పారదర్శకత, జవాబుదారీతనం పెరగనుంది.

'స్వర్ణ పంచాయతీ' వెబ్‌సైట్

పంచాయతీలకు ప్రభుత్వాలు ఇచ్చే ఆర్థిక సంఘాల నిధులు కాకుండా ఇళ్ల పన్నులే ప్రధాన ఆదాయ వనరు. వీటిని సాధారణ నిధులు అని కూడా అంటారు. ఇంకా దుకాణాల ఫీజులు, సంతల ఆశీలు, చెరువులు లీజు, సెల్ టవర్ల ఫీజు, పరిశ్రమల నుంచి ఆస్తి పన్ను వంటివి వస్తుంటాయి. పంచాయతీ సిబ్బంది ఇంతవరకు వీటిని నగదు రూపంలో నేరుగా ఆయా వ్యక్తులు, సంస్థల నుంచి వసూలు చేసేవారు. పంచాయతీ పరిధిలో ఎంత పన్ను వసూలు కావాలి, ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి ఎంత పన్ను వసూలైంది, బకాయిలు ఎంత, అన్న సమాచారం ఉండేది కాదు. దీనిని ఆసరాగా చేసుకుని కొంతమంది సిబ్బంది అవినీతికి పాల్పడడం, పంచాయతీ నిధులను సొంత అవసరాలకు వాడుకోవడం వంటివి చేసేవారని సమచారం. ఈ తరహా అక్రమాలు ఆలస్యంగా వెలుగు చూడడం, సంబంధిత ఉద్యోగులపై చర్యలు తీసుకోవడం పరిపాటిగా మారింది. ఈ నేపథ్యంలో పంచాయతీ ఆదాయ వనరుల్లో అవినీతి, అక్రమాలు, నిధుల దుర్వినియోగాన్ని అరికట్టడానికి కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. ప్రజలకు పారదర్శకంగా సమాచారం అందించేందుకు ఆన్‌లైన్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు సిద్ధమవుతోంది. 'స్వర్ణ పంచాయతీ' వెబ్‌సైట్‌ను ప్రారంభించింది. పంచాయతీల ఆదాయ, వ్యయాలకు సంబంధించిన లావాదేవీలను 'స్వర్ణ పంచాయతీ' పేరిట ఆన్‌లైన్ ద్వారా నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఏ రోజుకారోజు పంచాయతీకి ఎంత ఆదాయం వచ్చింది, ఎంత ఖర్చు అయ్యింది అన్నది తెలుస్తుంది. రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ ఆదేశాల మేరకు నివాస గృహాలకు సంబంధించిన పన్నుల సమాచారాన్ని ఆయా కార్యదర్శులు, సచివాలయాల సిబ్బంది సంబంధిత వెబ్‌సైట్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. 'స్వర్ణ పంచాయతీ' వెబ్‌సైట్‌లో ఇల్లు, షాపు, కంపెనీ, పరిశ్రమ విస్తీర్ణం, హద్దులు, యజమాని వివరాలు, ఏడాదికి ఎంత పన్ను చెల్లిస్తున్నారు వంటి వివరాలను నమోదు చేస్తారు. ఈ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి డిజిటల్ సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు కృషి చేస్తున్నారు. 2025-26 ఆర్థిక సంవత్సరం నుంచి పంచాయతీల్లో డిజిటల్ సేవలు అందుబాటులోకి వస్తాయని అధికారులు చెబుతున్నారు. పన్నుల చెల్లింపుతోపాటు పంచాయతీ ద్వారా జారీ అయ్యే వివిధ రకాల ధ్రువపత్రాలు, భవన నిర్మాణ అనుమతులు కూడా పొందవచ్చని అధికారులు పేర్కొంటున్నారు.

ఆన్‌లైన్‌లోనే ఇంటి సమాచారం

ఇంటితోపాటు ఇంటి యజమాని ఆధార్ కార్డు, సెల్ నెంబర్, ఇంటి విస్తీర్ణం, ఇంటి హద్దులతో సహా వివరాలన్నీ సేకరించి నిక్షిప్తం చేసే పనిలో పంచాయతీ సిబ్బంది నిమగ్నమయ్యారు. ఈ ప్రక్రియ పూర్తయ్యాక ఇంటి యజమాని దేశంలో ఎక్కడ ఉన్నా ఇంటి వివరాలు పంచాయతీ పోర్టులో వెళ్లి చూడవచ్చు. ఇంటి పన్ను ఆన్‌లైన్‌లో చెల్లించవచ్చు. గ్రామంలో ప్రతి ఇంటిని జల్లెడ పట్టే పనిలో పంచాయతీ సిబ్బంది నిమగ్నమై ఉన్నారు.

ఇంటి పన్ను నేరుగా రాష్ట్ర ప్రభుత్వ ఖాతాకు జమ

ఇంటి పన్ను వసూళ్ల ప్రక్రియ పంచాయతీ సిబ్బందికి అవకాశంగా మారింది. సిబ్బంది ఇంటి యజమాని వద్దకు నేరుగా వెళ్లి ఇంటి పన్ను వసూలు చేసి రసీదు ఇచ్చేవారు. ఇలా వసూలు చేసిన నగదు అదే రోజు బ్యాంకులో జమ చేయాల్సి ఉన్నా, ఎక్కడ చేయడం లేదు. కొద్దిరోజులు తమ వద్ద ఉంచుకొని సొంత అవసరాలకు వినియోగిస్తున్నారని కొన్ని గ్రామాల్లో విమర్శలు వచ్చాయి. వీటికి చెక్ పెట్టేందుకు కూటమి ప్రభుత్వం స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌ను రూపొం దించింది. వసూలైన పన్నుల డబ్బు నేరుగా ప్రభుత్వానికి చేరుతుంది.

ఇంటి వివరాలు సరిచూసుకోండి



- జనార్ధన, ఎంపిడిఒ

స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌లో ఇంటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నాం. పంచాయతీలకు వెళ్లి ఇల్లు ఆన్‌లైన్‌లో ఉందో లేదో సరి చేసుకోవాలి. ఆన్‌లైన్ కాకుంటే చేసుకోవాలి.

ఇక ఆన్‌లైన్‌లోనే చెల్లింపు



- డిఎల్‌పిఒ తిమ్మక్క, ఆదోని డివిజన్

ఇంటి వివరాల ఆన్‌లైన్ నమోదు వేగవంతంగా సాగుతోంది. ఆగస్టు 30 నాటికి ముగిస్తాం. పాత బకాయిల వివరాలు పరిశీలించి, ఈ పోర్టులో నమోదు చేస్తున్నాం. దీని ఆధారంగా 2025-26 ఏడాదికి డిమాండ్ నోటీసులు ఇస్తాం. ఇకపై రసీదు వసూలు ఉండదు.

విద్యతోనే.. ఉజ్వల భవిష్యత్తు

- వినోద్ రెడ్డి, శ్రీ విద్య రెసిడెన్సి హైస్కూల్ డైరెక్టర్

ప్రజాశక్తి - ఆదోని రూరల్



విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు. యువతకు ఉపాధి కోసం క్లిష్టమైన నైపుణ్యాలు, విద్య అందిస్తూ.. భవిష్యత్తులో వారికి వారి కుటుంబాలకు భరోసా అందిస్తుంది. ఇది ఆర్థికావృద్ధి, పర్యావరణ సమస్యల స్థిరత్వంపై అవగాహన తీసుకురావడానికి సహాయపడుతుంది. విద్యా యువతకు మార్గదర్శకంగా పని చేస్తుంది. విద్యతో జీవిత మార్గాలను, దిశలను, లక్ష్యాలను నిర్దేశించుకుంటారు. వాటిని సాధించడానికి ప్రయత్నిస్తారు. సమాజంలో విద్య చాలా కీలకం.

ప్రజల పత్రిక ప్రజాశక్తి

- గీతావాణి, ఎంపిడిఒ ఆస్పరి.



ప్రజాశక్తి దిన పత్రిక 45వ. వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై బలమైన వానిని వినిపించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవాలను ప్రజాశక్తి ప్రజలకు తెలియచేయడం అభినందనీయం. రానున్న రోజుల్లో ప్రజాశక్తి మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆశిస్తూ యాజమాన్యానికి, సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.

విలువలతో కూడిన పత్రిక

- రామేశ్వర్ రెడ్డి, తహశీల్దార్ ఆస్పరి.



ప్రజాశక్తి దినపత్రిక విలువలతో కూడుకున్నది. ప్రజల గొంతుకై వారి సమస్యలపై నిరంతరం వాస్తవాలను వెలికితీస్తుంది. నిజాలను నిర్భయంగా రాస్తుంది. 45వ వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయం. యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

మరింత అభివృద్ధి చెందాలి

- సిఐ గంగాధర్, ఆస్పరి.



ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తున్నాను. ప్రజా సమస్యలను పత్రిక ద్వారా ప్రభుత్వానికి వినిపిస్తూ 45వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ప్రజాశక్తి యజమానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు వార్షికోత్సవ శుభాకాంక్షలు.

ప్రజల పత్రిక ప్రజాశక్తి

సయ్యద్ అప్సర్ బాష, కర్నూల్ పార్లమెంటరీ ముస్లిం మైనార్టీ నాయకులు ఆదోని

ప్రజాశక్తి - ఆదోని రూరల్



ప్రజలని చైతన్య పరిచి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న పత్రిక ప్రజాశక్తి. ప్రజాశక్తి దినపత్రిక ప్రజా పక్షంగా ఉండటంతో శాశ్వత పాఠకులు ఉన్నారు. రానున్న రోజుల్లో ప్రజా సమస్యల పరిష్కార పత్రికగా ఉండాలి. ప్రజాశక్తి సామాజిక దృక్పథం కలిగిన పత్రిక.



























పది ఫలితాల్లో 'విజేత' విద్యార్థులు విజయకేతనం

- విజేత స్కూల్ కరస్పాండెంట్ మల్లేష్



ప్రజాశక్తి - ఆస్పరి

పదో తరగతి ఫలితాలలో విజేత ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు విజయకేతనం ఎగుర వేశారని కరస్పాండెంట్ మల్లేష్, హెచ్ఎం ధనలక్ష్మి తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా కరస్పాండెంట్ మల్లేష్, ప్రధానోపాధ్యాయురాలు ధనలక్ష్మి మాట్లాడారు. పదో తరగతి ఫలితాలలో తమ స్కూల్ విద్యార్థులు ప్రవీణ్ 577 మార్కులు, రామకృష్ణ 577 మార్కులు సాధించి మండల మొదటి ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. మరో విద్యార్థి కార్తికేయ 575 మార్కులు సాధించి మండల సెకండ్ ర్యాంక్ సాధించినట్లు తెలిపారు. అలాగే విద్యార్థి రామాంజనేయులు 567 మండల మూడో ర్యాంకు సాధించారని పేర్కొన్నారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయుల సమిష్టి కృషితోనే విజయం సాధించామని ఆనందం వ్యక్తం చేశారు. తమ పాఠశాలలో మొత్తం 70 మంది విద్యార్థులకు గాను 64 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు వారు పేర్కొన్నారు.

రూ. 60 లక్షలతో హాలిగేర గ్రామ అభివృద్ధి

- సర్పంచి లింగమ్మ

ప్రజాశక్తి - ఆస్పరి

హాలిగేర గ్రామంలో 60 లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు సరంచి లింగమ్మ తెలిపారు. ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం సందర్భంగా సర్పంచి లింగమ్మ మాట్లాడారు. గ్రామంలో వీధి వీధికి సిసి రోడ్డు వేశామన్నారు. గడప గడప కార్యక్రమం ద్వారా 20 లక్షల రూపాయలతో సిసి రోడ్డు, డ్రైనేజీ కాలువలను నిర్మించినట్లు తెలిపారు. 10 లక్షల రూపాయలతో ఆంజనేయస్వామి దేవాలయం నుండి చెరువు కట్ట వరకు సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టామన్నారు. 7 లక్షల 50 వేల రూపాయలతో గ్రామం నుండి స్మశానం వరకు కిలోమీటర్ పైప్‌లైన్ వేసినట్లు తెలిపారు. మంచి నీటి గుమ్మీలు, కల్వర్టులు, బీసీ కాలనీలో పైప్ లైన్ తదితర అభివృద్ధి పనులను 3 లక్షల రూపాయలతో చేపట్టామని పేర్కొన్నారు.



పంచాయతీలకు విలీన గ్రహణం..!

- పురపాలక సంఘంలో కలిపేందుకు గత ప్రభుత్వంలో ప్రతిపాదన
- నిలిచిపోయిన 15వ ఆర్థిక సంఘం నిధులు
- ప్రత్యేకాధికారుల పాలనలో మండిగిరి, సాదాపురం గ్రామాలు



మండిగిరి గ్రామ పంచాయతీ కార్యాలయం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలంలో మండిగిరి, సాదాపురం పంచాయతీలు విలీన గ్రహణానికి బలయ్యాయి. ఆదోని పురపాలక సంఘాల్లో విలీనం ప్రతిపాదన తెచ్చి వదిలేయడంతో ఎన్నికలకు దూరమయ్యాయి. పాలక వర్గాలు లేకపోవడంతో 15వ ఆర్థిక సంఘం నిధులను కోల్పోయాయి. అభివృద్ధికి నోచుకోక నాలుగేళ్లుగా ప్రత్యేకాధికారుల పాలనలోనే మగ్గుతున్నాయి. విలీనం గ్రహణం ఎప్పుడు వీడుతుందా అని ప్రజలు ఎదురుచూస్తున్నాయి.

పట్టణానికి ఆనుకొని ఉన్న మండిగిరి, సాదాపురం గ్రామాలకు 2013లో ఎన్నికలు నిర్వహించారు. తర్వాత ఈ పంచాయతీలకు ఎన్నికలకు ఊసేలేదు. వీటిని ఆదోని పురపాలక సంఘంలో విలీనం చేయాలని భావించారు. తర్వాత ప్రక్రియకు బ్రేక్ పడింది. రెండు గ్రామాల్లో అటు పంచాయతీ నిధులు లేక, ఇటు పురపాలక సంఘం కన్నెత్తి చూడక ఎక్కడ వేసిన గొంగళిలా తయారయ్యాయి. ఒకపక్క అభివృద్ధి లేక, పారిశుధ్యం మరింత అధ్వానంగా తయారయింది.

ప్రతిపాదనలో ఆరు గ్రామాలు

మండలంలోని మండిగిరి, సాదాపురం, మదిరె, ఇస్వి, బసాపురం, ఢణాపురం గ్రామాలను ఆదోని పురపాలక సంఘంలో విలీనం చేయాలని భావించారు. పంచాయతీలను విలీనం చేసేందుకు 2020లో అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేసి అప్పటి వైసిపి ప్రభుత్వానికి పంపారు. దీని వెనుక అప్పటి వైసిపి పెద్దలు వేసిన ఎత్తుగడలు పనిచేశాయి. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వ పరిశీలనలో ఉన్న సమయంలోనే పురపాలక సంఘాలు, పంచాయతీల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. 2021 ఫిబ్రవరిలో పంచాయతీలకు, 2021 మార్చిలో పురపాలక సంఘాలకు ఎన్నికలు జరిగాయి. పురపాలక సంఘాల్లో విలీనం చేసేందుకు ప్రతిపాదించిన పంచాయతీల్లో ఎన్నికలు నిలిచిపోయాయి. పంచాయతీలు ప్రత్యేకాధికారుల పాలనలోనే కొనసాగుతున్నాయి. ప్రత్యేకాధికారులు తమకు కేటాయించిన పంచాయతీల వైపు కన్నెత్తి చూడని పరిస్థితి నెలకొంది. మండిగిరి, సాదాపురం పంచాయతీలకైనా ఎన్నికలు నిర్వహిస్తారని భావించారు. చివరికి ఎన్నికల ప్రకటన జారీ చేశారు. కోర్టు కేసు వల్ల సాంకేతికంగా ముందుకు వెళ్లలేకపోయారు. ఇక్కడ పంచాయతీలోని కొంతమంది పురపాలక సంఘంలో విలీలాన్ని వ్యతిరేకిస్తూ కోర్టుకు వెళ్లారు. ఫలితంగా నేటికీ ఎన్నికలు జరగడం లేదు. విలీనం కావడం లేదు. మండగిరి పంచాయతీలో 14 వార్డులు ఉండగా, 4 వేల నివాసాలు, 20 వేల జనాభా ఉంది. సాదాపురంలో 8 వార్డులు ఉండగా 3 వేల నివాసాలు, 18 వేల జనాభా ఉంది. ఆదాయం రూ.80 లక్షలు ఉండగా అభివృద్ధి శూన్యం.

ఎన్నికలకు దూరంగా రెండు పంచాయతీలు

మండిగిరి, సాదాపురం పంచాయతీలను ఆదోని పురపాలక సంఘంలో విలీనం చేయాలనే ప్రతిపాదన పెండింగ్‌లో ఉండడంతో ఎన్నికలు నిర్వహించలేదు. సర్పంచి ఎన్నికలతో పాటు ఎంపిటిసి ఎన్నికలు నిలిపివేశారు.

కలిపే ప్రతిపాదనలు లేనట్లేనా..?

2021లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ స్థానాలకు ఎన్నికలు నిలిచిపోయాయి. ఈసారి జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు కూటమి నాయకులు ఇప్పటి నుంచే వ్యూహరచన చేస్తున్నారు.

విడుదల కాని 15వ ఆర్థిక సంఘం నిధులు

మండలంలోని మండగిరి, సాదాపురం పంచాయతీలకు ప్రతిపాదనను గతంలో పెట్టారు. ఈ అంశంపై కొందరు కోర్టును ఆశ్రయించారనే కారణం చూపి ఈ రెండు పంచాయతీల్లో ఎన్నికలు నిలిపివేశారు. మండగిరి పంచాయతీకి రూ.2 కోట్లు, సాదాపురం పంచాయతీకి రూ.కోటి 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల కాలేదు. నేటికీ ప్రత్యేకాధికారి పాలనలోనే కొనసాగుతోంది. ఎంపిడిఒలు, పంచాయతీరాజ్ విభాగం ఎఇలు ప్రత్యేకాధికారులుగా కొనసాగుతున్నారు.

వివరాలు కోరిన ప్రభుత్వం

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జిల్లాలో వివిధ కారణాలతో ఎన్నికలు జరగని పంచాయతీల జాబితాలను పంపాలని డిపిఒ కార్యాలయ అధికారులను నెలరోజుల క్రితం ప్రభుత్వం కోరింది. పంచాయతీల్లో ఉన్న ఓటర్ల వివరాలను కూడా ప్రత్యేకంగా తయారు చేసిన ఫార్మాట్‌లో పంపాలని సూచించింది. ఈ పంచాయతీల్లో ఎన్నికలు నిర్వహించే అంశంపై ఇప్పటి వరకు ఎలాంటి ఉత్తర్వులూ జారీ చేయలేదని డిపిఒ కార్యాలయ అధికారులు చెబుతున్నారు. ఈ ప్రతిపాదనలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నాయని, విలీన ప్రక్రియ జరుగుతుందా లేదా అనే అంశంపైనా ఇంకా స్పష్టత లేదని పేర్కొంటున్నారు.

వైద్య రంగంపై సమగ్ర సమీక్ష అవసరం

- ప్రజారోగ్య వేదిక నాయకులు బిఎల్ఎన్.ప్రసాద్‌శర్మ



ప్రజాశక్తి - ప్రత్యేక ప్రనిధి కర్నూలు

'వైద్యం సామాన్యునికి అందుబాటులో ఉండాలి. పెరిగిన టెక్నాలజీ దృష్ట్యా అధునాతన సాంకేతిక పరికరాలను ప్రభుత్వ ఆస్పత్రులతో ప్రభుత్వమే కొని ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం, కేంద్రం ప్రభుత్వ తెచ్చిన వెల్‌సెంటర్ల్స్ పద్ధతిని పటిష్టంగా అమలు చేయాలి. ఫారిన్ తరహాలో రెఫరల్ సిస్టమ్ రావాలి. వైద్యం పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి. అన్నింటిని మించి వైద్య రంగంపై సమగ్ర సమీక్ష చేయాలి. ఇవన్ని అమలు కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలి.' అని కర్నూలు ప్రజారోగ్య వేదిక నాయకులు బిఎల్ఎన్.ప్రసాద్‌శర్మ పేర్కొన్నారు. ఆయన మాటల్లో...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. ప్రధానంగా మందులు ఉండటం లేదు. సిబ్బంది నియామకాల్లేవు. సీజనల్ వ్యాధులు బాగా పెరుగుతున్నాయి. తగిన మందులు లేవు. వైద్యులు, నర్సులు, సబ్‌స్టాఫ్ చేస్తున్న కృషికి సపోర్టుగా మందులు, పరికరాలు అందుబాటులో ఉంచాలి. బీపీ ఆపరేటర్లు, ఇసిజి మిషన్లు లేవు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యం చేసే వారి నుంచి పైకి రెఫర్ చేసే సిస్టమ్ సరిగ్గా లేదు. మొబైల్, సూపర్ స్పెషాలిటీ సౌకర్యం కల్పించాలి. విజిట్స్ పెట్టాలి. ప్రత్యేక క్లీనిక్ నడపాలి. నెలకు ఒక సారి సర్జన్, ఫిజీషియన్ విజిట్ చేయాలి. ఇలాంటి స్థాయి వైద్యులు లేని చోట తప్పక నియమించాలి. జిల్లాలో రక్తహీనత పెరిగింది. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. మహిళలకు ప్రత్యేకించి రాపిడ్ టెస్టులు చేపించాలి. రక్తంలో హిమోగ్లోబిన్ సరైన స్థాయిలో ఉండేలా చూడాలి. ప్రభుత్వ వైద్యం బలోపేతానికి రిటైర్డ్ వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి. కలెక్టర్లు, నిష్ణాతులైన వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ వైద్యశాలలో ఎమర్జెన్సీ, క్యాజువాలిటీలో ఐదు రకాల సౌకర్యాలు ఉండాలి. సర్జికల్, మెడికల్, గైనిక్, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో పాటు డిఎం స్థాయి వైద్యాధికారి పర్యవేక్షణ ఉండాలి. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పడకలకు తగిన సిబ్బంది లేరు. ప్రధానంగా ఎమర్జెన్సీలో యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలి. తమిళనాడు, కేరళ తరహాలో మారుమూల ప్రాంతాలకు కూడా వైద్యం అందించేలా యంత్రాంగం ఉండాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వైద్యరంగంలో మార్పులు రాకూడదు. స్థిరమైన విధానం ఉండాలి. టిబి వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. పౌష్టికాహార లోపం, ఆ జబ్బు వచ్చిన వారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల తగ్గడం లేదు. ప్రయివేటు వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సేవలు బాగునప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో అవినీతి పెరిగింది. దానిని అరికట్టాలి. ప్రభుత్వం కంటి వైద్యంపై ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి. హిమోఫిలియా మందులు అందుబాటులో ఉంచాలి. వలసలు వెళ్లే వారి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి వారికి మందులు అందించాలి. మారిన కాలంలో గుండె జబ్బులు, బీపీ, షుగర్ లాంటి జబ్బులు దరిచేరకుండా ఉండాలంటే వ్యాయామం, పౌష్టికాహారం, రోగ నివారణ చర్యల మీద అవగాహన పెంచుకోవాలి. వైద్యం కంటే ముందస్తు చర్యలు తీసుకోవడం ఉత్తమం. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేయాలి.

వైద్యం మానవుని జీవన సరళిలో ప్రధానంగా మారింది. గతంతో పోలిస్తే వైద్యులపై ఆధారపడే జనాభా పెరిగింది. శ్రమతగ్గడం, టెక్నాలజీ పెరిగి వృత్తిపరంగా ఒత్తిడి పెరగడం పౌష్టికాహార లోపం, ఆహారంలో మార్పులు ప్రధాన కారణం. వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలని గతంలో డబ్ల్యుహెచ్ఒ చెప్పింది. హలోపతి, హోమియోపతి, ఆయుర్వేదం లేదా ఆయుష్, యునాని ఇతర ప్రభుత్వం గుర్తించిన వైద్యం, వైద్యులు అందుబాటులో ఉన్నారు. ప్రపంచీకరణ తర్వాత ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తగ్గింది. ఫ్యామిలీ డాక్టర్ విధానం ఉండాలి. ఎవిడెన్స్ మెడిషన్ పద్ధతి అనేది వచ్చింది. ఒక డాక్టర్ దగ్గరకు రోగి వచ్చినప్పుడు పూర్వాపరాలు, జీవన శైలి తెలుసుకోవాలి. అది తగ్గింది. 90 శాతం మంచి వైద్యం అందిందే వైద్యులు వచ్చారు. వ్యాపార ధోరణి ఉన్నా రోగికి మేలు చేయాలనే చూస్తున్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పెరిగింది. ప్రభుత్వం దానిని కొనలేని స్థితిలో ఉంది. పెట్టుబడిదారులు కొంటున్నారు. రోబోటిక్ యంత్రాలు వచ్చాక ఆధిపత్య వైద్యం పెరిగింది. గతంలో సోషల్ ఓరియంటేషన్ పద్ధతి ఉండేది. సామాజిక దృక్పథం, ఛారిటీలతో నడిచే వైద్యకేంద్రాలకు గుర్తింపు పోయింది. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ వైద్యశాలలను పటిష్ట పరచాలి. ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ద్వారా ప్రివెంటివ్, ప్రమోషన్ గుండెకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలి. వెల్‌నెస్ సెంటర్స్ పద్ధతిని కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రధానంగా ఆరోగ్యానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి. ప్రయివేట్, కార్పొరేట్ వైపు ఆస్పత్రులు వెళ్లాయి. వైద్య ఖర్చులు పెరిగాయి. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రయివేట్ ఆస్పత్రులపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలి. ఫారిన్ తరహాలో రెఫరల్ సిస్టమ్‌ను తీసుకురావాలి. మందులు సామాన్యులకు ఉచితంగా ఇవ్వాలి. రోగనిరోధక చర్యలు చాలా ముఖ్యం. వచ్చిన రోగికి ప్రథమంగా చికిత్స చేయాలి. వైద్యం పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన పెంచాలి. డయాబెటిక్ మందుల ధరలు తగ్గించాలి. మూడు నెలలకు వచ్చే మందులకు రూ.2500 దాకా ధర ఉంది. వాటిని రూ.5 నుంచి 600లకు తగ్గించాలి. కర్నూలు జిల్లాలో 35 పీహెచ్సీ కేంద్రాలు, కోడుమూరు ఎమ్మిగనూరు పత్తికొండ మూడు కో లోకేటెడ్ కేంద్రాలు, జిల్లాలో అర్బన్ హెల్త్ కేంద్రాలు 28 వాటిలో కర్నూలు 18 ఆదోని ఆరు ఎమ్మిగనూరు నాలుగు. జిల్లాలోని పీహెచ్సీ కేంద్రాలలో మూడు వైద్యుల పోస్టులు, అర్బన్ హెల్త్ కేంద్రాలలో ఆరు వైద్యుల పోస్టులు ఖాళీలు ఉన్నాయి.

'బనకచర్ల' పేరుతో సాగునీటి ప్రాజెక్టుల నిర్లక్ష్యం



-డి.గౌస్ దేశాయి -సిపిఎం జిల్లా కార్యదర్శి

'విభజిత రాష్ట్రానికి తొలిసారిగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 2014 ఆగస్టు 15న కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాను. అని ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలకు వాగ్దానం చేశాడు.' నిజమేనేమో ఆగస్టు 15 లాంటి ముఖ్యమైన రోజు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని ప్రజలు నమ్మారు. ఆ ఐదు సంవత్సరాలకాలంలో ఆ రోజు తప్ప ఎప్పుడు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాటవరసకైనా మాట్లాడలేదు. 2019లో తిరిగి అధికారంలోకి రావడం కోసం ఈ జిల్లాకు చెందిన కోట్ల విజయభాస్కర రెడ్డి కుమారుడు సూర్యప్రకాష్ రెడ్డిని తన పార్టీలో చేర్పించుకొంటున్న సందర్భంగా ఐదేళ్లుగా ఏమి చేయని వ్యక్తి ఎన్నికల కోసం హడావుడిగా కోడుమూరులో ప్రాజెక్టుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఊసే ఎత్తలేదు. అందుకోసమే ఈ జిల్లా ప్రజలు బుద్ధిచెప్పారు. తిరిగి రెండవ సారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏడాది గడిచినా తాను గతంలో ఇచ్చిన వాగ్దానాన్ని మాట మాత్రం కూడా ప్రస్తావించకుండా ఈ జిల్లా ప్రజలు సాగునీటి ప్రాజెక్టులు మరిచిపోవడానికి అందని ద్రాక్షపండును (బనకచెర్లపేరుతో) చూపించి మరొకసారి రాయలసీమ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు కూత వేట దూరంలో ఉన్న నీటిని వినియోగించుకొని రూ.10 వేల కోట్ల కేటాయిస్తే జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అవ్వడానికి అవకాశం ఉన్నా దానికి సిద్ధపడని వ్యక్తి రూ.80 వేల కోట్లు ఖర్చుపెట్టి గోదావరి జలాలను తీసుకొచ్చి జిల్లాలోని భూములకు సాగునీరు అందిస్తాను అని చెబితే నమ్మాల్నా, చంద్రబాబు ఎవరి చెవ్వుల్లో పూలు పెడుతున్నారు.

ఆర్‌డిస్ కుడి కాలువ నిర్మాణం ఎందుకు ఆగింది?

రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ అనేది తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, ఎపిలోని కర్నూలు జిల్లా, కర్నాటకలోని రాయచూర్ జిల్లాలో తుంగభద్ర నదిపై ఉన్న ఒక సాగునీటి ప్రాజెక్టు. ఇది అంతర్ రాష్ట్ర బ్యారేజీ. 1956లోనే కర్నాటక రాష్ట్రంలో ఎడమవైపు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యింది. దాదాపు 70 సంవత్సరాలు గడుస్తున్నా కుడికాల్వ నిర్మాణం జరగలేదు. 2013లో 956 కృష్ణా జల వివాదాల ట్రిబునల్-2 కర్నూలు జిల్లాలో ఆర్‌డిఎస్ కుడికాల్వకు 4 టిఎంసి నీటిని కేటాయించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 1985.42 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. 2019 జనవరి 19లో అప్పటి టిడిపి ప్రభుత్వం జిఓ నంబరు-76ను జారి చేసింది. టెండర్లు కూడా పూర్తి చేసింది. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కోసిగి మండలం సాతనూరు వద్ద తుంగభద్ర నదికి ఆర్‌డిఎస్ ఆనకట్ట వద్ద హెడ్ స్లూయిస్ మాత్రమే కట్టారు. నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు ఆగిపోయాయి. 0.7 శాతం పనులు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాలకు సాగు, పలు గ్రామాలకు తాగునీరు అందుతుంది. ప్రాజెక్టులో భాగంగా కోసిగి, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు, గోనేగండ్ల మండలం చిన్నమరివీడు వద్ద రిజర్వాయర్లు నిర్మించాలి. ప్రతిపక్షంలో ఉండగా నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఈ ప్రాజెక్టు త్వరతగతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చినా పనులు మొదలు పెట్టలేదు. 2025-26 బడ్జెట్లో ప్రత్యేకంగా కేటాయింపులు లేవు. బడ్జెట్టులో నిధులు కేటాయించే బాధ్యత ఎవరిది? మాట ఇచ్చిన కూటమి నాయకులు నిధులు ఎందుకు కేటాయించలేక పోయారు?.

నిధులులేక ఆగిపోయిన వేదావతి ఎత్తిపోతల ప్రాజెక్టు

కర్నూలు జిల్లాలో ప్రజలు వలసల నివారణ కోసం ఉపయోగపడే ప్రాధాన్యత గల ప్రాజెక్టు వేదావతి ప్రాజెక్టు. వేదావతి ప్రాజక్టు ద్వారా 8.29 టిఎసిలు నీటిని వినియోగించుకొని మొలగవెల్లి, హాలహర్వి రెండు చోట్ల రిజర్వాయర్లు నిర్మిస్తే 21 కిలో మీటర్ల గ్రావిటి ద్వారా ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు, 195 గ్రామాలకు, 6 లక్షల మందికి తాగునీరు అందించవచ్చు. వేదావతి నది నుంచి స్టేజ్-1 పంప్ హౌస్, హంద్రీనీవా కాలువపై మద్దికెర సమీపంలో స్టేజ్ - 2 పంప్ హౌస్ నిర్మించి 8 టిఎంసిలు తీసుకోవాలని లక్ష్యం. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 4800 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,942. 80 కోట్లు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 2019లో ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2019 జనవరి 29న నాటి టిడిపి ప్రభుత్వం జిఓ నంబరు -77 జారీ చేసి టెండర్లు పూర్తి చేసింది. మెఘా కంపెనీ టెండర్లు పొందింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక వేదావతి నది నుంచి కొంత వరకు పైప్‌లైన్, హంద్రీనీవా కాలువపై స్టేజ్-2 పంప్ హౌస్ పనులు మొదలు పెట్టారు. దాదాపు 10.98 శాతం పూర్తి చేసి రూ.120 కోట్లు ఖర్చు చేస్తే వైసిపి హయాంలో కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించక పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ పూర్తికాని భూసేకరణ, మొదట రూ.350 కోట్లు ఖర్చుచేస్తే మొలగవెల్లి రిజర్వాయర్ పూర్తిచేస్తే 18వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. ప్రతిపక్షంలో ఉండగా.. కరువు, వలసలు నివారణకు మా ప్రభుత్వం రాగానే పనులు మొదలు పెడతామని ఆలూరు సభలో నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుతం సీఎం చంద్రబాబు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇప్పటికీ పనులు మొదలు కాలేదు. 2025-26 బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు లేవు. ఇది కూటమి ప్రభుత్వం తీరు.



గుండ్రేవుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్న నారాచంద్రబాబునాయుడు , జిల్లా అగ్రనేతలు (ఫైల్)

పాలకుల నిర్లక్ష్యంతో అడుగు ముందుకు పడని గుండ్రేవుల నిర్మాణం :

కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం, గుండ్రేవుల గ్రామం దగ్గర తుంగభద్ర నదిపై 20 టిఎంసిల సామర్థ్యంతో గుండ్రేవుల జలాశయం నిర్మించాలని లక్ష్యం. ఈ రిజర్వాయర్ నిర్మిస్తే కర్నూలు, కడప జిల్లాలలో సాగునీరు, తాగునీరు అందించడానికి ఉపయోగపడే ప్రాజెక్టు. దీనికి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 20 టిఎంసిల నిఖర జలాలను కేటాయించింది. ఈ ప్రాజెక్టు నిర్మించడానికి రూ.2,890 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఉమ్మడి ఎపి రాష్ట్రం చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సర్వే, డిపిఆర్ తయారి కోసం నిధులు.. ఉత్తర్వులు జారీ చేశారు. 2019 ఫిబ్రవరి 21న అప్పటి టిడిపి ప్రభుత్వం జిఓ నంబరు-154 జారీ చేసింది. కేసీ కెనాల్ నిఖర జలాలు 31.90 టిఎంసిలు నిల్వ చేసుకోవాలని.. ఈ జలాశయం అవసరమని రిటైర్డ్ ఇఇ సుబ్బారాయుడు ప్రతిపాదించారు. రాష్ట్ర విభజన తరువాత వచ్చిన టిడిపి ఐదేళ్లు పట్టించుకోలేదు. 2019 ఎన్నికల ముందు ఓట్ల కోసం హడావుడిగా జిఓ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అంతర్ రాష్ట్ర సమస్య అని పక్కన పెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు గూడూరు సభలో చంద్రబాబు, పాదయాత్రలో నారా లోకేష్ కూటమి ప్రభుత్వం రాగానే నిధులు కేటాయించి పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. 2025-26 బడ్జెట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం కొరకు నిధులు కేటాయించలేదు. నిధులు కేటాయించకుండా ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని జిల్లా ప్రజలైన ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకొని రావాలి.

హంద్రీనీవా పత్తికొండ జలాశయం కుడి, యడమ కాల్వలు:

హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్నది హక్కు. పత్తికొండ (పందికోన) జలాశయం నుంచి కుడి ఎడమ కాలువ కింద పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 65 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. కాల్వలు, పిల్ల కాల్వల పనులు అసంపూర్తిగా ఉండడంతో 20 వేల ఎకరాలకు కూడా నీరు ఇవ్వడం లేదు. రూ.208 కోట్లు ఇస్తే అదనంగా 45 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. నాడు వైసిపి నేడు టిడిపి కూటమి ప్రభుత్వాలు ఒక్క పైసా ఇవ్వలేదు. చిత్తూరు జిల్లా కుప్పంకు కృష్ణా జలాలు తీసుకువెళ్లాలని రూ.3,500 కోట్లతో విస్తరణ, లైనింగ్ పనులు చేపట్టారు తప్ప కరువు నివారించే పత్తికొండ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలు పూర్తికి ఒక్క పైసా ఇవ్వలేదు. విస్తరణ పనుల్లో భాగంగా 18 తూములు ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా రైతులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పత్తికొండ దేవనకొండ మండలాల్లో పిల్ల కాల్వల నిర్మాణం లేకపోవడంతో నీళ్ళు ఉన్నా వినియోగించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం పిల్ల కాల్వల నిర్మాణాన్ని చేపాట్టాలి. కర్నూలు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి బలమైన ప్రజా ఉద్యమం రావాల్సిన అవసరం ఉన్నది.

మైపర్‌లో చేరి మీ కెరీర్‌ను నిర్మించుకోండి

ప్రజాశక్తి తో మైపర్ చైర్మన్ ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నడిబొడ్డున హాస్పిటల్స్‌కు అతి దగ్గరలో ఉన్న ఏకైక ఫార్మసీ కాలేజీ మైపర్ అని సంస్థ చైర్మన్ ఆదిమూలపు సతీష్ తెలిపారు. ప్రజాశక్తితో జరిగిన ఇంటర్వ్యూలో కాలేజీ ప్రత్యేకతలను వైద్యరంగంలో కెరియర్‌ను ప్రారంభించాలనుకుంటున్న యువతకు అవగాహన కల్పించారు.

కాలేజీలో విద్యార్థులకు ఎలాంటి మౌలిక సదుపాయాలను అందిస్తున్నారు?

సతీష్: రెండు ఎకరాలవిస్తీర్ణంలో ఐదుఫ్లోర్ల బిల్డింగుతో ,విశాలవంతమైన గదులు , గాలి వెలుతురు బాగా తగిలే విధంగా తరగతి గదుల నిర్మాణం వుంది. విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నాం. ప్రత్యేకమైన టుటోరియల్ రూమ్ సౌకర్యంతో, స్మార్ట్ క్లాస్ రూమ్స్‌తో, ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ల్యాబ్‌లను ఏర్పాటు చేశాం. విశాలవంతమైన ప్లేగ్రౌండ్‌తో, ఫార్మ్ డి, క్లినికల్ ఫార్మసీ ట్రైనింగ్‌తో పాటు నాప్లెక్స్ పరీక్షకు శిక్షణ ఇస్తున్నాం. లైబ్రరీలో మూడు వేలకుపైగా వాల్యూమ్స్‌ను అందిస్తున్నాం. 100శాతం ప్లేస్మెంట్స్‌ను సాధిస్తున్న ఏకైక ఫార్మసీ కళాశాల మైపర్.



కాలేజ్ లో కోర్సులు ఎన్ని వాటి సీట్లు ఎన్ని?

సతీష్: బి ఫార్మసీకి 110 సీట్లు ,ఎం ఫార్మసీకి 15 సీట్లు , డాక్టర్ ఆఫ్ ఫార్మసీకి 30 సీట్లు ఉన్నాయి.

ఎంతమంది అనుభవజ్ఞులైన అధ్యాపకులున్నారు?

సతీష్: మా దగ్గర పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరూ దాదాపుగా 15 సంవత్సరాల అనుభవం ఉన్నవారే ఉన్నారు. ఐదుగురు లెక్చరర్లు పిహెచ్‌డి చేసిన వారున్నారు. కొంతమంది డాక్టరేట్ పొందిన లెక్చరర్స్ కూడా ఉన్నారు.




విద్యార్థులకు ఎలాంటి ల్యాబ్ సౌకర్యాలు కలవు?

సతీష్: సుటెక్స్ , కెమిస్ట్రీ,అనాలసిస్, కాగ్నెస్సీ, మైక్రో బయాలజీ ,బయోటెక్నాలజీ, మెకానికల్,సెంట్రల్ ఇన్స్ట్రుమెంటేషన్, సోషల్ ప్రివెంటివ్ ల్యాబ్ లు ఉన్నాయి.

కాలేజీ విద్యార్థులకు ఏ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నాయి?

సతీష్: మా కాలేజ్ ప్లేస్మెంట్ డ్రైవ్‌కు ఒమేగా , కోరో హెల్త్ , ఎజిఎస్, ఆప్టిమ్ ,బయోలాజికల్ ఈ, అరబిందో ,దివిస్ , హెటిరో వంటి దిగ్గజ సంస్థలు వస్తుంటాయి.



అనేక ఒడిదుడుకుల మధ్య పత్రిక నిలబడింది

కొలిమి వెంకటేష్, టిడిపి సీనియర్ నాయకులు ఆదోని

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కరోనా సమయంలో కూడా అనేక ఇబ్బందులను ఓర్చి నిలబడిన పత్రిక ప్రజాశక్తి. ప్రశ్నించే గొంతుకగా నిలబడిన పత్రిక. ప్రజలు సహకారంతో 45 ఏళ్లు పత్రిక నిలబడటం గర్వంగా భావిస్తున్నాం. పత్రిక అంటే కేవలం ఉన్నది ఉన్నట్లుగా రాయడంతో పాటు ప్రశ్నించే గొంతుకగా ఉంటూ ప్రజలు సమస్యలను పాలకులు దృష్టికి తీసుకెళ్లి ప్రయత్నం చేస్తుంది.

నిజాలు రాసే పత్రికలో ప్రజాశక్తిదే అగ్రస్థానం

మాజీ ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి
ప్రజాశక్తి-ఆదోనిరూరల్

నిజాలు, సమాజంలో ఉన్నది ఉన్నట్లుగా రాసే పత్రికలో ప్రజాశక్తి దే అగ్రస్థానం. ఒక భావజాలంతో ఏర్పడిన పత్రిక ప్రజాశక్తి .సమాజంలో ఎన్ని మార్పు వచ్చినా ఆశయం కోసం ఏర్పడిన పత్రిక ప్రజాశక్తి .పత్రిక ఏ భావజాలంతో,ఏ విలువలతో ఏర్పడిందో దానిని చివరి వరకు తీసుకెళ్ళాల్సిన బాధ్యత విలేకరులపై ఉంది. వాస్తవాన్ని వాస్తవంగా రాసినప్పుడు నిజమైన విలువ ఉంటుంది. అది ప్రజాశక్తికే సాధ్యం. పాలకులు చేసే తప్పులు ఎత్తిచూపడం వలన వాటిని సరిద్దిద్దుకునే అవకాశం ఉంటుంది. నిజాలు రాసే పత్రికలో ప్రజాశక్తిది అగ్రస్థానం. మరింత అభివృద్ధి పథంలో నడవాలి.





45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

డాక్టర్ మధుసూదన్ ఎమ్మెల్సీ

నేడు సాంకేతికంగా వృద్ధి చెందుతున్న కాలంలో పత్రికలకు కొంత ఆదరణ తగ్గినప్పటికీ ప్రజలు వాణి వినిపించడంతో ప్రజాశక్తి ముఖ్యపాత్ర పోషిస్తుంది. పత్రిక నడపడం,వార్తలు రాయడం అనేక సవాళ్లతో కూడుకున్నది. వాటిని ఎదుర్కొని ప్రజాశక్తి ముందుకు సాగుతుంది. ప్రజా సమస్యలు పరిష్కారం చేయించడంలో ప్రజాశక్తి ముందుంది. ప్రజాశక్తి కి ఎప్పుడు అండదండగా ఉంటాం.



లాభాపేక్షతో నడిపే పత్రిక కాదు

శ్రీనివాస్ ఆచారి, టిడిపి మండగిరి ఇంచార్జి

రైతులు, దళితులు, గిరిజనులు, పేదలు, కార్మికులు సమస్యలు ప్రభుత్వాలు దృష్టికి తీసుకొచ్చే పత్రిక ప్రజాశక్తి. అట్టడకు ప్రజలు తరపునా నిలబడే పత్రిక, వారి సమస్యలను వెలుగులోకి తీసుకొచ్చే పత్రిక ప్రజాశక్తి. ఇతర పత్రికల కంటే నిబద్ధతో పని చేసే పత్రిక ప్రజాశక్తి. ప్రజలు సహకారంతో నడుస్తోంది. మరింత ఎదుగుదలకు అందరు సహకరించాలి.



ప్రజాశక్తి ఒక దిక్సూచి

డిసి.వెంకటేష్,ఎగ్జిక్యూటివ్ ఇంజనీరింగ్ పంచాయతీరాజ్ ఆదోని

ప్రజాస్వామ్య వాదులు,ప్రజలు సహకారం ఉంటూ ఒక దిక్సూచిగా నిలబడుతుంది. ఏదైతే ప్రజాశక్తి లక్ష్యంతో పని చేస్తుందో ఆ కృషిని మరింత ముందుకు తీసుకెళ్లాలి. ప్రజల పక్షాన పని చేసే పత్రికలలో ప్రజాశక్తిది అగ్రభాగం.

వార్షికోత్సవ శుభాకాంక్షలు


ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
45వ వార్షికోత్సవ ప్రత్యేక అనుబంధం - కర్నూలు
శుక్రవారం 15, ఆగస్టు 2025
పేజీలు : 08

45 ఏళ్ల ప్రజాశక్తి ప్రస్థానం

ప్రజాశక్తి - కర్నూలు ప్రత్యేక ప్రతినిధి

దోపిడీ రహిత సమసమాజ నిర్మాణానికి 'ప్రతి అక్షరం... ప్రజల పక్షం' అన్న నినాదంతో నడుస్తున్న ప్రజాశక్తి దినపత్రికలోని ప్రతి అక్షరం ప్రజల పక్షంగానే ఉంటోంది. ప్రస్తుతం మన చేతుల్లో ఉన్న ప్రజాశక్తి దినపత్రిక 45 ఏళ్ల క్రితం పురుడు పోసుకున్నది. ప్రజాశక్తి పత్రిక జాతీయోద్యమ కాలం నుంచే వెలువడుతోంది. జాతీయోద్యమ కాలంలోనే 1942లో కమ్యూనిస్టు పార్టీ అధికార పత్రికగా మద్రాసులో మొదటిసారి ఆవిర్భవించింది. 1945 నుంచి విజయవాడ కేంద్రంగా ప్రజాశక్తి మొదలయింది. జాతీయోద్యమ నాయకులకు ప్రజాశక్తి పత్రిక కరదీపికగా మారడంతో బ్రిటీష్ హయాంలో నిషేధానికి గురైంది. ఈ పత్రిక స్వాతంత్ర్యం వచ్చాక 1948లోనూ నిషేధానికి గురైంది. తెలంగాణ విముక్తి కోసం ప్రజాశక్తి నిర్వహించిన పాత్రపై అప్పటి పాలకులు తట్టుకోలేక నిషేధానికి గురి చేశారు. 1969లో వారపత్రికగా తిరిగి ప్రజాశక్తి పునఃప్రారంభ మైంది. ఆ తర్వాత 1981 ఆగస్టు 1 నుంచి దినపత్రికగా రూపుదిద్దుకొని దాదాపు 4 దశాబ్దాలకు పైగా శ్రామికవర్గానికి, పీడిత, తాడితులకు, అభివృద్ధి కాముకులకు, అభ్యుదయ వాదులకు కరదీపికగా ప్రజాశక్తి కొనసాగుతోంది. భూ పోరాటమైనా, వ్యవసాయ కార్మికుల కూలి పోరాటాలైనా, అన్నదాతల ఆకలి పోరాటాలకైనా, ఉద్యోగ, ఉపాధ్యాయుల హక్కుల కోసమైనా ప్రజాశక్తి 'నేనున్నాన'ంటూ వారికి అండగా నిలుస్తోంది. ప్రపంచీకరణ నేపథ్యంలో ప్రజలు, కష్టజీవులు పడే ఇబ్బందులను ఇతర పత్రికలు పక్కదోవ పట్టించే ప్రయత్నం చేసినా వాస్తవాలను ప్రతిబింబించేలా ప్రజాశక్తి

వార్త 3లో


ప్రజాశక్తి విజయవాడ ఎడిషన్ ప్రారంభ సభలో మాట్లాడుతున్న పుచ్చలపల్లి సుందరయ్య

జిల్లా అభివృద్ధే ప్రధాన ధ్యేయం

- ఓర్వకల్లులో రూ.2 వేల కోట్లతో ఇండస్ట్రియల్ నోడ్
- వేదవతి, ఆర్‌డిఎస్ నిర్మాణానికి ఉత్తర్వులు
- ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద రూ.120 కోట్లతో రోడ్లు
- ప్రజాశక్తితో కలెక్టర్ పి.రంజిత్ బాషా

కర్నూలు జిల్లా అభివృద్ధే ప్రధాన ధ్యేయమని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఓర్వకల్లులో రూ.2 వేల కోట్లతో ఇండస్ట్రియల్ నోడ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేదవతి, ఆర్‌డిఎస్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాలో ఎన్‌ఆర్‌ఇజిఎస్ కింద రూ.120 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

వార్త 2లో



జిల్లా అభివృద్ధే ప్రధాన ధ్యేయం

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి/కలెక్టరేట్

కర్నూలు జిల్లా అభివృద్ధే ప్రధాన ధ్యేయమని కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. ఓర్వకల్లులో రూ.2వేల కోట్లతో ఇండస్ట్రియల్ నోడ్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. వేదవతి, ఆర్‌డిఎస్ నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. జిల్లాలో ఎన్‌ఆర్ఇజిఎస్ కింద రూ.120 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టామని వివరించారు. ప్రజాశక్తితో ఆయన ముఖాముఖిగా మాట్లాడారు...

జిల్లాలో ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారు..?

కలెక్టర్ : జిల్లాలో ఎన్‌ఆర్ఇజిఎస్ కింద రూ.120 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. ఇప్పటికే కొన్ని పూర్తయ్యాయి. రాష్ట్రంలోనే మొదటి స్థానంలో ఉన్నాం. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకూ రోడ్లు లేని గ్రామాల్లో రూ.12 కోట్లతో రోడ్లు వేశాం. ప్రభుత్వ పాఠశాలల్లో వర్చువల్ క్లాస్ రూములు ఏర్పాటు చేసి విద్యాబోధన సాగుతోంది. విద్యార్థులకు సివిల్స్ పరీక్షలకు ఉచిత శిక్షణ ఇస్తున్నాం. ఎస్సీ సంక్షేమ హాస్టళ్లలో రూ.8 కోట్లతో మరమ్మతు పనులు చేపట్టాం. 80 శాతం పూర్తయ్యాయి. బిసి సంక్షేమ హాస్టళ్లలో రూ.1.5 కోట్లతో మరమ్మతు పనులు చేశాం. కర్నూలు జిజిహెచ్‌లో ఐసిఐసిఐ బ్యాంక్ ద్వారా ఎన్‌ఆర్ఐ మెషిన్ కోసం రిక్వెస్ట్ చేశాం. పవర్ గ్రిడ్ సహకారంతో జిజిహెచ్‌లో అటెండ్లకు విశ్రమ్ శాల పేరుతో వసతి భవనం నిర్మించనున్నాం. ఒక ఎకరాలో 150 పడకలతో వసతులు కల్పించనున్నారు. గ్రీన్‌కో కూడా రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చింది. ఆస్పిరేషన్ బ్లాక్ కింద మద్దికెర, చిప్పగిరి మండలాలు దేశంలోనే టాప్‌గా నిలిచాయి. రూ.4 కోట్లు నిధులు కేటాయించారు.

జిల్లాను పారిశ్రామికంగా ఎలా అభివృద్ధి చేయనున్నారు?

కలెక్టర్ : ఓర్వకల్లులో రూ.2వేల కోట్లతో ఇండస్ట్రియల్ నోడ్ అభివృద్ధి చేయనున్నాం. టెండర్లు కూడా ఫైనల్ అయ్యాయి. ఎపిఐఐసి ద్వారా ఆ పనులు చేస్తున్నాం. 10 వేల ఎకరాలు ఎపిఐఐసి ద్వారా అభివృద్ధి చేసి పరిశ్రమలకు కేటాయింపులు చేస్తున్నాం. 6 వేల మందికి ఉద్యోగాలు రానున్నాయి. ఇప్పటికే జైరాజ్ ఇస్పాత్ రెడీగా ఉంది. 300 ఎకరాల్లో డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయనున్నాం. వీటితో పాటు పత్తికొండలో రూ.11 కోట్లతో టమోటా ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేస్తున్నాం. డిసెంబర్‌కు దాన్ని పూర్తి చేయనున్నాం.

సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారు..?

కలెక్టర్ : జిల్లాలో వేదవతి, ఆర్‌డిఎస్ ప్రాజెక్టులను తిరిగి నిర్మాణం చేపట్టేందుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. అంతర్ రాష్ట్ర ప్రాజెక్టులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయి. గుండ్రేవుల కూడా పరిశీలనలో ఉంది.

జిల్లాలోని యూనివర్సిటీల అభివృద్ధికి చర్యలేమైనా తీసుకున్నారా..?

కలెక్టర్ : ప్రస్తుతం ఉన్న భవనాల్లో యూనివర్సిటీలు కొనసాగుతున్నాయి. క్లస్టర్ యూనివర్సిటీ నిర్మాణానికి జగన్నాథగట్టు వద్ద స్థలం ఇచ్చాం. భవనాల నిర్మాణం జరుగుతోంది. ఇంకా రూ.60 కోట్ల దాకా అవసరం ఉంది. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. ట్రిపుల్ ఐటిడిఎం ఇప్పటికే అయిపోయింది. ప్రహరీగోడ మాత్రం కొంత పెండింగ్ ఉంది.

జిల్లాలో పి-4 కార్యక్రమం ఎలా సాగుతోంది..?

కలెక్టర్ : పి-4 కార్యక్రమం కింద 64 వేల కుటుంబాలను గుర్తించాం. ఇప్పటికే 30 వేల కుటుంబాల నమోదు పూర్తయింది. మిగతా కుటుంబాలను కూడా పూర్తి చేస్తాం. పి-4 కింద ఒక రైతుకు రూ.2 లక్షల ఆర్థిక సాయం అందించాం. స్పోర్ట్స్ స్టేడియం అభివృద్ధి చేస్తున్నాం. మరో రూ.10 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాం.

గ్రీవెన్స్‌లో సమస్యలు పరిష్కారం కావడం లేదన్న విమర్శలు వస్తున్నాయి. మీరేమంటారు..?

కలెక్టర్ : రెవెన్యూలో రికార్డుల అప్‌గ్రేడేషన్ చేశారు. ఎక్కువగా భూమికి, కొలతలకు తేడాలు ఉంటున్నాయి. అలాంటి ఫిర్యాదులు ఎక్కువగా ఉంటున్నాయి. జాయింట్ ఎల్‌పిఎం సమస్యలు కూడా ఉంటున్నాయి. జాయింట్ ఎల్‌పిఎం డ్రైవ్ పెట్టుకున్నాం. సివిల్ సమస్యలైనా అన్నదమ్ముల భూ సమస్యలు, కుటుంబ సభ్యుల సమస్యలు కూడా ఎక్కువగా ఉంటున్నాయి. అవి సివిల్ కోర్టులో తేల్చుకోవాల్సి ఉంటుంది. సాధ్యమైనంత వరకూ అన్నిటినీ పరిష్కరించేందుకే చర్యలు తీసుకుంటున్నాం.

జిల్లా విజన్ 2047 ప్లాన్ ఎలా ఉంది..?

కలెక్టర్ : విజన్ 2047లో భాగంగా 2047 ప్లాన్‌తో పాటు ఐదు సంవత్సరాల ప్రణాళిక కూడా సిద్ధం చేశాం. జిల్లా ఆర్థికాభివృద్ధి రూ.47,514 కోట్ల నుంచి రూ.95,567 కోట్లకు పెరిగేలా ప్రణాళిక రూపొందించాం. తలసరి ఆదాయం రూ.1.74 లక్షల నుంచి రూ.3.51 లక్షలకు పెరగాలి. మొదటి సంవత్సరం లక్ష్యాన్ని అచీవ్ అవుతాం. 15 శాతం అభివృద్ధి సాధిస్తాం.

ట్రాఫిక్ నియంత్రణపై చర్యలు వేగం

- ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ ఫ్రీ, లెఫ్ట్ ఫ్రీ ఏర్పాట్లు - ట్రాఫిక్ సిఐ ఎస్. మనసురుద్దీన్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్



కర్నూలు నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నగర ప్రజలను ఇది వరకు ఇబ్బందులకు గురి చేస్తూ వస్తోంది. ఇటీవల జిల్లా పోలీసు యంత్రాంగం ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలను వేగం చేసింది. ఇందులో భాగంగా నగరంలో ఉన్న ట్రాఫిక్ సమస్య కేంద్రాలను ప్రాథమికంగా గుర్తించి వాటి పరిష్కారానికి ప్రణాళికలను రచించింది. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు ట్రాఫిక్ పోలీసులు ట్రాఫిక్ నియంత్రణ చర్యలను వేగవంతం చేశారు. ముఖ్యంగా కర్నూల్ ట్రాఫిక్ సిఐ ఎస్. మనసురుద్దీన్ ఆధ్వర్యంలో ఈ పనులన్నీ చక చక జరిగిపోతున్నాయి. ఇందులో భాగంగా నగరంలో ప్రధానంగా రాజ్ విహార్, బంగారుపేట, బళ్లారి చౌరస్తా, గాయత్రీ ఎస్టేట్, గణేష్ నిమజ్జనోత్సవ కేంద్రం, కోట్ల విజయభాస్కర్ రెడ్డి సర్కిల్, అమ్మ హాస్పిటల్, బిర్లా గేటు సర్కిల్ తోపాటు మొత్తం 30 పాయింట్లలో లెఫ్ట్ ఫ్రీ, ట్రాఫిక్ ఫ్రీ వేస్ ను ఏర్పాటుచేసి రద్దీని క్రమబద్ధీకరించారు. పై కూడళ్లలో సిగ్నల్ సిస్టంను మెరుగుపరిచారు. మరో 10 కూడళ్లలో ట్రాఫిక్ నిబంధనల గురించి, జరిమానాల గురించి ప్రజలను చైతన్యపరిచేలా మైక్ అనౌన్స్మెంట్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎల్ఈడి స్క్రీన్లు ద్వారా ట్రాఫిక్ అవేర్నెస్ను పెంపొందిస్తున్నారు. అంతేకాకుండా, వివిధ పాఠశాలలు కళాశాలలో అవగాహన సదస్సులను నిర్వహిస్తున్నారు. పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నారు. ఇవే కాకుండా నిబంధనలను అతిక్రమించిన వారికి జరిమానాల రూపంలో హెచ్చరికలు శిక్షలు విధిస్తున్నారు. ముఖ్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ను నియంత్రించేందుకు ప్రత్యేక డ్రైవ్ ల ద్వారా మద్యం సేవించి వాహనం నడిపే వాహనదారులను గుర్తించి కేసులు నమోదు చేస్తున్నారు. అంతేకాకుండా నగరంలో ట్రాఫిక్ సమస్యను గుర్తించే దిశగా డ్రోన్ సాంకేతికతను కూడా వినియోగిస్తున్నారు. ఏది ఏమైనా కర్నూల్ నగరంలో ట్రాఫిక్ సమస్యలను నియంత్రించడానికి ట్రాఫిక్ పోలీసులు చేపడుతున్న కార్యక్రమాల పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నగరంలో ఎక్కడ ట్రాఫిక్ సమస్య ఎదురైనా సమస్యను పరిష్కరించుకునే దిశగా ట్రాఫిక్ మిత్ర వాట్సప్ నెంబర్ 777787772ను ఏర్పాటు చేశాం. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్నట్లు గుర్తించినట్లయితే ఫోటోలు గాని వీడియోలు గాని తీసి ఈ నెంబర్కు వాట్స్ అప్ చేయాలి. అలాంటి వారిపై చర్యలు తీసుకుంటాం. సమాచారం తెలియజేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతాం. నగర ప్రజలు దీన్ని వినియోగించుకోవాలి.

వైద్య రంగంపై సమగ్ర సమీక్ష అవసరం

- ప్రజారోగ్య వేదిక నాయకులు బిఎల్ఎన్.ప్రసాద్‌శర్మ



ప్రజాశక్తి - ప్రత్యేక ప్రనిధి కర్నూలు

'వైద్యం సామాన్యునికి అందుబాటులో ఉండాలి. పెరిగిన టెక్నాలజీ దృష్ట్యా అధునాతన సాంకేతిక పరికరాలను ప్రభుత్వ ఆస్తుతులతో ప్రభుత్వమే కొని ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్యామిలీ డాక్టర్ విధానం, కేంద్రం ప్రభుత్వ తెచ్చిన వెల్‌సెంటర్స్ పద్ధతిని పటిష్టంగా అమలు చేయాలి. ఫారిన్ తరహాలో రెఫరల్ సిస్టమ్ రావాలి. వైద్యం పట్ల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి. అన్నింటిని మించి వైద్య రంగంపై సమగ్ర సమీక్ష చేయాలి. ఇవన్ని అమలు కావాలంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్యానికి బడ్జెట్‌లో తగినన్ని నిధులు కేటాయించాలి.' అని కర్నూలు ప్రజారోగ్య వేదిక నాయకులు బిఎల్ఎన్.ప్రసాద్‌శర్మ పేర్కొన్నారు. ఆయన మాటల్లో...

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటున్నాయి. ప్రధానంగా మందులు ఉండటం లేదు. సిబ్బంది నియామకాల్లేవు. సీజనల్ వ్యాధులు బాగా పెరుగుతున్నాయి. తగిన మందులు లేవు. వైద్యులు, నర్సులు, సబ్‌స్టాఫ్ చేస్తున్న కృషికి సపోర్టుగా మందులు, పరికరాలు అందుబాటులో ఉంచాలి. బీపీ ఆపరేటర్లు, ఇసిజి మిషన్లు లేవు. ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో వైద్యం చేసే వారి నుంచి పైకి రెఫర్ చేసే సిస్టమ్ సరిగ్గా లేదు. మొబైల్, సూపర్ స్పెషాలిటీ సౌకర్యం కల్పించాలి. విజిట్స్ పెట్టాలి. ప్రత్యేక క్లీనిక్ నడపాలి. నెలకు ఒక సారి సర్జన్, ఫిజిషియన్ విజిట్ చేయాలి. ఇలాంటి స్థాయి వైద్యులు లేని చోట తప్పక నియమించాలి. జిల్లాలో రక్తహీనత పెరిగింది. ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలి. మహిళలకు ప్రత్యేకించి రాపిడ్ టెస్టులు చేపించాలి. రక్తంలో హిమోగ్లోబిన్ సరైన స్థాయిలో ఉండేలా చూడాలి. ప్రభుత్వ వైద్యం బలోపేతానికి రిటైర్డ్ వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి. కలెక్టర్లు, నిష్ణాతులైన వైద్యులతో కమిటీ ఏర్పాటు చేయాలి. ప్రభుత్వ వైద్యశాలలో ఎమర్జెన్సీ, క్యాజువాలిటీలో ఐదు రకాల సౌకర్యాలు ఉండాలి. సర్జికల్, మెడికల్, గైనిక్, సూపర్ స్పెషాలిటీ సౌకర్యాలతో పాటు డిఎం స్థాయి వైద్యాధికారి పర్యవేక్షణ ఉండాలి. కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో పడకలకు తగిన సిబ్బంది లేరు. ప్రధానంగా ఎమర్జెన్సీలో యుద్ధప్రాతిపదికన సౌకర్యాలు కల్పించాలి. తమిళనాడు, కేరళ తరహాలో మారుమూల ప్రాంతాలకు కూడా వైద్యం అందించేలా యంత్రాంగం ఉండాలి. ప్రభుత్వాలు మారినప్పుడల్లా వైద్యరంగంలో మార్పులు రాకూడదు. స్థిరమైన విధానం ఉండాలి. టిబి వ్యాధిగ్రస్తులు పెరుగుతున్నారు. పౌష్టికాహార లోపం, ఆ జబ్బు వచ్చిన వారిపై సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల తగ్గడం లేదు. ప్రయివేటు వైద్యశాలలో ఆరోగ్యశ్రీ సేవలు బాగునప్పటికీ ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో అవినీతి పెరిగింది. దానిని అరికట్టాలి. ప్రభుత్వం కంటి వైద్యంపై ప్రత్యేక క్యాంపులు నిర్వహించాలి. హిమోఫిలియా మందులు అందుబాటులో ఉంచాలి. వలసలు వెళ్లే వారి దీర్ఘకాలిక వ్యాధులను గుర్తించి వారికి మందులు అందించాలి. మారిన కాలంలో గుండె జబ్బులు, బీపీ, షుగర్ లాంటి జబ్బులు దరిచేరకుండా ఉండాలంటే వ్యాయామం, పౌష్టికాహారం, రోగ నివారణ చర్యల మీద అవగాహన పెంచుకోవాలి. వైద్యం కంటే ముందస్తు చర్యలు తీసుకోవడం ఉత్తమం. ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు పౌష్టికాహార వస్తువులను పంపిణీ చేయాలి.

వైద్యం మానవుని జీవన సరళీలో ప్రధానంగా మారింది. గతంతో పోలిస్తే వైద్యులపై ఆధారపడే జనాభా పెరిగింది. శ్రమతగ్గడం, టెక్నాలజీ పెరిగి వృత్తిపరంగా ఒత్తిడి పెరగడం పౌష్టికాహార లోపం, ఆహారంలో మార్పులు ప్రధాన కారణం. వెయ్యి మందికి ఒక డాక్టర్ ఉండాలని గతంలో డబ్ల్యుహెచ్ఒ చెప్పింది. హలోపతి, హోమియోపతి, ఆయుర్వేదం లేదా ఆయుష్, యునాని ఇతర ప్రభుత్వం గుర్తించిన వైద్యం, వైద్యులు అందుబాటులో ఉన్నారు. ప్రపంచీకరణ తర్వాత ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ తగ్గింది. ఫ్యామిలీ డాక్టర్ విధానం ఉండాలి. ఎవిడెన్స్ మెడిషన్ పద్ధతి అనేది వచ్చింది. ఒక డాక్టర్ దగ్గరకు రోగి వచ్చినప్పుడు పూర్వాపరాలు, జీవన శైలి తెలుసుకోవాలి. అది తగ్గింది. 90 శాతం మంచి వైద్యం అందించే వైద్యులు వచ్చారు. వ్యాపార ధోరణి ఉన్నా రోగికి మేలు చేయాలనే చూస్తున్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ పెరిగింది. ప్రభుత్వం దానిని కొనలేని స్థితిలో ఉంది. పెట్టుబడిదారులు కొంటున్నారు. రోబోటిక్ యంత్రాలు వచ్చాక ఆధిపత్య వైద్యం పెరిగింది. గతంలో సోషల్ ఓరియంటేషన్ పద్ధతి ఉండేది. సామాజిక దృక్పథం, ఛారిటీలతో నడిచే వైద్యకేంద్రాలకు గుర్తింపు పోయింది. ప్రభుత్వం ఆధునిక టెక్నాలజీని ఉపయోగించాలి. ప్రభుత్వ వైద్యశాలలను పటిష్ట పరచాలి. ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్ ద్వారా ప్రివెంటివ్, ప్రమోషన్ గుండెకు సంబంధించిన జాగ్రత్తలు తీసుకోవాలి. వెల్‌నెస్ సెంటర్స్ పద్ధతిని కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రధానంగా ఆరోగ్యానికి బడ్జెట్‌లో నిధులు పెంచాలి. ప్రయివేట్, కార్పొరేట్ వైపు ఆస్పత్రులు వెళ్లాయి. వైద్య ఖర్చులు పెరిగాయి. భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉంది. ప్రయివేట్ ఆస్పత్రులపై ప్రభుత్వ పర్యవేక్షణ ఉండాలి. ఫారిన్ తరహాలో రెఫరల్ సిస్టమ్‌ను తీసుకురావాలి. మందులు సామాన్యులకు ఉచితంగా ఇవ్వాలి. రోగనిరోధక చర్యలు చాలా ముఖ్యం. వచ్చిన రోగికి ప్రథమంగా చికిత్స చేయాలి. వైద్యం పట్ల ప్రజలకు విస్తృతంగా అవగాహన పెంచాలి. డయాబెటిక్ మందుల ధరలు తగ్గించాలి. మూడు నెలలకు వచ్చే మందులకు రూ.2500 దాకా ధర ఉంది. వాటిని రూ.5 నుంచి 600లకు తగ్గించాలి. కర్నూలు జిల్లాలో 35 పీహెచ్సీ కేంద్రాలు, కోడుమూరు ఎమ్మిగనూరు పత్తికొండ మూడు కో లోకేటెడ్ కేంద్రాలు, జిల్లాలో అర్బన్ హెల్త్ కేంద్రాలు 28 వాటిలో కర్నూలు 18 ఆదోని ఆరు ఎమ్మిగనూరు నాలుగు. జిల్లాలోని పీహెచ్సీ కేంద్రాలలో మూడు వైద్యుల పోస్టులు, అర్బన్ హెల్త్ కేంద్రాలలో ఆరు వైద్యుల పోస్టులు ఖాళీలు ఉన్నాయి.

45 ఏళ్ల ప్రజాశక్తి ప్రస్థానం

మొదటి పేజీ తరువాయి...

ముందు వరుసలో నిలుస్తోంది. ఆయా వర్గాల ప్రజల మన్ననలతో ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందుతోంది. 1981లో మొదలైన ఈ పత్రిక రాష్ట్రవ్యాప్తంగా 10 ఎడిషన్లతో మిగతా పత్రికలకు ధీటుగా పోటీలో నిలబడింది. కర్నూలు జిల్లాలో సమస్యలు, ప్రజా సమస్యలు వెలికితీయడం, ప్రజా పోరాటాలను రూపొందించడంలో ప్రజాశక్తి తనదైన పాత్ర పోషించింది. 1998లో మొదటిసారి కర్నూలులో ప్రాంతీయ కార్యాలయం ఏర్పాటు చేశారు. విజయవాడ ప్రచురణ కేంద్రంగా ఉండే ఈ ప్రాంతీయ కార్యాలయానికి కర్నూలు జిల్లాతోపాటు అనంతపురం, కడప జిల్లాల వార్తలు వచ్చేవి. 2003లో కర్నూలులోనే ఎడిషన్ ప్రారంభమై స్థానిక వార్తలకు, స్థానిక ఉద్యమాలకు ప్రాధాన్యమిచ్చేలా 8 పేజీలతో జిల్లా ప్రత్యేక సంచికను తీసుకొచ్చింది. కర్నూలు, మహబూబ్‌నగర్, అనంతపురం జిల్లాలకు కర్నూలులో ఉండే ప్రచురణ కేంద్రం ద్వారానే ప్రజాశక్తి దినపత్రికలు వెళ్లేవి. 2014లో రాష్ట్ర విభజన నేపథ్యంలో తెలంగాణలో ప్రజాశక్తి స్థానంలో 'నవతెలంగాణ' ఏర్పడడంతో కర్నూలులో ఉన్న ప్రజాశక్తి ప్రచురణ కేంద్రం అనంతపురం, కర్నూలు జిల్లాలకు పత్రికలను పంపేది. అన్ని వర్గాల ప్రజల అండతో విస్తరణలో తనదైన ముద్ర వేసుకున్న ప్రజాశక్తి 2017లో అనంతపురంలో కూడా ప్రచురణ కేంద్రం ఏర్పాటు కావడంతో ప్రస్తుతం కర్నూలులో ఉన్న ప్రచురణ కేంద్రం కర్నూలు జిల్లాకు ప్రచురణ కేంద్రంగా మారింది. ఉద్యోగులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులు, వృత్తిదారులు, యువజనులు, మహిళలు ఇలా అన్ని వర్గాలకూ ప్రత్యామ్నాయ మీడియాగా ప్రజాశక్తి నిలుస్తోంది. గతంలో కేవలం పట్టణ ప్రాంతాలు, జిల్లా ప్రాంతాలకే పరిమితమైన పత్రిక మారుమూల గ్రామాలకు కూడా వెళుతోంది. ఉమ్మడి జిల్లాలోని 54 మండలాలకు ప్రజాశక్తి వెళుతోంది. వ్యాపార ధోరణికి భిన్నంగా ప్రజల్లో ప్రజాస్వామిక చైతన్యాన్ని రగిల్చే పాత్ర పోషిస్తోంది. వార్తలతోపాటు సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా ప్రజాశక్తి ప్రత్యేక పాత్ర పోషిస్తోంది. ఉమ్మడి రాష్ట్రంలో కరువు ఏర్పడినప్పుడు అంబలి కేంద్రాలు ఏర్పాటు చేసి పేదల ఆకలి తీర్చింది. ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించింది. 2009లో వచ్చిన వరదల సందర్భంగా కర్నూలు, మహబూబ్‌నగర్ జిల్లాల్లో వైద్య శిబిరాలు నిర్వహించింది. సర్వం కోల్పోయిన వారికి స్టౌవ్‌లు, వంట పాత్రలు, దుస్తులు పంపిణీ చేసింది. శ్రమదానం చేసి కర్నూలు ఓల్డ్‌టౌన్‌లో బురదమట్టిని, చెత్తాచెదారాన్ని తొలిగించింది. వివిధ సందర్భాల్లో ప్రజలకు అవగాహన కల్పించే ప్రత్యేక సంచికలు ప్రచురించింది. అవగాహన సదస్సులు నిర్వహించింది. కరోనా మహమ్మారి విస్తరించిన సందర్భంగా ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించింది. అన్నార్థులు, దినసరి కూలీలు తిండి దొరకక ఇబ్బందులు పడ్డారు. వారి కాలేకడుపులు నింపేందుకు ప్రజాశక్తి సిబ్బంది 15 రోజులు వంటలు చేసి కర్నూలు నగరంలో ప్రధాన కూడళ్లలో ఆహారం అందించారు. రేషన్ కార్డులు లేని కొన్ని కాలనీలను గుర్తించి బియ్యం, పప్పు, మంచినూనె తదితర నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ప్రతి ఏడాది వార్షికోత్సవానికి జిల్లా సమగ్రాభివృద్ధిపై సదస్సు నిర్వహిస్తున్నారు. ఆర్థిక, రాజకీయ, విద్యా, వైద్య, సామాజిక రంగాల నిపుణులు, మేధావుల సూచనలు తీసుకుంటున్నారు. వాటి అమలుకు పాలకులను మేల్కొలిపేలా కథనాలతో ప్రత్యేక సంచికలో, దినపత్రికలో కూడా ప్రచురిస్తున్నారు. దీనికి విద్యావేత్తలు, మేధావులు, రాజకీయ నాయకులు, జిల్లా అధికారులు, ప్రజాసంఘాల నాయకులు, అన్ని రంగాల ప్రజలు సహకరిస్తున్నారు.



ప్రజాశక్తి కలర్ ప్రింటింగ్ మిషన్‌ను ప్రారంభిస్తున్న అప్పటి కలెక్టర్ ముఖేష్‌కుమార్‌మీనా

నిజాలను నిర్భయంగా బయటపెడుతుంది

నాగెల్ల రాజ గోపాల్, మల్లికార్జున ఫర్నీచర్ వరల్డ్ ప్రొప్రైటర్





ప్రజాశక్తి పత్రిక నిజాలను నిర్భయంగా వెలికితీసి బయటపెడుతుంది. ప్రజాశక్తి 45వ. వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు శుభాకాంక్షలు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు. మల్లికార్జున ఫర్నీచర్ వరల్డ్‌లో విభిన్న రకాల సోఫాలు, బెడ్లు, కాట్లు అందుబాటులో ఉన్నాయి. కస్టమర్లకు నాణ్యమైన ఫర్నీచర్ను అందిస్తుంది. బెడ్లు, సోఫాలపై ఎక్స్ఛేంజ్ ఆఫర్ సదుపాయం కలిగి ఉండటంతో పాటు వియత్నాం, చైనా, మలేషియా, ఇటలీ, దుబాయ్ నుండి ప్రీమియం ఫర్నీచర్ దిగుమతి చేస్తుంది. ఇది సుమారు మూడు నెలల్లో అందుబాటులోకి వస్తుంది. కస్టమర్ అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక ఆర్డర్లు స్వీకరించబడుతాయి. పర్సనల్ ఫైనాన్స్ మరియు బజాజ్ ఫైనాన్స్ ద్వారా సులభమైన రుణ సదుపాయం కలిగి ఉండి, ఇఎంఐ పద్ధతిలో చెల్లించుకునే అవకాశం కూడా ఉంది. మీ ఇల్లు ఆకర్షణీయంగా, సౌకర్యవంతంగా మార్చుకునే ఉత్తమ ఫర్నీచర్ సొల్యూషన్స్ కోసం మల్లికార్జున ఫర్నీచర్ వరల్డ్ సరైన గమ్యం.

ప్రజల పత్రిక ప్రజాశక్తి

• బి.కె. సింగ్, అగ్రసేని బిల్డర్స్



ప్రజాశక్తి ప్రజల గొంతుకై వారి సమస్యలపై నిరంతరం వాస్తవాలను వెలికి తీస్తుంది. నిజాలను నిర్భయంగా రాస్తుంది. ప్రజాశక్తి కార్మిక, కర్షకుల, బడుగు బలహీన వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తుంది. 45వ. వార్షికోత్సవం జరుపుకోవడం అభినందనీయం. ప్రజాశక్తి పాఠకులకు, సిబ్బందికి, యాజమాన్యానికి శుభాకాంక్షలు.

దేశభక్తిని చాటాలి



దేశం సుభిక్షంగా ఉండాలంటే ప్రజలందరూ దేశభక్తి చాటాలి. మంచిని పెంచే రైతులుగా, చెడును విధ్వంసం చేసే సైనికులుగా, సాంకేతిక, శాస్త్రీయ ఆవిష్కరణలు చేసే శాస్త్రజ్ఞులుగా, సామజిక రుగ్మతలను స్వస్థ పరచు సంస్కర్తలుగా మనం అహర్నిశలు కృషి చేయాలి. ఎగురుతున్న మన జాతీయ పతాకం స్వాతంత్ర్య సమరయోధులు త్యాగానికి, పౌరుషానికి నిదర్శనం. దేశాభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని, దేశ చరిత్ర సంస్కృతిని దేశ సమగ్రతను కాపాడతామని, పరిరక్షించుకుంటామని, అసమానతలను, విద్వేషాలను రూపుమాపేందుకు కృషి చేద్దామనే దృఢ సంకల్పంతో ముందడుగు వేద్దాం.

డాక్టర్ హెచ్ అఖ్తర్ బాను, డీన్ - అడ్మినిస్ట్రేషన్, క్లస్టర్ యూనివర్సిటీ

తొలిసారి శకటం ప్రదర్శన

- కేడిసిసిబి సిఇఒ పి. రామాంజనేయులు



కేడిసిసిబి ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో తొలిసారిగా తమ డిపార్ట్మెంట్ నుంచి జిల్లా కలెక్టర్, కెడిసిసిబి చైర్మన్ డి విష్ణువర్ధన్ రెడ్డి నేతృత్వంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో శకటాన్ని తయారు చేసి ప్రదర్శించనున్నామని కెడిసిసిబి సీఈఓ పి. రామాంజనేయులు తెలిపారు. ఈ ప్రదర్శనలు శకటంపై బ్యాంకు సేవలు సహకార సంఘాల ద్వారా అందిస్తున్న సేవలను డిస్ప్లే రూపంలో ప్రదర్శిస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో డిజిటల్ సేవలు వేగంగా పారదర్శకంగా రుణాలు పంపిణీ చెల్లింపులు డిజిటల్ రసీదులు పై అవగాహన కల్పించేలా ఈ ప్రదర్శన ఉంటుందన్నారు. రైతులకు 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆగస్టు 15 చరిత్రలో మైలురాలు

1947 ఆగస్టు 15 భారత చరిత్రలో ఒక మైలురాయి. అప్పటి నుంచి 79 ఏళ్ల ప్రయాణం అనేది త్యాగాలు, విజయాలు, చేదు అనుభవాల మిశ్రమం. మన పూర్వీకుల పోరాటం కేవలం విదేశీ పాలన నుండి విముక్తి కోసం మాత్రమే కాకుండా, ప్రజాస్వామ్యం, సమానత్వం, న్యాయం, స్వేచ్ఛలతో కూడిన సమాజ నిర్మాణం కోసం జరిగింది.



ఎన్ రాఘవేంద్ర, పాట్నర్, సుమన్ టివి, విష్ణు కంస్ట్రాక్షన్స్.

ప్రజల కోసమే ప్రజాశక్తి దినపత్రిక

- కె.జీవరత్నం, ప్రిన్సిపల్, సర్వోదయ ఐటిఐ కళాశాల, కర్నూలు-2.



ప్రజాశక్తి దినపత్రిక 45వ వసంతంలోకి అడుగు పెట్టడం సంతోషంగా ఉంది. నిరంతరం ప్రజల పక్షాన నిలబడి ప్రజా సమస్యలపై బలమైన వాణిని వినిపించడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహిస్తుంది. వాస్తవాలను ప్రజలకు తెలియపరచడంలో ప్రజాశక్తి పాత్ర అభినందనీయం. రానున్న రోజుల్లో ప్రజాశక్తి మరింత శక్తివంతంగా ముందుకు సాగుతుందని ఆశిస్తూ ప్రజాశక్తి యాజమాన్యానికి, సిబ్బందికి, జర్నలిస్టులకు 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.

త్యాగ ఫలితమే స్వాతంత్ర స్వేచ్ఛా వాయువులు

- నాగరాజు యాదవ్, టిడిపి నగర అధ్యక్షులు



ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

"200 సంవత్సరాలు విదేశీ పాలనలో భారతదేశం మగ్గింది. భారతీయుల బానిస సంకెళ్ళను తెంచేందుకు ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలు దేశానికి అర్పించారు. వారి త్యాగాల ఫలితమే నేడు భారతీయులు అనుభవిస్తున్న స్వాతంత్ర స్వేచ్ఛ వాయువులు. స్వాతంత్ర స్ఫూర్తితో దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలి అప్పుడే దేశం అగ్రగామిగా నిలుస్తుంది. అందులోనే మన రాష్ట్రం, జిల్లా అన్ని రంగాల్లో ముందుకు సాగుతుందని మనస్ఫూర్తిగా విశ్వసిస్తూ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు."

79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

- ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.భాస్కర్ రెడ్డి



ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

ఎంతోమంది స్వాతంత్ర సమరయోధులు, పోరాట యోధుల త్యాగాల ఫలితంగా భారతదేశానికి గొప్ప స్వాతంత్రం లభించిందని ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఎం భాస్కర్ రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా ప్రజలకు 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు. భావి భారత పౌరులకు స్వాతంత్ర్య యోధుల త్యాగాలను ఈ సందర్భంగా వివరించాలని తెలిపారు.

79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు,
ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు



మహానుభావుల త్యాగ ఫలమే స్వాతంత్రం

- 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, ప్రజాశక్తి 45వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
- జనరల్ మెడిసిన్, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ మీనిగ శ్రీనివాసులు



మహానుభావుల త్యాగాల ఫలితంగా మనకు స్వాతంత్రం సిద్ధించిందని, ఈ సందర్భంగా అందరికీ 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు, ప్రజాశక్తి 45వ వార్షికోత్సవం జరుపుకుంటున్న పత్రికా యాజమాన్యానికి, సిబ్బందికి, పాఠకులకు, శ్రేయోభిలాషులకు తుంగభద్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ జనరల్ మెడిసిన్, సీనియర్ ఫిజీషియన్ డాక్టర్ మీనిగ శ్రీనివాసులు హృదయపూర్వక శుభాకాంక్షలను తెలియజేశారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను భావితరాలకు అందించే బాధ్యత మనపై ఉందని అన్నారు. అలాగే నిజాయితీ, నిబద్ధత గల ప్రజాశక్తి పత్రిక అణగారిన వర్గాల గళాన్ని వినిపిస్తుందని, న్యాయబద్ధంగా నడిచే పత్రిక ప్రజాశక్తి అన్నారు. ప్రజాశక్తి దినదినాభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.



విద్యతోనే స్వేచ్ఛ సాకారం

- అకాడమిక్ డైరెక్టర్ వై. శౌరీలు రెడ్డి, సెయింట్ జోసెఫ్ డిగ్రీ కళాశాల



79వ స్వాతంత్ర్య దినోత్సవం మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించే సందర్భం. భారతదేశం గత 78 ఏళ్లలో విద్య, సాంకేతికత, ఆర్థిక రంగాల్లో గణనీయ పురోగతి సాధించింది. విద్యార్థులైన మీరు ఈ దేశ భవిష్యత్తు ఆశాకిరణాలు. విద్య, ఆవిష్కరణల ద్వారా అసమానతలను తొలగించి, సమాజ నిర్మాణంలో పాలు పంచుకోండి. ఈ స్వాతంత్ర్య దినోత్సవం, ఐక్యత, బాధ్యతతో భారతదేశ కలలను సాకారం చేయడానికి కృషి చేద్దాం.

అంకితభావంతో విధి నిర్వహణ నిజమైన దేశభక్తి

- టి.వి రమేష్, తహశీల్దార్, కర్నూలు రూరల్ మండలం.



ప్రతి ఒక్కరూ తమ విధులను అంకితభావంతో నిర్వహించడమే నిజమైన దేశభక్తి అనిపించుకుంటుంది. ఎందరో మహానుభావుల త్యాగధనుల ప్రాణ త్యాగాల ఫలితమే స్వాతంత్రం లభించింది. వారి ఆకాంక్షలు, ఆశయాలను నిలబెడుతూ స్వాతంత్ర స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో ముందుకు సాగాలి. చిత్తశుద్ధితో సాధన దిశగా కార్యోన్ముఖులు కావాలి. మనం చేసే పనిలో నిబద్ధత, జవాబుదారితనంతో వ్యవహరించాలి. అప్పుడే దేశం అభివృద్ధి వైపు పరుగులు పెడుతుంది.



శ్రీ చక్ర హాస్పిటల్‌లో మంచి ఫలితాలతో వేలాది మోకీళ్ల మార్పిడి ఆపరేషన్లు

- అడ్వాన్స్‌డ్ పద్ధతులు, రోబోటిక్ పద్ధతి కుడా అందుబాటులో..
- శ్రీచక్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.విజయ కుమార్ రెడ్డి

ప్రజాశక్తి - కర్నూలు హాస్పిటల్

మోకీళ్ళు ఎక్కువగా అరిగిపోవడం వంటి సమస్యతో బాధపడుతున్న వారికి మోకీళ్ల మార్పిడి శస్త్రచికిత్స (రీప్లేసెమెంట్) శాశ్వత పరిష్కారమని, గత 18 సంవత్సరాలుగా పది వేలకు పైగా మోకీళ్ల మార్పిడి ఆపరేషన్స్ విజయవంతంగా నిర్వహిస్తూ, ఆధునిక పద్ధతులతో (రోబోటిక్ పద్ధతిలో) కూడా మోకిళ్ల ఆపరేషన్లను శ్రీ చక్రం హాస్పిటల్‌లో నిర్వహిస్తున్నామని శ్రీ చక్ర హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్య నిపుణులు డాక్టర్ ఎం.విజయ కుమార్ రెడ్డి తెలిపారు. కర్నూలు జిల్లా ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వయస్సు పెరుగుతున్న కొద్దీ ఆర్థ్రైటిస్ వంటి వ్యాధుల కారణంగా మోకాళ్ల నొప్పి అనేక మందిని ఇబ్బందులకు గురి చేస్తోందని అన్నారు. మోకాలి కీళ్ళలో తీవ్రమైన నొప్పి, కీళ్ళ నిర్మాణం దెబ్బతినడం, కదలిక తగ్గడం, మోకిళ్ళు ఎక్కువగా అరిగిపోయి వంటి సమస్యలకు మోకీళ్ల మార్పిడి శస్త్రచికిత్స (రీప్లేస్‌మెంట్) పరిస్కారం అని అన్నారు. గత 18 సంవత్సరాలుగా శ్రీ చక్ర హాస్పిటల్‌లో పదివేలకు పైగా మోకిళ్ల ఆపరేషన్లను విజయ వంతంగా నిర్వహించామన్నారు. ప్రతి సంవత్సరం 800 నుంచి 900 దాకా మోకీళ్ల మార్పిడి ఆపరేషన్స్ సక్సెస్‌గా చేస్తున్నామని దీనికి మంచి ఇంప్లాంట్స్ ఉపయోగించడం, సర్జరీలో మంచి అనుభవం కలిగి ఉండటం, పాటించవలసిన జాగ్రత్తలపై పేషెంట్స్ కు అవగాహన కలిగించడం వారి నుండి మంచి సహకారం వల్ల మంచి ఫలితాలు వస్తున్నాయని తెలిపారు. గత 18 సంవత్సరాలు ఇన్ని ఆపరేషన్స్‌ను నిర్వహించామంటే దానికి కారణం ఎక్కువ ఫలితాలు ఉండబట్టేనని, ఎక్కడ కాంప్రమైజ్ కాకపోవడం, మంచి ఇంప్లాన్స్ ఉపయోగించడం, సర్జరీలో మంచి నైపుణ్యం కలిగి ఉండడమే దీనికి ప్రధాన కారణమని అన్నారు. గత 18 సంవత్సరాలుగా శ్రీ చక్ర హాస్పిటల్ కొత్తగా వస్తున్న అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని కూడా ఉపయోగించుకుని విజయవంతమైన ఆపరేషన్స్ నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రోబోటిక్ పద్ధతిని కూడా శ్రీ చక్ర హాస్పిటల్‌లో ప్రవేశపెట్టామన్నారు. ఈ రోబోటిక్ పద్ధతిలో మోకిళ్ల మార్పిడి చేస్తున్నామని దీని వల్ల నొప్పి, రక్తస్రవం తక్కువగాను, రికవరీ స్పీడుగా ఉంటుందని అన్నారు. రోబో వెల్లిస్ తెప్పించామని, Attune ఇంప్లాన్ను ఉపయోగిస్తున్నామని, దీనిలో Vitamin E పాలి ఉంటుందని, ఇవి ఉండడంవల్ల వేర్‌రేటు బాగా తక్కువగా ఉండి 30 సంవత్సరాల కాలం మన్నిక వస్తుందని తెలిపారు. రోబోటిక్ పద్ధతి కోసం హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రాంతాలకు వెళ్ళవలసిన అవసరం లేదన్నారు. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీని ఉపయోగించి మోకిళ్ల ఆపరేషన్స్ నిర్వహించడంలో శ్రీ చక్ర హాస్పిటల్ ముందుంటుందని అన్నారు. రోబోటిక్ పద్ధతిలో ట్రాకర్, డిస్పోజల్స్‌కు అదనంగా 50 వేల రూపాయలు ఖర్చు అవుతుందన్నారు. ఇప్పటిదాకా 30కి పైగా కేసులను ఈ పద్ధతిలో నిర్వహించామని తెలిపారు.


మాట్లాడుతున్న డాక్టర్ ఎం.విజయ కుమార్ రెడ్డి





కర్నూలు పీఎంజే జ్యువెల్స్‌లో 16 నుంచి 20 వరకు
అతి పెద్ద హాఫ్ శారీ, వివాహ ఆభరణాల ప్రదర్శన

ప్రజాశక్తి - కర్నూలు కార్పొరేషన్

కర్నూలు నగరంలోని పీఎంజే జ్యువెల్స్‌లో ఈ ఎల 16 నుంచి 20 వరకు అతి పెద్ద హాఫ్ శారీ, వివాహ ఆభరణాల ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు షోరూం స్టోర్ హెడ్ రంగస్వామి రెడ్డి తెలిపారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మా సంస్థ 60 ఏళ్ల వారసత్వాన్ని కొనసాగిస్తూ, కర్నూలులో ఈ నెల 16 నుంచి 20 వరకు అతి పెద్ద హాఫ్ సారీ, వెడ్డింగ్ జ్యువెలరీ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి రోజు ఉదయం 11 గంటల నుండి ప్రారంభమయ్యే ఈ ప్రదర్శనలో 5,000 కంటే ఎక్కువ విలువైన తాజా నమూనా నగలను ప్రదర్శించనున్నాం. జ్యోతిమాల్ ఎదురుగా ఉన్న మా షోరూంలో ఈ ప్రదర్శన జరుగుతుంది. ప్రత్యేక ఆఫర్‌గా, రూ. 3 లక్షల కొనుగోలు పై ఒక ఉచిత బంగారు నాణెం అందజేయబడుతుంది' అని ఆయన తెలిపారు.



టిడిపిలో 30 ఏళ్ల ప్రస్థానం

- పార్టీని అంటి పెట్టుకొని సేవలు - ఓవైపు వృత్తి.. మరోవైపు సేవ
- టిడిపి లీగల్ సెల్ జిల్లా అధ్యక్షులు జగదీష్ గౌడ్

ప్రజాశక్తి - కర్నూలు క్రైమ్

ఒకటి కాదు రెండు కాదు ఏకంగా 30 ఏళ్ళుగా నమ్మిన సిద్ధాంతాన్ని, పార్టీని వీడకుండా రాజకీయ ప్రస్థానం. ఓవైపు వృత్తి.. మరోవైపు ప్రవృత్తిని సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతున్న టిడిపి నేత , న్యాయవాది జగదీష్ గౌడ్. విద్యార్థి దశలోనే తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని నిలిపే ఉద్యమాన్ని నిర్వహిస్తున్న రోజుల్లో ఎన్టీఆర్ పట్ల ,ఆయన సిద్ధాంతం పట్ల అభిమానాన్ని ఒంటిలో నింపుకున్నారు.

నడిచొచ్చిన నాయకత్వం అవకాశాలు

న్యాయ విద్యార్థిగా శ్రీకృష్ణదేవరాయ యూనివర్శిటీలో చదువుతున్న రోజుల్లో ఆయన నాయకత్వ లక్షణం, పోరాడే పటిమను చూసి రాజకీయ నాయకుడిగా అవకాశాలు ఆయన వద్దకు వచ్చాయి. అందులో భాగంగానే గతంలో టిడిపి స్టేట్ లీగల్ సెల్ సెక్రెటరీగా, ప్రస్తుతం కర్నూలు జిల్లా టిడిపి లీడర్ ప్రెసిడెంట్‌గా ఆయనను పార్టీ ఎంపిక చేసింది.

పార్టీకి న్యాయ సేవలు

జగదీష్ గౌడ్ లీగల్ సెల్ విభాగంలో ఉంటూ అనేక లాయర్ల సమస్యలపై పోరాటాలు చేస్తూ వచ్చారు. న్యాయవాదిగా పార్టీకి ఎదురయ్యే అనేక సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ వచ్చారు. ప్రధానంగా 2008లో టిడిపి సీనియర్ నాయకులు కప్పట్రాళ్ల వెంకటప్ప నాయుడు కేసులో ప్రధాన సాక్ష్యాధారాలను కోర్టు ముందు ఉంచుతూ న్యాయపోరాటం ద్వారా దోషులకు శిక్ష పడడంలో ఆయనది ప్రధాన భూమిక. ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ 45 రోజులు పాటు న్యాయవాదులను సమీకరించి పోరాడారు. యాక్ట్ ప్రభావాల గురించి ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించారు. తమ నాయకుడు చంద్రబాబు నాయుడును నంద్యాల జిల్లాలో అక్రమ కేసుల్లో అరెస్ట్ చేసేందుకు ప్రయత్నిస్తే ప్రత్యక్షంగా అడ్డుకునేందుకు ప్రయత్నించారు. ఇవే కాకుండా పార్టీ ఎన్నికల్లో వచ్చే న్యాయ సంబంధ అంశాల పట్ల సూచనలు, సలహాలు ఎప్పటికప్పుడు ఇస్తూ వస్తున్నారు. ప్రస్తుతం జిల్లాలో ఆయనకంటూ పార్టీలో ఓ ప్రత్యేక గుర్తింపును సాధించుకున్నారు. భవిష్యత్తులో పార్టీ అభివృద్ధికి మరింత తోడ్పాటును తనవంతుగా



ఇస్తానని ఆయన పేర్కొంటున్నారు. ఆయన సేవలకు పార్టీలో మరిన్ని అవకాశాలు అందిపుచ్చుకోవాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

'బనకచర్ల' పేరుతో సాగునీటి ప్రాజక్టుల నిర్లక్ష్యం



–డి.గౌస్ దేశాయి -సిపిఎం జిల్లా కార్యదర్శి

'విభజిత రాష్ట్రానికి తొలిసారిగా ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు నాయుడు 2014 ఆగస్టు 15న కర్నూలు జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాను. పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి చేస్తాను. అని ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రజలకు వాగ్దానం చేశాడు.' నిజమేనేమో ఆగస్టు 15 లాంటి ముఖ్యమైన రోజు ఇచ్చిన మాట నిలబెట్టుకుంటారని ప్రజలు నమ్మారు. ఆ ఐదు సంవత్సరాలకాలంలో ఆ రోజు తప్ప ఎప్పుడు సాగునీటి ప్రాజెక్టుల గురించి మాటవరసకైనా మాట్లాడలేదు. 2019లో తిరిగి అధికారంలోకి రావడం కోసం ఈ జిల్లాకు చెందిన కోట్ల విజయభాస్కర రెడ్డి కుమారుడు సూర్యప్రకాష్ రెడ్డిని తన పార్టీలో చేర్పించుకొంటున్న సందర్భంగా ఐదేళ్లుగా ఏమి చేయని వ్యక్తి ఎన్నికల కోసం హడావుడిగా కోడుమూరులో ప్రాజెక్టుల నిర్మాణం కోసం శంకుస్థాపన చేశారు. ఆ తరువాత వచ్చిన జగన్ ప్రభుత్వం సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం ఊసే ఎత్తలేదు. అందుకోసమే ఈ జిల్లా ప్రజలు బుద్ధిచెప్పారు. తిరిగి రెండవ సారి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏడాది గడిచినా తాను గతంలో ఇచ్చిన వాగ్దానాన్ని మాట మాత్రం కూడా ప్రస్తావించకుండా ఈ జిల్లా ప్రజలు సాగునీటి ప్రాజెక్టులు మరిచిపోవడానికి అందని ద్రాక్షపండును (బనకచెర్లపేరుతో) చూపించి మరొకసారి రాయలసీమ ప్రజలను మోసగించే ప్రయత్నం చేస్తున్నారు. కర్నూలు జిల్లాకు కూత వేట దూరంలో ఉన్న నీటిని వినియోగించుకొని రూ.10 వేల కోట్ల కేటాయిస్తే జిల్లాలో ఉన్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి అవ్వడానికి అవకాశం ఉన్నా దానికి సిద్ధపడని వ్యక్తి రూ.80 వేల కోట్లు ఖర్చుపెట్టి గోదావరి జలాలను తీసుకొచ్చి జిల్లాలోని భూములకు సాగునీరు అందిస్తాను అని చెబితే నమ్మాల్నా, చంద్రబాబు ఎవరి చెవ్వుల్లో పూలు పెడుతున్నారు.

ఆర్‌డిస్ కుడి కాలువ నిర్మాణం ఎందుకు ఆగింది?

రాజోలి బండ డైవర్షన్ స్కీమ్ అనేది తెలంగాణలోని జోగులాంబ గద్వాల జిల్లా, ఎపిలోని కర్నూలు జిల్లా, కర్నాటకలోని రాయచూర్ జిల్లాలో తుంగభద్ర నదిపై ఉన్న ఒక సాగునీటి ప్రాజెక్టు. ఇది అంతర్ రాష్ట్ర బ్యారేజీ. 1956లోనే కర్నాటక రాష్ట్రంలో ఎడమవైపు ప్రాజెక్టు నిర్మాణం పూర్తయ్యింది. దాదాపు 70 సంవత్సరాలు గడుస్తున్నా కుడికాల్వ నిర్మాణం జరగలేదు. 2013లో 956 కృష్ణా జల వివాదాల ట్రిబునల్–2 కర్నూలు జిల్లాలో ఆర్‌డిఎస్ కుడికాల్వకు 4 టిఎంసి నీటిని కేటాయించింది. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రూ. 1985.42 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. 2019 జనవరి 19లో అప్పటి టిడిపి ప్రభుత్వం జిఒ నంబరు–76ను జారి చేసింది. టెండర్లు కూడా పూర్తి చేసింది. వైసిపి ప్రభుత్వం ఐదేళ్లలో కోసిగి మండలం సాతనూరు వద్ద తుంగభద్ర నదికి ఆర్‌డిఎస్ ఆనకట్ట వద్ద హెడ్ స్లూయిస్ మాత్రమే కట్టారు. నిధులు ఇవ్వకపోవడంతో ఆ పనులు ఆగిపోయాయి. 0.7 శాతం పనులు చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మిస్తే మంత్రాలయం, ఎమ్మిగనూరు, కోడుమూరు నియోజకవర్గాల్లో 40 వేల ఎకరాలకు సాగు, పలు గ్రామాలకు తాగునీరు అందుతుంది. ప్రాజెక్టులో భాగంగా కోసిగి, పెద్దకడుబూరు, ఎమ్మిగనూరు మండలం కోటేకల్లు, గోనేగండ్ల మండలం చిన్నమరివీడు వద్ద రిజర్వాయర్లు నిర్మించాలి. ప్రతిపక్షంలో ఉండగా నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రస్తుత మంత్రి నారా లోకేష్ పాదయాత్రలో ఈ ప్రాజెక్టు త్వరతగతిన పూర్తిచేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి కూటమి ప్రభుత్వం వచ్చినా పనులు మొదలు పెట్టలేదు. 2025–26 బడ్జెట్లో ప్రత్యేకంగా కేటాయింపులు లేవు. బడ్జెట్టులో నిధులు కేటాయించే బాధ్యత ఎవరిది? మాట ఇచ్చిన కూటమి నాయకులు నిధులు ఎందుకు కేటాయించలేక పోయారు?.

నిధులులేక ఆగిపోయిన వేదావతి ఎత్తిపోతల ప్రాజెక్టు

కర్నూలు జిల్లాలో ప్రజలు వలసల నివారణ కోసం ఉపయోగపడే ప్రాధాన్యత గల ప్రాజెక్టు వేదావతి ప్రాజెక్టు. వేదావతి ప్రాజక్టు ద్వారా 8.29 టిఎసిలు నీటిని వినియోగించుకొని మొలగవెల్లి, హాలహర్వి రెండు చోట్ల రిజర్వాయర్లు నిర్మిస్తే 21 కిలో మీటర్ల గ్రావిటి ద్వారా ఆలూరు, ఆదోని నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు, 195 గ్రామాలకు, 6 లక్షల మందికి తాగునీరు అందించవచ్చు. వేదావతి నది నుంచి స్టేజ్–1 పంప్ హౌస్, హంద్రీనీవా కాలువపై మద్దికెర సమీపంలో స్టేజ్ – 2 పంప్ హౌస్ నిర్మించి 8 టిఎంసిలు తీసుకోవాలని లక్ష్యం. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 4800 ఎకరాల భూమి సేకరించాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు అంచనా వ్యయం రూ.1,942. 80 కోట్లు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి 2019లో ప్రస్తుత ముఖ్య మంత్రి చంద్రబాబు శంకుస్థాపన చేశారు. 2019 జనవరి 29న నాటి టిడిపి ప్రభుత్వం జిఒ నంబరు –77 జారీ చేసి టెండర్లు పూర్తి చేసింది. మెఘా కంపెనీ టెండర్లు పొందింది. వైసిపి ప్రభుత్వం వచ్చాక వేదావతి నది నుంచి కొంత వరకు పైప్‌లైన్, హంద్రీనీవా కాలువపై స్టేజ్–2 పంప్ హౌస్ పనులు మొదలు పెట్టారు. దాదాపు 10.98 శాతం పూర్తి చేసి రూ.120 కోట్లు ఖర్చు చేస్తే వైసిపి హయాంలో కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించక పనులు ఆగిపోయాయి. ఇప్పటికీ పూర్తికాని భూసేకరణ, మొదట రూ.350 కోట్లు ఖర్చుచేస్తే మొలగవెల్లి రిజర్వాయర్ పూర్తిచేస్తే 18వేల ఎకరాలకు సాగునీరు అందించవచ్చు. ప్రతిపక్షంలో ఉండగా.. కరువు, వలసలు నివారణకు మా ప్రభుత్వం రాగానే పనులు మొదలు పెడతామని ఆలూరు సభలో నాటి ప్రతిపక్ష నేత, ప్రస్తుతం సీఎం చంద్రబాబు, యువగళం పాదయాత్రలో నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఇప్పటికీ పనులు మొదలు కాలేదు. 2025–26 బడ్జెట్లో ప్రత్యేక కేటాయింపులు లేవు. ఇది కూటమి ప్రభుత్వం తీరు.



గుండ్రేవుల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేస్తున్న నారాచంద్రబాబునాయుడు , జిల్లా అగ్రనేతలు (ఫైల్)

పాలకుల నిర్లక్ష్యంతో అడుగు ముందుకు పడని గుండ్రేవుల నిర్మాణం :

కర్నూలు జిల్లా సి.బెళగల్ మండలం, గుండ్రేవుల గ్రామం దగ్గర తుంగభద్ర నదిపై 20 టిఎంసిల సామర్థ్యంతో గుండ్రేవుల జలాశయం నిర్మించాలని లక్ష్యం. ఈ రిజర్వాయర్ నిర్మిస్తే కర్నూలు, కడప జిల్లాలలో సాగునీరు, తాగునీరు అందించడానికి ఉపయోగపడే ప్రాజెక్టు. దీనికి బ్రిజేష్‌కుమార్ ట్రిబ్యునల్ 20 టిఎంసిల నిఖర జలాలను కేటాయించింది. ఈ ప్రాజెక్టు నిర్మించడానికి రూ.2,890 కోట్లు ఖర్చు అవుతుందని అంచనా వేశారు. ఉమ్మడి ఎపి రాష్ట్రం చివరి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి సర్వే, డిపిఆర్ తయారి కోసం నిధులు.. ఉత్తర్వులు జారీ చేశారు. 2019 ఫిబ్రవరి 21న అప్పటి టిడిపి ప్రభుత్వం జిఒ నంబరు–154 జారీ చేసింది. కేసీ కెనాల్ నిఖర జలాలు 31.90 టిఎంసిలు నిల్వ చేసుకోవాలని.. ఈ జలాశయం అవసరమని రిటైర్డ్ ఇఇ సుబ్బారాయుడు ప్రతిపాదించారు. రాష్ట్ర విభజన తరువాత వచ్చిన టిడిపి ఐదేళ్లు పట్టించుకోలేదు. 2019 ఎన్నికల ముందు ఓట్ల కోసం హడావుడిగా జిఒ ఇచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చాక అంతర్ రాష్ట్ర సమస్య అని పక్కన పెట్టారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు గూడూరు సభలో చంద్రబాబు, పాదయాత్రలో నారా లోకేష్ కూటమి ప్రభుత్వం రాగానే నిధులు కేటాయించి పనులు చేపడుతామని హామీ ఇచ్చారు. 2025–26 బడ్జెట్లో ఈ ప్రాజెక్టు నిర్మాణం కొరకు నిధులు కేటాయించలేదు. నిధులు కేటాయించకుండా ప్రాజెక్టులు ఎలా పూర్తవుతాయి. ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం నిధులు కేటాయించాలని జిల్లా ప్రజలైన ప్రజా ప్రతినిధులపై ఒత్తిడి తీసుకొని రావాలి.

హంద్రీనీవా పత్తికొండ జలాశయం కుడి, యడమ కాల్వలు:

హంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో 80 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలన్నది హక్కు. పత్తికొండ (పందికోన) జలాశయం నుంచి కుడి ఎడమ కాలువ కింద పత్తికొండ, ఆలూరు నియోజకవర్గాల్లో 65 వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాలి. కాల్వలు, పిల్ల కాల్వల పనులు అసంపూర్తిగా ఉండడంతో 20 వేల ఎకరాలకు కూడా నీరు ఇవ్వడం లేదు. రూ.208 కోట్లు ఇస్తే అదనంగా 45 వేల ఎకరాలు సాగులోకి వస్తుంది. నాడు వైసిపి నేడు టిడిపి కూటమి ప్రభుత్వాలు ఒక్క పైసా ఇవ్వలేదు. చిత్తూరు జిల్లా కుప్పంకు కృష్ణా జలాలు తీసుకువెళ్లాలని రూ.3,500 కోట్లతో విస్తరణ, లైనింగ్ పనులు చేపట్టారు తప్ప కరువు నివారించే పత్తికొండ రిజర్వాయర్ కుడి, ఎడమ కాలువలు పూర్తికి ఒక్క పైసా ఇవ్వలేదు. విస్తరణ పనుల్లో భాగంగా 18 తూములు ఏర్పాటు చేయాలని కర్నూలు జిల్లా రైతులు కోరుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదు. పత్తికొండ దేవనకొండ మండలాల్లో పిల్ల కాల్వల నిర్మాణం లేకపోవడంతో నీళ్ళు ఉన్నా వినియోగించుకునే పరిస్థితి లేదు. ప్రభుత్వం పిల్ల కాల్వల నిర్మాణాన్ని చేపాట్టాలి. కర్నూలు జిల్లాలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణానికి బలమైన ప్రజా ఉద్యమం రావాల్సిన అవసరం ఉన్నది.

మైపర్‌లో చేరి మీ కెరీర్‌ను నిర్మించుకోండి

ప్రజాశక్తి తో మైపర్ చైర్మన్ ఆదిమూలపు సతీష్

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నడిబొడ్డున హాస్పిటల్స్‌కు అతి దగ్గరలో ఉన్న ఏకైక ఫార్మసీ కాలేజీ మైపర్ అని సంస్థ చైర్మన్ ఆదిమూలపు సతీష్ తెలిపారు. ప్రజాశక్తితో జరిగిన ఇంటర్వ్యూలో కాలేజీ ప్రత్యేకతలను వైద్యరంగంలో కెరియర్‌ను ప్రారంభించాలనుకుంటున్న యువతకు అవగాహన కల్పించారు.

కాలేజీలో విద్యార్థులకు ఎలాంటి మౌలిక సదుపాయాలను అందిస్తున్నారు?

సతీష్: రెండు ఎకరాలవిస్తీర్ణంలో ఐదుఫ్లోర్ల బిల్డింగుతో ,విశాలవంతమైన గదులు , గాలి వెలుతురు బాగా తగిలే విధంగా తరగతి గదుల నిర్మాణం వుంది. విద్యార్థిని విద్యార్థులకు వేర్వేరు హాస్టల్ సదుపాయం కల్పిస్తున్నాం. ప్రత్యేకమైన టుటోరియల్ రూమ్ సౌకర్యంతో, స్మార్ట్ క్లాస్ రూమ్సతో, ఉన్నత స్థాయి ప్రమాణాలతో కూడిన 10 ల్యాబ్‌లను ఏర్పాటు చేశాం. విశాలవంతమైన ప్లేగ్రౌండ్‌తో, ఫార్మ్ డి, క్లినికల్ ఫార్మసీ ట్రైనింగ్‌తో పాటు నాప్లెక్స్ పరీక్షకు శిక్షణ ఇస్తున్నాం. లైబ్రరీలో మూడు వేలకుపైగా వాల్యూమ్స్‌ను అందిస్తున్నాం. 100శాతం ప్లేస్మెంట్స్‌ను సాధిస్తున్న ఏకైక ఫార్మసీ కళాశాల మైపర్.



కాలేజ్ లో కోర్సులు ఎన్ని వాటి సీట్లు ఎన్ని?

సతీష్: బి ఫార్మసీకి 110 సీట్లు ,ఎం ఫార్మసీకి 15 సీట్లు , డాక్టర్ ఆఫ్ ఫార్మసీకి 30 సీట్లు ఉన్నాయి.

ఎంతమంది అనుభవజ్ఞులైన అధ్యాపకులున్నారు?

సతీష్: మా దగ్గర పని చేస్తున్నటువంటి ఉపాధ్యాయులందరూ దాదాపుగా 15 సంవత్సరాల అనుభవం ఉన్నవారే ఉన్నారు. ఐదుగురు లెక్చరర్లు పిహెచ్‌డి చేసిన వారున్నారు. కొంతమంది డాక్టరేట్ పొందిన లెక్చరర్స్ కూడా ఉన్నారు.



విద్యార్థులకు ఎలాంటి ల్యాబ్ సౌకర్యాలు కలవు?

సతీష్: సుటెక్స్ , కెమిస్ట్రీ,అనాలసిస్, కాగ్నెన్సీ, మైక్రో బయాలజీ ,బయోటెక్నాలజీ, మెకానికల్,సెంట్రల్ ఇన్స్ట్రుమెంటేషన్, సోషల్ ప్రివెంటివ్ ల్యాబ్ లు ఉన్నాయి.

కాలేజీ విద్యార్థులకు ఏ కంపెనీలు ఉద్యోగ అవకాశాలు ఇస్తున్నాయి?

సతీష్: మా కాలేజ్ ప్లేస్మెంట్ డ్రైవ్‌కు ఒమేగా , కోరో హెల్త్ , ఎజిఎస్, ఆప్టిమ్ ,బయోలాజికల్ ఈ, అరబిందో ,దివిస్ , హెటిరో వంటి దిగ్గజ సంస్థలు వస్తుంటాయి.




ప్రజాశక్తికి వార్షికోత్సవ శుభాకాంక్షలు

ప్రజా సమస్యల పరిష్కారంలో, సామాన్యుడి కష్టాలలో, సగటు జీవి ఆవేదనలో, దళిత, బహుజనుల బాగులో, మహిళాభ్యుదయ ఆశయ పథంలో, కార్మిక కర్షక పోరుబాటలో ప్రతి అక్షరం రుధిరాక్షరమై 'ప్రజాశక్తి' ప్రస్థానం కొన సాగుతూ, దశాబ్దాలుగా పేరు నిలబెట్టు కుంటూ వస్తున్నది. 45వవార్షికోత్సవ సం దర్భంగా పునరంకితమై దూసుకుపోతుందని ఆశిస్తూ..శుభాకాంక్షలు.

-జంధ్యాల రఘుబాబు, రాష్ట్ర కార్యదర్శి, సాహితీ స్రవంతి

భాష్యం స్కూలులో రక్తదానం శిబిరం విజయవంతం


డిఇఒ తో సర్టిఫికెట్ అందుకుంటున్న రక్తదాత

ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్

కర్నూలు నగరంలోని ఎన్ఆర్ పేట భాష్యం పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి శామ్యూల్ పాల్ హాజరై ప్రారంభించి రక్తదానం చేసిన వారినిఅభినందించారు. డిఇఒ మాట్లాడుతూ రక్తదానం చేయటం చాలా మంచి ఆలోచన అని రక్తదానం ప్రాణదానంతో సమానమని అన్నారు. రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేసిన స్కూల్ యాజమాన్యన్ని ఆయన అభినందించారు. రాయలసీమ జోనల్ ఇన్చార్జ్ బి అనిల్ కుమార్ మాట్లాడుతూ రక్తదాన శిబిరానికి పిలుపునిచ్చిన భాష్యం చైర్మన్ రామకృష్ణ, వైస్ చైర్మన్ హనుమంతరావు కృతజ్ఞతలు తెలిపారు. రక్తదానం చేయడం వల్ల ముగ్గురి ప్రాణాలు కాపాడిన వారైతారని ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదని దానితో పాటు ఇతరులను కూడా కాపాడినట్టే



అవుతుందని తెలిపారు. స్కూల్ ప్రిన్సిపల్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సమాజంలో అందరు స్ఫూర్తిగా నిలవాలని ఎదుటి వారికి సహాయం చేయాలని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని వచ్చి విజయవంతం చేసిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు .ఈ కార్యక్రమంలో లిటిల్ చాంప్స్ ప్రిన్సిపాల్ బిందు మాధవి, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

నగరూరు శమంతకమణి , మార్కెట్ యార్డ్ మాజీచైర్మన్



స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారి కలల భారతాన్ని నిజం చేయడం మన బాధ్యత. "నాకు దేశం ఏమిచ్చింది?" అని అడగక, "నేను దేశానికి ఏమి చేయగలను?' అని ఆలోచించే మనస్తత్వం పెంపొందించుకోవాలి. కొత్త తరానికి స్వాతంత్ర్య పోరాట ప్రాధాన్యతను తెలిపి వారిలో దేశభక్తిని పెంచాలి.

దేశభక్తిని పెంచాలి



స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులు చేసిన త్యాగాలను స్మరించుకోవడం మాత్రమే కాకుండా, వారి కలల భారతాన్ని నిజం చేయడం మన బాధ్యత. కొత్త తరానికి స్వాతంత్ర్య పోరాట ప్రాధాన్యతను తెలిపి వారిలో దేశభక్తిని పెంచాలి. అందరికీ స్వాతంత్ర్య ఫలాలు అందేలా చూడాలి. మార్పులకు అనుగుణంగా క్రమశిక్షణ అవసరం. అలాంటి వాతావరణం ప్రజలకు కల్పించాలి. ప్రతి ఒక్కరిలో మంచి చెడును గ్రహించే విచక్షణ పెంచాలి.

నిజమైన స్వాతంత్ర్యం రావాలి



స్వాతంత్ర్యం
ప్రజాస్వామ్యం పరిహాసం
మతం మారణ హోమం
కులం జాడ్యం
భూకాసురుల భూదాహం
పెత్తందార్ల పెత్తనం
బడుగు జీవుల ఆకలి కేకలు
రైతు బంధువుల మత్యుఘోష
ఆడపడచుల ఆర్తనాదాలు
ఈ రాబంధుల రాజ్యంలో ప్రజల ఓట్లను దొంగలిస్తున్న
బందిపోటు దొంగల రాజ్యంలో
ఎప్పుడు వస్తుందో నిజమైన స్వాతంత్ర్యం.

-జి.బి. ఇమ్మానుయేల్ , చరిత్ర అధ్యాపకుడు.